# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 5 నవంబర్ 2025 | 16 పేజీలు






అలసత్వం వహించేవారికి వేతనాల్లో

## కోత విధించాలి..

- జిల్లా ప్రభుత్వాసుపత్రి పర్యవేక్షకులను హెచ్చరించిన కలెక్టర్
- జిల్లా ఆసుపత్రిలో పారిశుద్ధ్యం, రోగుల భద్రత, నాణ్యమైన వైద్యసేవలు నిర్దేశిత విధానంలో అమలు కావాలి..
- సిబ్బంది ఖచ్చితమైన సమయపాలన పాటించాలని ఆదేశాలు
- స్పష్టం చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో : పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణలో అలసత్వం వహించేవారికి వేతనాల్లో కోత విధించాలని జిల్లా ప్రభుత్వాసుపత్రి పర్యవేక్షకులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హెచ్చరించారు. మంగళవారం జిల్లా ప్రభుత్వాసుపత్రిని ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్, సాధారణ వార్డులు, ఐసీయూ వార్డులు, రోగులకు అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యత, ఓపి సేవలు, సహాయక కేంద్రాన్ని పరిశీలించారు.

2లో

## వరదలకు నష్టపోయిన పంట, ఆస్తి వివరాలు త్వరగా నమోదు చేయాలి

- తాత్కాలిక, శాశ్వత పనుల వివరాలు తక్షణమే సమర్పించాలి
- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

2లో

వరంగల్ సిటీ, ప్రభాతవార్త : గత వారం రోజులుగా కురిసిన వర్షాలకు నష్టపోయిన పంట, ఆస్తి వివరాలు త్వరగా నమోదు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులకు సూచించారు. భవిష్యత్తులో ముంపు నివారణ నిమిత్తం జిల్లా, మండలాల సమగ్ర కార్యాచరణ ప్రణాళిక వారం రోజుల్లో సమర్పించాలని తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఇటీవల జరిగిన భారీ వర్షాల వల్ల జిల్లావ్యాప్తంగా వాటిల్లిన నష్టంపై వివరాల నమోదు పురోగతి, పునరుద్ధరణకు చేపట్టాల్సిన తాత్కాలిక, శాశ్వత పనులు, రూపొందించాల్సిన జిల్లా, మండలాల సమగ్ర ప్రణాళిక పైఅధికారులతో సమీక్షించారు.





2లో

పంటల నష్టం వివరాలను

## నమోదు చేయాలి..

- దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలి
- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



ధర్మసాగర్ (ప్రభాతవార్త): భారీ వర్షాలతో దెబ్బతిన్న వరి పత్తి మొక్కజొన్న ఇతర పంటలకు పరిహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించే వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు త్వరగా నమోదు చేసి నివేదికను అందజేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం దేవునూరు ముప్పారం గ్రామాలలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలు రోడ్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పంచాయతీరాజ్ శాఖ అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. ధర్మసాగర్ దేవునూరు ప్రధాన రహదారితో పాటు అంతర్గత రోడ్లు వంతెన వరి పంటలు దెబ్బతినగా కలెక్టర్ నడుచుకుంటూ వెళ్లి అధికారులు స్థానికులతో కలిసి పరిశీలించారు.

## మార్కెట్ అధికారుల నిర్లక్ష్యం..



2లో

- నష్టపోతున్న రైతులు
- అకాల వర్షానికి తడిసి ముద్దైన పత్తి బస్తాలు
- చోద్యం చూస్తున్న గ్రేన్ మార్కెట్ అధికారులు

వరంగల్ సిటీ ప్రభాతవార్త : వరంగల్ గ్రేన్ మార్కెట్ అధికారుల ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో పత్తి రైతుల జీవితాలు ఆగం అవుతున్నాయి. గత వారంరోజులుగా కురుస్తున్న వర్షాలతో గ్రేన్ మార్కెట్ విక్రయానికి పత్తి బస్తాలు తెచ్చిన రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారుతోంది. మంగళవారం ఉదయం కురిసిన వర్షానికి మార్కెట్ లో పత్తి బస్తాలు తడిసి ముద్ద అయ్యాయి.

పింఛన్

## మాయగాళ్లు



ఆసరా పెన్షన్లలో 16 రూపాయల దోపిడి

పరకాల ప్రభాత వార్త : ఆసరా పెన్షన్ల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ప్రతి నెలా రూ. 2016లు, వైకల్యం కలిగిన వారికి రూ. 4016 లు పోస్టాఫీసుల ద్వారా లబ్ధిదారులకు పంపిణీ చేస్తోంది. వీటిని సక్ర మంగా లబ్ధిదారులకు పంపిణీ చేయాల్సిన పోస్టల్ సిబ్బంది ఆసరా పెన్షన్లలో తమ వాటాను కట్ చేసుకుని అనధికారిక కోత విధిస్తున్నారు. అడ్డగోలుగా దోచేసుకుం టున్నారు. రూ. 2016ల పెన్షన్ డబ్బుల్లో కొందరు పోస్ట్ ఆఫీస్ సిబ్బంది పైన ఉన్న రూ. 16లు చిల్లర లేవనే కారణంతో కొందరు నొక్కేస్తుంటే మరికొందరు ఆసరా పెన్షన్లలో రూ.16లు తమ కోసమే నన్న హక్కుతో నొక్కేస్తున్నారు.

2లో

# పంటల నష్టం వివరాలను నమోదు చేయాలి..

### దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**ధర్మసాగర్ నవంబర్ 4 (ప్రభాతవార్త):** భారీ వర్షాలతో దెబ్బతిన్న వరి పత్తి మొక్కజొన్న ఇతర పంటలకు పరిహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించే వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు త్వరగా నమోదు చేసి నివేదికను అందజేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం దేవునూరు ముప్పారం గ్రామాలలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలు రోడ్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పంచాయతీరాజ్ శాఖ అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. ధర్మసాగర్ దేవునూరు ప్రధాన రహదారితో పాటు అంతర్గత రోడ్లు వంతెన వరి పంటలు దెబ్బతినగా కలెక్టర్ నడుచుకుంటూ వెళ్లి అధికారులు స్థానికులతో కలిసి పరిశీలించారు. రోడ్ల మరమ్మతు పనుల గురించి పంచాయతీరాజ్ శాఖ అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. గ్రామంలో పంట నష్టం రోడ్ల నష్టం పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ సుమారుగా అర కిలోమీటరు మేర నడుచుకుంటూ వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో వేసిన వరి పత్తి మొక్కజొన్న పంటలకు ఎంత మేరకు నష్టం జరిగిందని వివరాలను వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పలువురు రైతులకు చెందిన పంట పొలాలు నీట మునిగి దెబ్బతిన్న వరి పంటను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించి జరిగిన పంటల నష్టం గురించిన వివరాలను స్థానిక రైతులను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ శాఖ రూపొందించిన యాప్ లో దెబ్బతిన్న పంటల వివరాల నమోదు చేస్తున్న సమాచారాన్ని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాలతో దెబ్బతిన్న పంటల వివరాలను సర్వే నంబర్లు రైతుల వారీగా వివరాలను నమోదు చేయాలన్నారు. వరదలతో పంటలు నష్టపోయిన రైతులకు పరిహారానికి నివేదిక అందించాల్సి ఉండగా వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టం అంచనా వివరాలను త్వరగా అందజేయాలన్నారు. తదుపరి ముప్పారం



గ్రామానికి చేరుకొని గ్రామంలో దెబ్బతిన్న పంటలు రోడ్లను పరిశీలించారు. గ్రామంలో తీవ్రమైన వరద ధాటికి రోడ్లు బాగా దెబ్బతినగా కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో దెబ్బతిన్న పంటల వివరాలను అధికారులు కలెక్టర్ కు వివరించారు. వరదలతో పశు సంపదకు జరిగిన నష్టం గురించిన వివరాలను కలెక్టర్ కు తెలియజేశారు. వరద తాకిడికి సుమారు 450 క్వింటాళ్ల వరి ధాన్యం కొట్టుకుపోయిన వివరాలను తెలియజేశారు. స్థానిక రైతులతో కలెక్టర్ మాట్లాడి వరి పత్తి మొక్కజొన్న ఇతర పంటలకు జరిగిన నష్టం గురించి తెలుసుకున్నారు. స్థానిక చెరువు నుండి వచ్చిన వరద నీటితో దెబ్బతిన్న రోడ్లను పంట నష్టాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాలతో దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులు వెంటనే ప్రారంభించాలని అందుకు సంబంధించిన ప్రతిపాదిత అంచనాల నివేదికను అందజేయాలని పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ధర్మసాగర్ రిజర్వాయర్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు రిజర్వాయర్ కు ఎంత ఇన్ ఫ్లో వస్తుందని రిజర్వాయర్ కెపాసిటీ అవుట్ ఫ్లో గురించి నీటిపారుదల శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గత నెల 29వ తేదీన రిజర్వాయర్ లో ఉన్న నీటి సామర్థ్యం ఇతర వివరాలను కలెక్టర్ కు అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈఈ ఆత్మారామ్ డిఈ శ్రీనివాసరావు ఇరిగేషన్ ఈఈ మంగిలాల్ ధర్మసాగర్ తహసీల్దార్ సదానందం ఎంపీడీవో అనిల్ కుమార్ ఏవో రాజేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వరదలకు నష్టపోయిన పంట, ఆస్తి వివరాలు త్వరగా నమోదు చేయాలి

### తాత్కాలిక, శాశ్వత పనుల వివరాలు తక్షణమే సమర్పించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ సిటీ నవంబర్ 4 ప్రభాతవార్త :** గత వారం రోజులుగా కురిసిన వర్షాలకు నష్టపోయిన పంట, ఆస్తి వివరాలు త్వరగా నమోదు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులకు సూచించారు. భవిష్యత్తులో ముంపు నివారణ నిమిత్తం జిల్లా, మండలాల సమగ్ర కార్యాచరణ ప్రణాళిక వారం రోజుల్లో సమర్పించాలని తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఇటీవల జరిగిన భారీ వర్షాల వల్ల జిల్లావ్యాప్తంగా వాటిల్లిన నష్టంపై వివరాల నమోదు పురోగతి, పునరుద్ధరణకు చేపట్టాల్సిన తాత్కాలిక, శాశ్వత పనులు, రూపొందించాల్సిన జిల్లా, మండలాల సమగ్ర ప్రణాళిక పైఅధికారులతో సమీక్షి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన భారీ వర్షాల కారణంగా సంభవించిన వరదల వల్ల పంటలు, ఆస్తులు, మౌలిక సదుపాయాలకు జరిగిన నష్టాల వివరాలను వెంటనే నమోదు చేసి సమర్పించాలని అన్నారు. పునరుద్ధరణకు తాత్కాలిక, శాశ్వత మరమ్మతు పనుల వివరాలను రెండు రోజుల్లోపు సమర్పించాలన్నారు. భవిష్యత్తులో ముంపు సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వానికి సమర్పిం చుటకు జిల్లా, మండలాల వారీగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను వారం రోజుల్లోగా రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి ్మ, ఆర్డీఓ లు సుమా, ఉమారాణి, వ్యవసాయ, ఆర్ అండ్ బి, ఇంజనీరింగ్, పంచాయతీ రాజ్, విద్యుత్, రెవెన్యూ, మునిసిపల్, పశు సంవర్థక, తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అలసత్వం వహించేవారికి వేతనాల్లో కోత విధించాలి..

### జిల్లా ప్రభుత్వాసుపత్రి పర్యవేక్షకులను హెచ్చరించిన జిల్లా కలెక్టర్

### జిల్లా ఆసుపత్రిలో పారిశుధ్ధ్యం, రోగుల భద్రత, నాణ్యమైన వైద్యసేవలు నిర్దేశిత విధానంలో అమలు కావాలి..

### సిబ్బంది ఖచ్చితమైన సమయపాలన పాటించాలని ఆదేశాలు

### స్పష్టం చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రభాతవార్త – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :** పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణలో అలసత్వం వహించేవారికి వేతనాల్లో కోత విధించాలని జిల్లా ప్రభుత్వాసుపత్రి పర్యవేక్షకులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హెచ్చరించారు. మంగళవారం జిల్లా ప్రభుత్వాసుపత్రిని ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్, సాధారణ వార్డులు, ఐసీయూ వార్డులు, రోగులకు అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యత, ఓపి సేవలు, సహాయక కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం అన్ని విభాగాల ప్రధాన వైద్యులతో సమావేశం నిర్వహించారు. సిబ్బంది ఖచ్చితమైన సమయపాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి రోజు రోగులకు వేస్తున్న బెడ్‌షీట్లను మార్చాలని సూచించారు. రోగులకు అందించే ఆహారానికి స్పష్టమైన మెనూ ఏర్పాటు చేయాలని సూచించారు. వైద్య సేవలపై రోగులు అభిప్రాయాలు చెప్పేందుకు ఫిర్యాదు బాక్స్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం వార్డుల్లో పర్యటించిన కలెక్టర్, చికిత్స పొందుతున్న రోగుల దగ్గరకు వెళ్లి వైద్య సేవలపై స్పందనను అడిగి తెలుసుకున్నారు. రక్షణ చర్యల్లో బాగంగా ఫైర్ ఎస్టింగ్విషర్‌ల గడువు ముగిసినట్లు గుర్తించిన కలెక్టర్, ఇప్పటి వరకు ధృవీకరణ ఎందుకు తీసుకోలేదని పర్యవేక్షకునిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య సేవలకు సంబంధించిన రికార్డులను భద్రపరచడం కోసం జిల్లా వైద్య శాఖ ఆధీనంలో ఖాళీగా ఉన్న భవనాన్ని వినియోగించాలని సూచించారు. ప్రతి రోజు ఆసుపత్రికి వచ్చే రోగుల వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, రోజుకు దాదాపు వెయ్యి మందికి పైగా వైద్యసేవలు అందుకుంటున్నారని పర్యవేక్షకులు డా. రాజేంద్రప్రసాద్ తెలిపారు. ప్రసూతి విభాగాన్ని సందర్శించిన కలెక్టర్, ప్రతి నెల 160–180 ప్రసవాలు జరుగుతున్నాయని వైద్యులు తెలిపారు. అందులో సాధారణ ప్రసవాలు, సిజేరియన్‌ల వివరాలు, ప్రమాదకర కేసులను ఎక్కడికి రిఫర్ చేస్తున్నారన్న అంశాలను కూడా కలెక్టర్ వివరంగా ఆరా తీశారు. డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఆసుపత్రిలో ఉన్న ఆక్సిజన్ ప్లాంట్ ఉపయోగించటం లేదని గుర్తించి, లీకేజీల కారణంగా వినియోగం ఆగిపోయిందని వైద్యులు తెలియజేయగా, వెంటనే మరమ్మతులు చేసి సేవల్లోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఆసుపత్రిలో పారిశుధ్ధ్యం, రోగుల భద్రత, నాణ్యమైన వైద్యసేవలు నిర్దేశిత విధానంలో అమలు కావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ రాజేంద్రప్రసాద్, ఆర్ఎంఓ దివ్య, అన్ని విభాగాల వైద్యులు పాల్గొన్నారు.



# ఆసరా పెన్షన్లలో 16 రూపాయల దోపిడి

### పరకాల ప్రభాత వార్త

ఆసరా పెన్షన్ల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ప్రతి నెలా రూ. 2016 లు, శారీరక, మానసిక వైకల్యం కలిగిన వారికి రూ. 4016 లు పోస్టాఫీసుల ద్వారా లబ్ధిదారులకు పంపిణీ చేస్తోంది. వీటిని సక్రమంగా లబ్ధిదారులకు పంపిణీ చేయాల్సిన పోస్టల్ సిబ్బంది ఆసరా పెన్షన్లలో తమ వాటాను కట్ చేసుకుని అనధికారిక కోత విధిస్తున్నారు. అడ్డగోలుగా దోచేసుకుంటున్నారు. రూ. 2016 ల పెన్షన్ డబ్బుల్లో కొందరు పోస్ట్ ఆఫీస్ సిబ్బంది పైన ఉన్న రూ. 16లు చిల్లర లేవనే కారణంతో కొందరు నొక్కేస్తుంటే మరికొందరు ఆసరా పెన్షన్లలో రూ. 16 లు తమ కోసమే నన్న హక్కుతో నొక్కేస్తున్నారు. ఆసరా పెన్షన్ దారులు పోస్టల్ సిబ్బంది చేస్తున్న దోపిడీని ప్రశ్నిస్తే మరుసటి నెల నుండి లబ్ధిదారులకు చుక్కలు చూపిస్తున్నారు. పెన్షన్ ఇచ్చేటపుడు వేలి ముద్రలు రావడం లేదని, డబ్బులు అయిపోయాయని, ఈరోజుకింతే నంటూ సాకులు చూపుతూ ఇబ్బందులు పెడుతున్నారు. దీంతో అనవసరంగా పోస్టల్ సిబ్బందితో తంటాల దుర్కోవడం ఎందుకనే ఉద్దేశంతో వారు ఇచ్చినంతే తీసుకుని సరిపెట్టుకుంటున్నామని కొందరు లబ్ధిదారులు చెబుతున్నారు. పేరుకు రూ. 16 లు చిన్న మొత్తమే అయినప్పటికీ వేల రూపాయలు నొక్కేస్తున్నారని అనధికారిక అంచనా. చాలా కాలంగా ఈ ఆసరా కోత కొనసాగుతోంది.... ఆసరా పెన్షన్లలో పోస్టల్ సిబ్బంది విధిస్తున్న అనధికారిక కోత కొత్తగా విధించడం లేదని, చాలా కాలంగా ఈ కోతల కార్యక్రమం కొనసాగుతోందని ఆసరా పింఛన్ దారులు అంటున్నారు. తమకు పోస్టల్ సిబ్బందికి ఎదురు చెప్పే ధైర్యం లేదని కొందరు వృద్ధ మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తుండటం గమనార్హం. ఏదో కొర్రీలు పెట్టి పెన్షన్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుంటే ప్రతినెలా అవసరమైన మందులు కొనడానికి కూడా డబ్బులు ఉండకుండా ఇబ్బందులు పడుతున్నామని వారంటున్నారు. పెన్షన్లు ఇవ్వడం ఆపేస్తే ఆ నెలలో లేనిపోని ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయని అందుకే నోరు నొక్కేసుకుని ఇచ్చినంత తీసుకుంటున్నామని వృద్ధులు, వితంతు, ఒంటరి మహిళలు చెబుతున్నారు. మాకు కూడా అలవాటైపోయిందని, మొదట్లో కొంచెం బాధేసేదని, కోపం కూడా వచ్చేదన్నారు. కానీ, ఇప్పుడు పోతే పోనీలే రూ. 16 లే కదా అని సరిపెట్టుకుంటున్నామని లబ్ధిదారులు చెపుతుండటం గమనార్హం.

# మార్కెట్ అధికారుల నిరక్ష్యం..

### నష్టపోతున్న రైతులు

### అకాల వర్షానికి తడిసి ముద్దైన పత్తి బస్తాలు

### చోధ్యం చూస్తున్న గ్రేన్ మార్కెట్ అధికారులు

**వరంగల్ సిటీ అక్టోబర్ 4 ప్రభాతవార్త :**

వరంగల్ గ్రేన్ మార్కెట్ అధికారుల ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో పత్తి రైతుల జీవితాలు ఆగం అవుతున్నాయి. గత వారంరోజులుగా కురుస్తున్న వర్షాలతో గ్రేన్ మార్కెట్ విక్రయానికి పత్తి బస్తాలు తెచ్చిన రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారుతోంది. మంగళవారం ఉదయం కురిసిన వర్షానికి మార్కెట్ లో పత్తి బస్తాలు తడిసి ముద్ద అయ్యాయి. నాలుగు రోజుల క్రితమే వాతావరణ శాఖ వరుణుడు మళ్లీ విరజిమ్మనున్నట్లు హెచ్చరించినా, ఏనుమాముల మార్కెట్ యార్డు అధికారులు రైతులకు తాటిపత్రిల్లు సమయానికి ఇవ్వకపోవడంతో పత్తి బస్తాలు వర్షానికి తడిసి పోతున్నాయి. రైతులు తమ పత్తిని మార్కెట్‌కి తెచ్చినా, వర్షం కారణంగా బస్తాలు నీటిలో తడిసి పోవడంతో కష్టాల ఊభిలో కూరుకు పోతున్నారు. మార్కెట్ అధికారులు పరిస్థితిని గమనించి ముందుగానే సరిపడ తాటిపత్రిల్లు ఏర్పాటు చేసి ఉంటే ఈ నష్టం తప్పేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే చర్యలు తీసుకుని తాటిప ్త్రిల్లు పంపిణీ చేసి రైతులకు చేయూతను అందించా లని కనీస భాధ్యతను వహించాలని కోరుతున్నారు.



# చెకుముకి సైన్స్ సంబరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**-ఎంఈఓ ఎస్ వెంకటేశ్వర్లు**

**దుగ్గొండి, నవంబర్ 4, ప్రభాతవార్త**

చెకుముకి సైన్స్ సంబరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో ఎస్.వెంకటేశ్వర్లు అన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ మాసంలో నిర్వహిస్తున్నటువంటి చెకుముకి సైన్స్ సంబరాల కు సంబంధించిన గోడపత్రికలను మంగళవారం మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈవో, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఏ రామస్వామి లు ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారి విద్యార్థిని విద్యార్థులను శాస్త్రీయ విజ్ఞాన అవగాహన కల్పించడానికి, శాస్త్రీయ దృక్పథాన్ని ఏర్పరచడానికి, ఎందుకు ఏమిటి ఎలా అనే ప్రశ్నల ద్వారా తార్కికంగా



ఆలోచించే తత్వాన్ని ఇనుమడింప చేయడానికి జన విజ్ఞాన వేదిక ప్రతి సంవత్సరం రాష్ట్రమంతటా చెకుముకి సైన్స్ సంబరాలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు ఈ చెకుముకిసైన్స్ సంబరాలు ప్రఖ్యాత శాస్త్రవేత్త సివి రామన్ జన్మదిన నవంబర్ 7వ తారీఖున పాఠశాల స్థాయిలో ప్రారంభమై మండల స్థాయిలో నవంబర్ 21వ తేదీన జిల్లా స్థాయిలో నవంబర్ 28వ తేదీన రాష్ట్రస్థాయిలో డిసెంబర్ 12 13 14 తేదీలలో కరీంనగర్ పట్టణంలో జరుగుతాయని తెలియజేశారు. ఈ సైన్స్ సంబరాలలో జరిగే సైన్స్ జాతర శాస్త్రజ్ఞులతో ముఖాముఖి విజ్ఞాన పుస్తకాల ప్రదర్శన విజ్ఞాన యాత్ర క్విజ్ మొదలగు అంశాలను జన విజ్ఞాన వేదిక స్ఫూర్తిదాయకంగా విద్యార్థులకు ఉపయోగకరంగా నిర్వహిస్తుందని ఇలాంటి సైన్స్ సంబరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని భావి భారత శాస్త్రజ్ఞులుగా ఎదగాలని అన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మండల కన్వీనర్ వీ మహేష్, నాంపల్లి రాజయ్యల ఆధ్వర్యంలో గోడపత్రికల ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్ రావు, ఉపాధ్యాయులు అచ్చయ్య, విద్య, వీరన్న, సతీష్ జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఫోటోగ్రాఫర్ కుటుంబానికి ఆర్థికసాయం అందచేత

**చిల్పూర్, నవంబరు 4 ప్రభాతవార్త :**



చిల్పూర్ మండల కొండాపూర్ ఫోటో స్టూడియో నిర్వహిస్తున్న ఫోటోగ్రాఫర్ ముత్యాల సురేష్ హత్యకు గురికాగా, జనగామ జిల్లా ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ కమిటీ తరుపున బాధితుడి కుటుంబ సభ్యులకు దహన సంస్కారాలకు రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో జనగామ జిల్లా ఉపాధ్యక్షులు కర్ణకంటి నాగరాజ్‌కుమార్, చిల్పూర్ మండల ఫోటోగ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షుడు వద్దుల కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి సోమ రవికుమార్, మండల ఉపాధ్యక్షులు అకోజు పున్నంచారి, ఫోటోగ్రాఫర్లు అన్నం సంతోష్, కనకం రఘు, కొయ్యడ శ్రావణ్, కనకంప్రసాద్, పిట్టల రాకేష్, టి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**గార్ల,నవంబర్4,ప్రభాతవార్త:**




ఇటీవల కురిసిన అకాల వర్షానికి పంటలన్నీ తడిసిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని తడిసిన ధాన్యాన్ని మద్దుతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి మండల కార్యదర్శి జి.సక్రు అన్నారు. మంగళవారం నీటిపాలైన పంటలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలవ్యాప్తంగా జరిగిన నష్టాన్ని అంచనా వేయుటకు క్షేత్రస్థాయిలో బృందాలను ఏర్పాటు చేసి యుద్ధప్రాతిపదికన నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. అదేవిధంగా వరదకు తెగిపోయిన రోడ్లకు మరామత్తులు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరభద్రం, గణేష్, మానియా, రవి, భద్రాజి, గురవయ్య, మహేష్‌బాబు, కొండలరావు, రుక్మారావు తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం వ్యవసాయ తనిఖీ కేంద్రంలో సిబ్బంది చేతివాటం

**బయ్యారం,నవంబర్4,ప్రభాతవార్త:**

ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతుకు బయ్యారం వ్యవసాయ మార్కెట్ తనిఖీ కేంద్రం సిబ్బంది తనిఖిల పేరుతో తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. మంగళవారం ఇల్లందు నుండి బయ్యారంకు పత్తిలోడ్‌తో వస్తున్న బొలెరో వాహనాన్ని ఆపి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో వాహనానికి వెయ్యి నుండి రెండు వేల వరకు చెస్ కట్టాలంటూ చేతివాటం ప్రదర్శిస్తూ ఇబ్బందులకు గురిచేయడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మిల్లు వారు మ్యాచర్ పేరుతో సరుకును తిరస్కరించిన సమయంలో కూడా చెస్ కట్టాలా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బయ్యారం వ్యవసాయ తనిఖి కేంద్రం సిబ్బంది తీరుపై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



## సింగరేణి విజిలెన్స్ చీఫ్‌ను కలసిన ప్రవీణ్‌నాయక్

**బయ్యారం,నవంబర్4,ప్రభాతవార్త:**



బయ్యారం మండలకేంద్రానికి చెందిన మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్ మంగళవారం హైద్రాబాద్‌లోని సింగరేణి భవన్‌లో గార్ల మండలం సీతంపేట గ్రామానికి చెందిన సింగరేణి చీఫ్ విజిలెన్స్ అధికారి బి.వెంకన్నను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యల గురించి మాట్లాడినట్లు తెలిపారు.

## మరిపెడలో విద్యాసంస్థలను తనిఖీ చేసిన కలెక్టర్

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లాలోని మరిపెడ మండలకేంద్రంలో ప్రాథమిక పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలను, ట్రైబల్ వెల్ఫేర్ విద్యాసంస్థలను మంగళవారం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని విద్యాసంస్థలలో చదువుతున్న పిల్లలకు హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, శానిటేన్‌లపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తూ షెడ్యూల్ ప్రకారం వైద్యపరీక్షలు నిర్వహిస్తూ అత్యాదునిక పరిజ్ఞానంతో విద్యాబోధనలు చేయాలన్నారు. అనంతరం మాకుల చెరువు కట్ట అభివృద్ధి పనులను పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తిచేసి పట్టణ అభివృద్ధికి ప్రజల సౌకర్యార్థం అందుబాటులోకి తీసుకరావాలని సూచించారు. కలెక్టర్ వెంట తహశీల్దారు కృష్ణవేణి, మున్సిపల్ కమిషనర్ విజయానంద్, సిబ్బంది ఉన్నారు.

## ఉరి వేసుకొని నర్సింగ్ ఆఫీసర్ ఆత్మహత్య

**భూపాలపల్లి, నవంబర్ 04, ప్రభాతవార్త**



భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వంద పడకల హాస్పిటల్ లో నర్సింగ్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న ఇరుప అనిత (30) సోమవారం రాత్రి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు సిఐ నరేష్ కుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం జిల్లా కేంద్రంలోని వంద పడకల హాస్పిటల్ లో నర్సింగ్ ఆఫీసర్ గా ఇరుప అనిత పనిచేస్తున్నది. భూపాలపల్లి పట్టణంలోని మంజూరు నగర్ ప్రాంతంలో తాను కిరాయికి ఉంటున్న నివాసంలో సోమవారం రాత్రి సునీత ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. ఈ ఘటనపై మృతురాలు తండ్రి ఇరుప లక్ష్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మరణాన్ని గల అసలు కారణాలు వెలికితీయడానికి పోలీసులు అన్ని కోణాలలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా మృతి చెందిన అనిత ములుగు జిల్లా తాడ్వాయి మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన వారిగా గుర్తించామన్నారు.

## నాయీబ్రాహ్మణ మండల-గ్రామ నూతన కార్యవర్గం

**తరిగొప్పుల, నవంబరు 4 ప్రభాతవార్త :**



నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల-గ్రామ నూతన కమిటీని తరిగొప్పుల మండలకేంద్రంలో మంగళవారం ఎన్నుకున్నారు. ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్వెల్లి రఘుపతి, కోశాధికారి కొత్త పల్లి ప్రశాంత్ హాజరయ్యారు. మండల అధ్యక్షుడిగా నడిగొట్టు వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శిగా నడిగొట్టు వెంకటేష్, కోశాధికారిగా శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడు గజ్వెల్లి సదానందం, గౌరవ అధ్యక్షుడు కొమురవెల్లి రాజు, సలహాదారులు నడిగొట్టు వెంకటనారాయణ, కుమార్, సభ్యులుగా రాచకొండ రామకృష్ణ, గజ్వెల్లి రాజు, నడిగొట్టు మల్లికార్జున్ ఎన్నికయ్యారు. తదనంతరం గ్రామ నూతన కమిటీ ఎన్నికలో గ్రామ అధ్యక్షుడుగా నడిగొట్టు బాబును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల నూతన అధ్యక్షుడు వెంకటస్వామి మాట్లాడుతూ నాయి బ్రాహ్మణసంఘ హక్కులకోసం కృషిచేస్తూ, సామాజికసేవా కార్యక్రమాలతో పాటు, అందరినీ సమన్వయ పర్చుకుంటూ సంఘ అభివృద్ధికి పాటుపడతానన్నారు.

## పూర్వ ప్రాథమిక బోధకులకై ధరఖాస్తుల స్వీకరణ

**చిన్నగూడూరు,నవంబర్4,ప్రభాతవార్త:**

మండలంలోని జయ్యారం గ్రామంలో పూర్వప్రాథమిక పాఠశాలలో బోధకుల, ఆయాల నియామకాలకు ఈ నెల ఏడవ తేదీ లోపు ధరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి రవికుమార్ మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ప్రీ ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ పోస్టుకు కనీస విద్యార్హత ఇంటర్మీడియెట్ ఉండాలని బోధన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ధరఖాస్తు చేసుకునే వారు అదే గ్రామానికి చెందినవారై ఉండాలన్నారు. అభ్యర్థులు 18నుండి 44మధ్య వయసు ఉండాలని, బోధకులకు నెలకు రూ.ఏనిమిదివేలు, ఆయాలకు రూ.ఆరువేలు వేతనం ఉంటుందన్నారు.




## కొనసాగుతున్న గాలికుంటు నివారణ టీకాలు

**-ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ గోపాల కృష్ణమూర్తి**

**-రేగులగూడెం, దేవరాంపల్లి గ్రామాలలో 125గేదెలకు,74గోజాతి పశువులకు టీకాలు**

కాటారం, నవంబర్ 4, ప్రభాతవార్త



కాటారం మండలంలోని దేవరాంపల్లి, రేగులగూడెం గ్రామాలలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని పశు వైద్యాధికారులు జి.రమేష్, ధీరజ్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాల యొక్క ప్రాముఖ్యతను రైతులకు, పశుపోషకులకు వివరించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ గోపాల కృష్ణమూర్తి ఆకస్మిక తనిఖీ చేశారు. టీకాల కార్యక్రమం ఎలా జరుగుతుందని అడిగి తెలుసుకున్నారు. తప్పనిసరిగా అన్ని పశువులకు టీకాలు వేయాలని హెచ్చరించారు. మంగళవారం దేవరాంపల్లి, రేగులగూడెం గ్రామాలలో 125గేదెలకు, 74గోజాతి పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ జి.రమేష్, డాక్టర్ ధీరజ్, పశు వైద్య సహాయకులు తుంగల రాజశేఖర్ పాల్గొన్నారు.

## మండలంలో కొనసాగుతున్న యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీలు

**-జాదరావుపేట గ్రామశాఖ అధ్యక్షునిగా అరికిళ్ళ శ్రీనివాస్**

**-ప్రకటించిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేష్ గౌడ్**

కాటారం, నవంబర్ 4, ప్రభాతవార్త

కాటారం మండలం జాదరావుపేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీనుబాబు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివచరణ్ రెడ్డి, మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్ సూచన మేరకు కాటారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో జాదరావుపేట యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ కమిటీని నియమించినట్లు ప్రకటించారు. యూత్ కాంగ్రెస్ జాదరావుపేట గ్రామశాఖ అధ్యక్షునిగా అరికిళ్ళ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కోట రవి, ఉపాధ్యక్షునిగా దుర్గం అజమ్, కార్యదర్శిగా కుడుదుల శివసాయి, కోశాధికారిగా గుండం మహేష్, అధికార ప్రతినిధిగా దుర్గం దినేష్, ప్రచార కమిటీ కన్వీనర్‌గా గోమాస మనోజ్‌లను నియమిస్తున్నట్లు మహేష్ గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆత్మకూరి రాజయ్య, గ్రామశాఖ అధ్యక్షులు అరెల్ల సదానందం, అబ్దుల్ మజీద్, బొద్దుల సతీష్, బొల్లంపెల్లి శంకర్ గౌడ్, అనుమల తిరుపతి, ఎస్సీ సెల్ అధ్యక్షులు దుర్గం విజయ్, అరికిళ్ల శంకరయ్య, దుర్గం మహేష్, అద్దురి రాకేష్, గద్దల రాజబాపు, గొడ్ల శ్రీనివాస్, బొల్లంపెల్లి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు చీకట్ల సిరోజ్ గౌడ్, మారగోని శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా అష్టోత్తర శత నామ (108) భజన కీర్తనలు

**-108 కీర్తనలు ఆలపించిన వారికి చిత్రపటం, జ్ఞాపిక, శాలువాలతో ఘన సన్మానం..**

**-కృతజ్ఞతాభివందనాలు తెలియజేసిన నిర్వాహకులు**

కాటారం, నవంబర్ 4, ప్రభాతవార్త



అంగరంగ వైభవంగా జరిగిన పోతుల్వాయి శ్రీ సాంబ శివ స్వామి వారికి అష్టోత్తర శత నామ (108) భజన కీర్తనలతో స్వరాభిషేక మహాయజ్ఞందివ్య కార్తీక మాసం సందర్భంగా మహిమాన్విత దివ్య ధామం పురాతన శైవ క్షేత్రం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం పోతుల్వాయి గ్రామంలో గల శ్రీ సాంబ శివ స్వామి దివ్య ధామంలో కార్తీక శుద్ధ త్రయోదశిన ఆ సాంబ శివ స్వామి దివ్య క్షేత్రంలో ఒక బృహత్తర ఆధ్యాత్మిక కార్యక్రమం అష్టోత్తర శతనామ(108) భజన కీర్తనలతో ఆ సాంబ శివ స్వామి వారికి స్వరాభిషేకం చేయడం జరిగిందని తెలిపారు. ఈ దివ్య భగవత్ కార్యక్రమం అంగరంగ వైభవంగా ఊహించిన దానికంటే రెట్టింపు ఉత్సాహంతో జరిగింది. ఈ సత్ భగవత్ కార్యక్రమం జై శ్రీరామ్ గాయక తెలంగాణ, పోతుల్వాయి శ్రీ సాంబ శివ సన్నిహితుల బృందం(శ్రావణ్ అండ్ టీం) దాతలు, భక్తులు, గాయనీ, గాయకుల సహకారంతో ఆ సాంబ శివ స్వామి వారికి అర్చనలు+అష్టోత్తర శత భజన కీర్తనలతో స్వరాభిషేక మహాయజ్ఞం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఉదయం 9:00 గంటలకు జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంతో ప్రారంభమైన స్వరాభిషేక మహాయజ్ఞం వాయిద్య సంగీత పరికరాల అర్చన, ఓంకారం, గణపతి, గురు, సరస్వతీ ప్రార్థన అనంతరం 108 కీర్తనలు 5 మంగళ నీరాజనాలతో అంగరంగ వైభవంగా రాత్రి 7:00 వరకు కొనసాగింది. ఈ సత్ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి, కాటారం, పోతుల్వాయి, చింతకాని, ఇబ్రహీంపల్లి, సుబ్బయ్యపల్లి, మల్లారం, తాడిచెర్ల, బొప్పారం, ఇలా వివిధ ప్రాంతాల భక్తులు, గాయనీ, గాయకులు అధిక సంఖ్యలో పాల్గొని వారి వారి మాధుర్య గాత్రంతో కీర్తనలు ఆలపించి ఆ స్వామి వారిని కీర్తించి ఈ దివ్యమైన ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. అదేవిధంగా ఆ సాంబ శివ స్వామి కృపకు పాత్రులు కావడం జరిగింది. ఈ కార్యక్రమం జై శ్రీరామ్ గాయక సమూహం సాహితీ వేదిక తెలంగాణ నిర్వాహకులు, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఉద్యోగి కాటారం పుల్లూరి నాగేశ్వర్, ఉపాధ్యాయులు హట్కర్ దేవు నాయక్, పోతుల్వాయి సాంబ శివ స్వామి సన్నిహిత బృందం, ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ శర్మ, భక్తుల దాతలు, గ్రామ ప్రజల సహకారంతో ఈ సత్ భగవత్ కార్యక్రమం విజయవంతం కావడం జరిగింది. అనంతరం 108 కీర్తనలు పాడిన భక్తులు, గాయనీ, గాయకులను, వాయిద్య కళాకారులను సాంబ శివ స్వామి చిత్రపటం, జ్ఞాపిక, శాలువాతో ఘనంగా నిర్వాహకులు సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం అంగరంగ వైభవంగా ఊహించిన దానికంటే రెట్టింపు ఉత్సాహంతో విజయవంతం కావడంతో చాలా ఆనందాన్ని చేకూర్చింది అని నిర్వాహకులు పోతుల్వాయి సాంబ శివ ఫ్రెండ్ యూత్, పుల్లూరి నాగేశ్వర్ ఆనందం వ్యక్తం చేశారు. భక్తి శ్రద్ధలతో జరిగిన సత్ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గడ్డం లక్ష్మయ్య, ఆలయ ప్రధాన అర్చకులు మణి నిడిగొండ, సురేష్ శర్మ, భక్తులు, గాయనీ, గాయకులు, గ్రామ ప్రజలు పెద్ద మొత్తంలో పాల్గొని విజయవంతం చేసి ఆ శివయ్య కృపకు పాత్రులు కావడం జరిగింది. నిర్వాహకులు పాల్గొన్న భక్తులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు.

## భూసార పరీక్షలకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలి

**-మహముత్తారం మండల వ్యవసాయాధికారిణీ అనూష**

**-రైతులకు భూసార పరీక్ష విశ్లేషణ పత్రాల అందజేత**

మహముత్తారం, నవంబర్ 4, ప్రభాతవార్త



మహముత్తారం మండలంలోని బోర్లగూడెం రైతు వేదికలో భూసార పరీక్ష విశ్లేషణ పత్రాలను మహముత్తారం మండల వ్యవసాయ అధికారిణీ జి.అనూష మంగళవారం రైతులకు అందజేశారు. భూసార పరీక్షలకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకుని, భూసార పరీక్షల ఫలితాల అనుగుణంగా ఎరువులను వాడడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చు అని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు ఏ.శివకృష్ణ, ప్రవళిక, శశివర్ధన్, ఉద్యాన విస్తరణ అధికారి రాందాస్, రైతులు పాల్గొన్నారు.

## కేజీబీవిలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

భూపాలపల్లి రూరల్, నవంబర్ 4, ప్రభాతవార్త



జిల్లా సంక్షేమ అధికారి మల్లీశ్వరి ఆదేశాల మేరకు భూపాల పల్లి మండలంలోని జంగేడులో గల కేజీబీవి పాఠశాలలో మంగళవారం డి హెచ్‌డబ్ల్యూ, సిహెచ్‌ఎల్, సఖి సమన్వయంతో బాల్యవివాహాల నిర్మూలన గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాల్యవివాహాలు, బాల కార్మికులు, బేటి బచావో బేటి పడావో, ఆడపిల్లల చదువు, రక్షణ, బాలల హక్కులు, సోషల్ మీడియా ప్రతికూలత, మహిళల సమస్యలపై డిహెచ్‌ఈడబ్ల్యూ అనూష, చైల్డ్ హెల్ప్ లైన్ కళావతి, సాయిరాం, సఖి మాధవి, కేజీబీవి ఎస్ఓ ఈశ్వరి, టీచర్స్, బాలికలు పాల్గొన్నారు.

## నాణ్యమైన చికిత్స అందించి ప్రభుత్వాసుపత్రిలో చేర్పించాలి

**-ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నజీముద్దీన్**

**-108, 102 వాహనాల ఆకస్మిక తనిఖీ..**

మహదేవపూర్, నవంబర్ 4, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాదేవపూర్‌లో ఉన్నటువంటి 108, 102 వెహికల్‌లను వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నజీముద్దీన్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేనేజర్ రాజు నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రోగ్రాం మేనేజర్ మాట్లాడుతూ..కేసు వచ్చిన వెంటనే తొందరగా పెషంట్ దగ్గరికి వెళ్లి వాళ్ళకి నాణ్యమైన చికిత్స అందిస్తూ దగ్గరలో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్‌లో చేర్పించాలని చెప్పారు. అంతేకాకుండా వెహికల్‌లో ఉన్నటువంటి అత్యవసర పరికరాలను మందులను రికార్డ్‌లను పరిశీలించారు. తదుపరి 108, 102 సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో 108, 102 సిబ్బంది ఈఎంటి మంచికట్ల సుధాకర్, పైలెట్ గోండా ప్రవీణ్ కుమార్, కెప్టెన్ బుర్రి రాజశేఖర్ పాల్గొన్నారు.

## బ్యారేజీలో మృతదేహం గుర్తింపు..

మహదేవపూర్, నవంబర్ 4, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం అన్నారం సరస్వతి బ్యారేజీలో మంగళవారం గుర్తు తెలియని మృతదేహం గోదావరి నది ప్రవాహంలో కొట్టుకు వచ్చినట్లు స్థానిక ప్రజలు గమనించి కాళేశ్వరం ఎస్సై గన్‌రెడ్డి తమాషా రెడ్డికి సమాచారం అందించారు. ప్రవాహంలో కొట్టుకు వచ్చిన మృతదేహం ఎవరిది అనేది పోలీసులు ధ్రువీకరించగా మంథనికి చెందిన రావికంటి సాయికిరణ్(33)గా గుర్తించినట్లు తెలిపారు. కార్తీకమాసం కావడంతో మంథనిలో గల గోదావరి వద్ద నది స్నానం చేసేందుకు వెళ్లగా ప్రమాదవశాత్తు అక్కడే మునిగిపోయినట్లు తెలిపారు. దీంతో అక్కడి నుండి సాయికిరణ్ మృతదేహం అన్నారం బ్యారేజ్ వద్దకు కొట్టుక వచ్చి అక్కడి నుండి సుందరశాల సమీపంలో ఒడ్డుకు చేరినట్లు తెలిపారు. దీంతో అందరూ అప్రమత్తమై వారికి సమాచారం అందించడంతో మృతదేహన్ని తీసుకు వెళ్లినట్లు తెలిపారు.

# పంటల బీమా ఏదీ..?



- అమలుచేయడంలో
 సర్కారు ఉదాసీనత
- ప్రకృతి వైపరీత్యాలతో
 నష్టపోతున్న అన్నదాత
- అకాల వర్షాలతో ధ్వంసమైన పంటలు
- రూ.10వేల నష్టపరిహారానికి
 నోచుకోని రైతులు
- అటకెక్కిన హామీ

బచ్చన్నపేట, నవంబరు 4 ప్రభాతవార్త :

ఉచిత పంటల బీమాపథకం అమలులోలేక అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట లు ప్రకృతి వైపరీత్యాల కారణంగా తుడిచిపెట్టుకు పోతున్నా ఆదుకొనేవారు కరువయ్యారు. జిల్లాలో ఏటా ఆకాల వర్షాలు, వడగళ్ల వానలతో కోట్లాది రూపాయలపంట నీటిపాలవుతోంది. గతంలో పంటల బీమా పథకం అమలులో ఉన్నప్పుడు ఆలస్యంగా అయినా నష్టపరిహారం అంది కొంతమేరైనా ఉపశమనం లభించేది. నాలుగేళ్లుగా పంటల బీమాపథకం అమలు కావడం లేదు. దీంతో ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన ప్పుడల్లా రైతులు నిలువునా మునిగిపోతున్నారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ఉచిత పంటల బీమా పథకాన్ని పునరుద్ధరించడంలో రాష్ట్రప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోంది. 2024 వానాకాలం సీజన్ నుంచే పంటల బీమాను పునరుద్ధరించనున్నట్లు చెప్పిన ప్రభుత్వం 2024 వానాకాలం, 2024-25 పంట కాలాల్లోనూ పంటల బీమాను అమలు చేయలేదు. ఇప్పుడు 2025 వానాకాలం నుంచి అమలు చేస్తామని చెబుతోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 2సంవత్సరాలు దాటినా ఇప్పటి వరకు పంటల బీమాపై విధివిధానాలను ఖరారు చేయలేదు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి వ్యవసాయ శాఖ అధికారులకు ఎలాంటి ఆదే శాలు రాకపోవడంతో ఈ సీజన్‌లో కూడా పథకం అమలు అయ్యే అవకాశాలు కానరావడంలేదు.

**- ఫసల్ బీమా యోజన ద్వారా...:**

ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్రంలో 2018-19 సీజన్ వరకు అమలుచేసి నిలిపివేశారు. ఇదివరకు వివిధ పంటలకు బీమా చేసేందుకు నోటిఫికేషన్ వెలువరించి రైతుల నుంచి ప్రీమియం తీసుకునేవారు. వరికి గ్రామం యూనిట్‌గా, మొక్కజొన్న, కంది, పెసర, మినుము, సోయా, పసుపు, వేరుశన గ, నువ్వుల పంటలకు మండలం యూనిట్‌గా బీమా వర్తింపజేసేవారు. వాతావరణ ఆధారిత బీమా పరిధిలో వానాకాలం మిరప, పత్తి, యాసంగిలో మామిడి పంటలుండేవి. బ్యాంకుల నుంచి రైతులు పంట రుణం తీసుకునే సమయంలోనే వానాకాలం సీజన్‌కు 2నుంచి 5శాతం, యాసంగిలో 1.5 నుంచి 5శాతం ప్రీమియం బ్యాంకర్లు తప్పనిసరిగా మినహాయించి బీమా ప్రీమియం కంపెనీకి చెల్లించేవారు. రైతులు చెల్లించిన కిస్తీ మొత్తంతో సమానంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మిగిలిన సగం ప్రీమియం రైతు రాయితీగా కంపెనీకి చెల్లించేవి. కానీ కిస్తీ చెల్లింపును రైతుల ఇష్టానుసారం చేయడం, రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు వెలువరించక పోవడంతో పంటల బీమా పథకం కొన్నేళ్లుగా ని లిచిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం కిస్తీ చెల్లించి బీమాను వెంటనే అమలులోకి తేవాలని రైతులు కోరుతున్నారు.

**- అటకెక్కిన హామీ...:**

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మేనిపెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై)లో చేరడంతోపాటు పంటల బీమాకోసం రైతుల వాటా ప్రీమియం కూడా చెల్లిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం పరిధిలోని పసల్ బీమా యోజనతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకుంటున్న పంటల బీమా అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కొంత మేర కసరత్తు చేసినా.... ఆ తర్వాత ప్రభుత్వం దాన్ని పక్కనబెట్టింది. వాస్తవానికి గత వానాకాలంలో టెండర్ల ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంది. టెండర్లను ఏక మొత్తంగా కాకుండా క్లస్టర్ల వారీగా పిలవాలని వ్యవసాయశాఖ నిర్ణయించినట్లు సమాచారం. పీఎంఎఫ్‌బీవై మార్గదర్శకాలను అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం ఉచిత వంటల బీమాపథకాన్ని అందుబాటులోకి తేవాలనుకున్న నేపథ్యంలో ప్రీమియం రాష్ట్ర ప్రభుత్వమే భరించాల్సి ఉంది. అయితే టెండర్ల ప్రక్రియ పూర్తయితేనే నిధులపై స్పష్టత వస్తుంది. రాష్ట్రం వాటా చెల్లించిన తర్వాతే కేంద్రం వాటా జమ చేస్తుంది. ఉచిత పంటల బీమాపథకం అమలుకోసం బీమా కంపెనీలతో ఒప్పందాలు, ప్రీమియం నిర్ధారణ కోసం రాష్ట్రస్థాయిలో అధికారులు చర్చలతోనే సరిపెట్టారు. పంటల బీమాకు సంబంధించి కేంద్రపథకం ఫసల్ బీమా యోజన రాష్ట్రంలో ఇంకా అమల్లోకి రానందున రాష్ట్ర బడ్జెట్ నుంచే నష్టపరిహారం ఇవ్వాలని సర్కారు నిర్ణయించింది. అయిన ఇప్పటివరకు ఆచరణకు నోచుకోలేదు. ఈ యాసంగి సీజన్‌లో ఆకాల వర్షంతో జిల్లాలో వేల ఎకరాల్లో పంటనష్టం జరుగగా, నివేదికను అధికారులు ప్రభుత్వానికి అందజేశారు.

**- యూనిఫైడ్ ప్యాకేజీ అమలుకు..:**

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో బీమా తక్షణ అమలుతో పాటు కేంద్ర ప్రభుత్వ యూనిఫైడ్ ప్యాకేజీ పథకాన్ని అమలు చేయాలని అన్నదాతలు అభ్యర్థిస్తున్నారు. యూనిఫైడ్ ప్యాకేజీవల్ల పంటల బీమా చేసిన రైతు ప్రమాదవశాత్తు మరణించిన సందర్భంలో అతని కుటుంబానికి రూ.2లక్షల పరిహారం, అంగవైకల్యం పొందితే రూ.లక్ష, పాక్షిక వైకల్యానికి రూ.లక్ష పరిహా రంగా చెల్లిస్తారు. కుటుంబ పెద్ద మరణించినప్పుడు చదువుకుంటున్న అతని పిల్లలకు ఆర్థికసాయం అందించడం, ఇళ్లు నష్టపోయినా, ట్రాక్టర్, పంపుసెట్‌కు నష్టం వాటిల్లినా బీమా పరిహారాన్ని మంజూరు చేస్తారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లాలో వానాకాలం సీజ న్‌లో సాగయ్యే పంటలకు సర్వే నెంబర్లు లేదా కమతం వారీగా పంటల బీమా అమలు చేయాలని రైతులు కోరుతున్నారు.

**- పత్తాలేని పరిహారం..?**

గతంలో ఆకాల వర్షాలు, ఈదురు గాలులు, వడగండ్లతో పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10వేల చొప్పున పరిహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణ యించినప్పటికీ అది కూడా అమలుకు నోచుకోవడం లేదు. ఇటీవల కురిసిన అకాల వర్షాలు, కారణంగా కల్లాల్లో వేలాది ఎకరాల ఆరబోసిన ధాన్యం త డిసి ముద్దయింది. ఫలితంగా రైతులు తీవ్రంగా నష్ట పోయారు. పంటల బీమా అమలులో లేకపోవడంతో నష్టపరిహారం అందే పరిస్థితి లేదు. రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తానన్న ఎకరాకు రూ.10వేల నష్ట పరిహారం కూడా రెండేళ్లుగా అందడం లేదు. దీంతో రైతులు రెండు విధాలుగా నష్టపోతున్నారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

### సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

### భూపాలపల్లి పట్టణ సీఐ డి నరేష్ కుమార్

భూపాలపల్లి, నవంబర్ 04, ప్రభాతవార్త




సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల వలన జరిగే అనార్థాలపట్ల యువతలో అవగాహన కల్పించడానికి భూపాలపల్లి పోలీస్ వారి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి పట్టణ సిఐడి నరేష్ కుమార్ గారు మాట్లాడుతూ.. ప్రస్తుతం యువత బెట్టింగ్ ఆప్స్, ఆన్లైన్ పార్ట్ టైం జాబ్స్ నేరాలు, లోన్ ఆప్స్ వంటి సైబర్ నేరాలకు ఎక్కువ గురవుతున్నారని వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని, చిన్నపిల్లల అశ్లీల చిత్రాలు చూడటం, సోషల్ మీడియా ద్వారా ఇతరులకు పంచుకోవడం వంటి చర్యలు నేరమని, అటువంటి వాటి జోలికి ఎవరుకూడా వెళ్లవద్దని, వాటిపైన జాతీయ స్థాయిలో నిఘా ఉంటుందని, ఇదివరకు అలా చూసినవారిపైన భూపాలపల్లి పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు అయ్యాయని , వాటిపట్ల జాగ్రత్తగా ఉండాలని ఆయన విద్యార్థులకు సూచించారు. సోషల్ మీడియాని మంచి కోసం ఉపయోగించు కోవాలని, అనవసర పోస్టులు పెట్టడం, షేర్ చేయడం వంటివి చేయకూడదని, ఎటువంటి వివాదాలకు తావు లేకుండా వాటిని ఉపయోగించు కోవాలని తెలియజేశారు. ఎవరైనా సైబర్ నేరానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. అదేవిధంగా మత్తు పదార్థాలు , చెడు అలవాట్లకు విద్యార్థులు దూరంగా ఉండాలని, వాటికి బానిసై బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని సూచించారు. వ్యక్తి జీవితంలో ఇంటర్మీడియట్ అనే అతి ముఖ్యమైన దశ అని, శ్రద్ధ గా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ బాలు నాయక్, లెక్చరర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫీజురియంబర్స్‌మెంట్‌పై మాట తప్పిన ప్రభుత్వం

నర్సంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్‌మెంట్‌పై మాట తప్పిందని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్‌ముదిరాజ్ అన్నారు. మంగళవారం తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు కళాశాలలు చేస్తున్న బంద్ కు వరంగల్ జిల్లాలో బీసీ సంక్షేమ సంఘం మద్దతు ఉంటుందని వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా నర్సంపేటలో డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత మూడు సంవత్సరాల నుండి విద్యార్థిని విద్యార్థులకు ఫీజు రియేంబర్స్ మెంట్ స్కాలర్షిప్పులు గత నాలుగు సంవత్సరాలుగా విడుదల చేయకపోవడమే కాక గత నెలలో అసెంబ్లీ సాక్షి గా కళాశాలలకు, విద్యార్థులకు ఇచ్చిన మాట నిలుపుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయ్యిందని అన్నారు. ప్రభుత్వం నుండి ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు రాక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో విద్యార్థులు కేవలం ప్రభుత్వం ఇచ్చే ఉపకార వేతనాల పైన ఆధారపడి చదువుతున్న విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తున్నదని విమర్శించా రు. విద్యార్థుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డ్యాగల శ్రీనివాస్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లాలో ప్రైవేటు విద్యా సంస్థలు చేస్తున్న కళాశాలల బంద్ కు వరంగల్ జిల్లాలో మా సంపూర్ణ మద్దతు ఉంటుందని డ్యాగల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, జిల్లా నాయకులు బోనగాని రవీందర్ పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, మోర్తాల రాంరాజ్, కందికొండ సురేష్, బోళ్ల రవీందర్, బిక్షపతి, శేషు, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లు అమలు చేయాలంటూ వినతి

చెన్నారావుపేట, నవంబర్ 4, ప్రభాతవార్త

42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు చేయాలంటూ సాధన సమితి నాయకులు మంగళవారం తాసిల్దార్ కు వినతిపత్రం అందించారు ఈ సందర్భంగా ఫోరం బాధ్యులు మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్ల ను విద్యా ఉద్యోగ స్థానిక సంస్థల ఎన్నికలలో అమలు చేయుటకు వచ్చే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టాలన్నారు కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ రితిది రజక సంఘం నాయకులు , ఉప్పుల బిక్షపతి, మర్రి రమేష్, మంతెన బాబు, చెరిపెల్లి అఖిల్, మిట్టపల్లి రవళి, బీసీ ఎస్సీ ఎస్టీ రితిది చెన్నారావుపేట మండల కోఆర్డినేటర్ అలువాల శ్రీనివాస్, తదితరులు ల్గొన్నారు.



# బాల కార్మిక రహిత జిల్లాగా ములుగును తీర్చిదిద్దడమే మన లక్ష్యం కావాలి






జిల్లా సంక్షేమ అధికారి తుల రవి.
బాలల హక్కుల పరిరక్షణ కోసం పనిచేసే యంత్రాంగం అంతా సమన్వయంతో పనిచేయాలి.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** మంగళవారం సఖి కేంద్రంలోని సమావేశ మందిరం లో మంగళవారం ఓఎఫ్ఐ, సిఎఫ్ఐ సంస్థల ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థ నిరోధంపై సమన్వయ శాఖలతో ప్రత్యేక సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సిఎఫ్ఐ ఫీల్డ్ కోఆర్డినేటర్ బుచ్చిబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జిల్లా సంక్షేమ అధికారి తుల రవి , కార్మిక అధికారి వినోద,డిసిపిఓ ఓంకార్, ఓ ఎఫ్ ఐ సంస్థ స్టేట్ హెడ్ హరికృష్ణ ముఖ్య అతిథులుగా హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో ముందుగా సిఎఫ్ఐ సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ బుచ్చిబాబు మాట్లాడుతూ ములుగు జిల్లాలో గోదావరి పరీవాహక ప్రాంతంలో ముఖ్యంగా అధికంగా మిర్చి పండించే వెంకటాపురం, వాజేడు మండలాల్లో ఓ ఎఫ్ ఐ సంస్థ ద్వారా మిర్చి కొనుగోళ్లు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా సంస్థ ఈ ప్రాంతంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా మిర్చి పంట క్షేత్రాల్లో బాల కార్మికులను గుర్తించి 18 సం.ల లోపు బాల బాలికలు ఎలాంటి పనులు చేయకుండా వారిని తిరిగి చదువుకోవడానికి సరైన వనరులు ఏర్పాటు చేయడం జరుగుతుందని అందులో భాగంగానే చైల్డ్ లెర్నింగ్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సి ఎల్ సిల ద్వారా పనికి వెళుతూ బడి బయట ఉన్న పిల్లలకు ప్రత్యేక శిక్ష ఇచ్చి ఆ పిల్లలను వారి వయస్సుకు తగిన తరగతిలో మెయిన్ స్ట్రీం చేయడం జరుగుతున్నాయన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సంస్థ స్టేట్ హెడ్ టి. హరికృష్ణ మాట్లాడుతూ ఓ ఎఫ్ ఐ సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా ములుగు జిల్లాలోని వాజేడు, వెంకటాపురం మండలాల్లోని ఎంచుకున్న గ్రామాల్లో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కొరకు చేపడుతున్న వివిధ చర్యలను వివరించారు. అందులో భాగంగానే కమ్యూనిటీ అవగాహన కార్యక్రమాలను విరివిగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే గ్రామ స్థాయి బాలల హక్కుల పరిరక్షణ కమిటీలను బలోపేతం చేసేలా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, బాలకార్మిక వ్యవస్థ నిషేధానికి సంబంధించిన పోస్టర్లను రూపొందించి మండల స్థాయిలో ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రదర్శిస్తున్నామని తెలిపారు. క్షేత్రస్థాయిలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనలో వివిధ సమన్వయ శాఖల సిబ్బందిని మమేకం చేయడం కోసమే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. అనంతరం ఏ ఎల్ ఓ వినోద మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిషేధంలో బాల కార్మికులను రెస్క్యూ చేయడం ఎంత ముఖ్యమో అసలు ఆ పరిస్థితి తలెత్తకుండా అవగాహన కల్పించడం అంతే ముఖ్యం. ముఖ్యంగా గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులను భాగస్వామ్యులను చేసినట్లయితే ఈ బాల కార్మిక వ్యవస్థను త్వరగా నిర్మూలించడానికి అవకాశం కలుగుతుందని అన్నారు. అనంతరం డిసిపిఓ ఓంకార్ మాట్లాడుతూ జిల్లాలో మిర్చి సాగవుతున్న ప్రాంతాల్లో ఛత్తీస్ఘర్ రాష్ట్రం నుండి వస్తున్న వలస కార్మికుల్లో 14 సం. లోపు పిల్లలను చాలా వరకు తగ్గించడం జరిగిందని, 15 18 సం.ల లోపు ఉన్న బాల బాలికల శాతాన్ని తగ్గించడం కొరకు ప్రణాళికలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అనంతరం జిల్లాలో బాలకార్మి వ్యవస్థ కి సంబంధించిన సమాచారాన్ని వివరించారు. ఎక్కువగా బాలకార్మికులు ఉండగా 14 సం.ల లోపు పిల్లలను అందుకోసం ములుగు జిల్లా ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ హాజరయ్యారు. బాల్యం ఎంతో అమూల్యమైనది. తుల. రవి,జిల్లా సంక్షేమాధికారి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా సంక్షేమాధికారి తుల రవి మాట్లాడుతూ బాల్యం ఎంతో అమూల్యమైనది అని, అతి సున్నితమైన బాల్యానికి, వారి హక్కుల పరిరక్షణకు భరోసా ఇవ్వాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉన్నదని అన్నారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం అంతా అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం ఆహ్వానించ దగ్గ పరిణామం అన్నారు. గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీలు ప్రతీ నెలా సమావేశం అయ్యేలా పంచాయతీ కార్యదర్శులతో తప్పకుండా సమన్వయం చేసుకోవాలని అన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం చాలా ముఖ్యం కావున ప్రజలకు అవగాహన కల్పించేలా సోషల్ మీడియా వేదికలను వినియోగించుకోవాలని సూచించారు. బాల కార్మిక వ్యవస్థను ప్రోత్సహిస్తే కఠినచర్యలు చర్యలు తప్పవని, జిల్లాను బాలకార్మిక రహితంగా తీర్చిదిద్దడంలో ప్రతీ ఒక్కరూ వంతు పాత్ర వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు సహాయ లేబర్ కమిషనర్ వినోద, ఏటూరునాగారం పోలీసు సబ్ డివిజన్ ల పరిధిలోని పోలీసు సిబ్బంది, ఎస్సై ఇమ్మాన్యుయేల్ జిల్లా బాల పరిరక్షణ విభాగము పిఓ లు కృష్ణవేణి, హరికృష్ణ, సంజీవ, చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ నరేష్, సఖి, లావణ్య, రమాదేవి ఆయా విభాగాల క్షేత్ర స్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ తెలంగాణలో మీసేవ పాత్ర కీలకం

ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్.
నవంబర్ 4, 2011 రోజున మీసేవ వ్యవస్థ మొదలు.
మీసేవ ద్వారా ప్రభుత్వ సేవలు పౌరులకు మరింత చేరువ.
జిల్లా ప్రజలందరికీ మీసేవ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఈడిఎం దేవేందర్.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** తెలంగాణ మీసేవ అవతరణ దినోత్సవ సందర్భంగా ములుగు జిల్లా ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ సామాజి దేవేందర్ మాట్లాడుతూ 14 సంవత్సరాల నుండి మీసేవ ద్వారా దాదాపు 32 డిపార్ట్మెంట్లు నుండి 400లకు పైగా సర్వీసులను డిజిటల్ రూపంలో అందిస్తున్నామన్నారు.నూతన ఆవిష్కరణలతో ముందుకు సాగుతూ మరింత స్మార్ట్,డిజిటల్ తెలంగాణను నిర్మించడానికి మా వంతు మీసేవ తరుపున ఎల్లప్పుడూ కృషి చేస్తున్నామన్నారు.టీ యాప్ ఫోలియో, టీ వాలెట్ లాంటి మొబైల్ యాప్ ల ద్వారా మీసేవ సర్వీస్ లను ప్రజల ఇంటి వద్దకే చేర్చామన్నారు.ములుగు జిల్లాలో మొత్తం 55 మీసేవ కేంద్రాలు ఉన్నాయని, వీటి ద్వారా జిల్లాలోని 174 గ్రామాలకు అన్ని రకాల డీజిల్ సేవలను అందుతున్నాయన్నారు.ఈ మధ్యకాలంలోనే చాలా కొత్త సర్వీసులను ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. వాటిలో ముఖ్యంగా.. 1. కుల ధృవీకరణ పత్రం పునః జారీ : ఆధార్ నెంబర్ ఉంటే చాలు కేవలం 2 నిమిషాల్లో అందించబడుతుంది2. గ్యాప్ సర్టిఫికేట్ : ఇంతకుముందు మాన్యువల్ గా తాసిల్దార్ కార్యాలయంలో ఇచ్చేవారు ఇప్పుడు నేరుగా మీ సేవ కేంద్రం ద్వారా అప్లై చేసుకోవచ్చు.3. నివాసం, ఆదాయం, ఈబిసి, ఈడబ్ల్యూఎస్, జీఎపి వంటి సర్టిఫికెట్లు ఎప్పుడంటే అప్పుడు ప్రింట్ తీసుకునే అవకాశం. 4. క్రీమీ లేయర్, నాన్ క్రీమీ లేయర్ సర్టిఫికేట్లు5. మైనారిటీ సర్టిఫికేట్6. వ్యవసాయేతర మార్కెట్ విలువ సర్టిఫికేట్7. విద్యాసంస్థల కోసం లోకల్ క్యాండిడేట్ సర్టిఫికేట్8. అడవి జంతువుల దాడిలో మానవ/పశు మరణానికి పరిహారం సేవలు9. వాహన ఇన్సూరెన్స్ సర్వీసులు అందుబాటులో ఉన్నాయన్నారు.మీసేవ కేంద్ర నిర్వాహకులకు ఎప్పటికప్పుడు నూతన సర్వీసుల గురించి అవగాహన శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని,జిల్లా కలెక్టర్, మీసేవ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి మీసేవ సెంటర్లో సిటిజెన్ చార్టర్, ఫ్లెక్సీస్, నెట్వర్క్ ఫెసిలిటీ, కలర్ కోడింగ్, పరిష్కారం కాల్ సెంటర్, తహశీల్దార్, ఈ డిస్టిక్ మేనేజర్ ఫోన్ నెంబర్లు ప్రతి మీ సేవ సెంటర్లో ఉండేలాగా చూడాలని మీసేవ నిర్వాహకులను ఆదేశిస్తున్నామన్నారు.ఎప్పటికప్పుడు అన్ని మండలాలలో వరుసగా తనిఖీలు చేసి మీసేవ నిర్వాహకులు ఇలాంటి అవకతవకలు చేయకుండా చూస్తున్నామని తెలిపారు.మీ సేవ సెంటర్ కు వచ్చిన ప్రజలకు మీసేవ సర్వీసులు మాత్రమే కాకుండా మిగతా అన్ని రకాల ఆన్లైన్ సేవలను అందిస్తున్నామని తెలిపారు.

## ములుగు వార్త

# ఫోక్సో కేసులో నిందితునికి జీవిత ఖైదు

నిందితుడికి జీవిత ఖైదు తో పాటు 20 సం.లు కారాగార శిక్ష.
బాధితురాలికి 10 లక్షల పరిహారం.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** ములుగు జిల్లా కోర్టులో మంగళవారం రోజు వాజేడు కి చెందిన పోక్సో కేసులో నిందితునిపై నేరము నిరూపణ జరిగి నిందితునికి జీవిత ఖైదు,20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్షతో పాటు 9వేల రూపాయలు జరిమానా విధించడం జరిగింది అని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా బాధితురాలికి 10 లక్షల నష్ట పరిహారం అందించాలని తీర్పు వచ్చిందని తెలియచేశారు. నిందితుడు సోడి సందీప్(21) స్వస్థలం బొమ్మనపల్లి గ్రామం, వాజేడు మండలం ములుగు జిల్లా.కేసుల వివరాలు: క్రైమ్ నెంబర్.45/2022, సెక్షన్ నెంబర్ SC.No.06/2023 U/s:376,376(3) IPC, sec 5(I)(II), 5(i) r/w 6 of pocso act of వాజేడు పోలీస్ స్టేషన్. అప్పటి ఎస్సై హరీష్ ఈ కేసుకు సంబంధించి ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసుకి మొదటి దర్యాప్తు అధికారిగా అశోక్ కుమార్ ఐపీఎస్, రెండవ దర్యాప్తు అధికారిగా సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్, ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి.రామ్ సింగ్,సిడీఓ నాగరాజు కీలకంగా వ్యవహరించారు.ఈ కేసులో నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన అప్పటి దర్యాప్తు అధికారులు అశోక్ కుమార్ ఐపీఎస్, సంకీర్త్ ఐపీఎస్, కేసు ట్రయల్ ను సమర్థవంతంగా నడిపించిన పోలీస్ అధికారులను, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామ్ సింగ్, కోర్టు కానిస్టేబుల్ నాగరాజులను జిల్లా ఎస్పీ అభినందించారు.

# నేడు మల్లంపల్లి కాలువ దగ్గర జాతీయ రహదారి మూసివేత



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ములుగు నుండి వచ్చే భారీ వాహనాలు అబ్బాపూర్ మీదుగా,చిన్న వాహనాలు భూపాల్ నగర్ మీదుగా వెళ్లాలి,హనుమకొండ నుంచి వచ్చే భారీ వాహనాలు వయా పర్కాల్, చిన్న వాహనాలు శ్రీనగర్ మీదుగా రావాలని నేషనల్ హైవే ఏఈ చైతన్య తెలిపారు.మల్లంపల్లి సమీపంలోని ఎస్సారెస్పీ కాలువపై జాతీయ రహదారి వంతెన నిర్మాణం సందర్భంగా బుధవారం ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జాతీయ రహదారిని తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు వాహన దారులు సహకరించాలని ఏఈ చైతన్య మంగళవారం తెలిపారు. కెనాల్ వద్ద రోడ్డు నిర్మాణం చేపడుతున్న దృష్ట్యా వాహనాల రాకపోకలతో ఇబ్బందులు జరుగుతున్నందున ఒక్కరోజు బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ములుగు నుండి హనుమకొండ వెళ్లే వాహనాలు భారీ వాహనాలు అబ్బాపూర్ మీదుగా చిన్న వాహనాలు భూపాల్ నగర్ మీదుగా వెళ్లాలని, అదేవిధంగా హనుమకొండ నుంచి వచ్చే భారీ వాహనాలు గూడెపాడ్ వయా పరకాల మీదుగా చిన్న వాహనాలు శ్రీనగర్ భూపాల్ నగర్ మీదుగా ములుగు వెళ్లాలని ఆయన తెలిపారు. వాహనాలదారులు సహకరించాలని ఆయన కోరారు.

# మీసేవ అవతరణ దినోత్సవం సందర్భంగా స్వీట్లు పంపిణీ



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** మీసేవ 14 వ, అవతరణ దినోత్సవం సందర్భంగా లక్ష్మీదేవి పేట పాలంపేట గ్రామాల మీసేవ నిర్వాహకులు సంబరాలు చేసుకుంటూ సీట్లు పంపిణీ చేశారు మీసేవ ములుగు జిల్లా మేనేజర్ సమాజి దేవేందర్ ఆదేశానుసారం మండలంలోని లక్ష్మీదేవి పేట పాలంపేట గ్రామాల్లోని మీసేవ నిర్వాహకులు చిలుక బిక్షపతి పైండ్ల ప్రసాద్ లు మీసేవ ప్రజలకు ఎటువంటి సేవలు కల్పిస్తాయని తెలుపుతూ అవగాహన కల్పించారు వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని నవంబర్ 4 2011 రోజున మీసేవ ప్రారంభం చేసిందని తెలిపారు. దీని ద్వారా ప్రజలకు ప్రభుత్వం ద్వారా వివిధ రకాలైన సర్టిఫికెట్లు ప్రభుత్వ పథకాల వివరాలు సులువుగా తెలుసుకోవడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. మండలంలోని గ్రామాల ప్రజలు ప్రభుత్వం ద్వారా లబ్ధి చేకూర్చే అటువంటి పథకాల కోసం మీ సేవను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు చిర గణేష్, రమేష్, శంకర్, తిరుపతి, రాజు, వాగ్య, ప్రశాంత్, విజయ్, తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్ బోర్డు ఆదేశాలను పాటించాలి: డీఐఈఓ

నెక్కొండ, నవంబర్ 4, ప్రభాతవార్త



ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ బోర్డు ఆదేశాలను తప్పక పాటించాలని జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ అన్నారు. మంగళవారం వరంగల్ జిల్లాలోని పర్వతగిరి మాడల్ జూ. కళాశాల, నెక్కొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలను సందర్శించారు. ఆయా కళాశాలల్లో తనిఖీ నిర్వహించి అడ్మిషన్ల ప్రక్రియ, తరగతుల నిర్వహణ, ఆన్ జాబ్ ట్రైనింగ్, భౌతిక వసతులు, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు, అంతర్గత పరీక్షలు తదితర అంశాలను పరిశీలించారు. ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు అడ్మిషన్లకు టీ.సీ తప్పనిసరని, నియమ నిబంధనలు పాటించని కళాశాలలపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రథమ సం.లో అడ్మిషన్ పొందిన వారికి ఇంగ్లీష్ ప్రాక్టికల్ అభ్యసన తరగతులు నిర్వహించాలని సూచించారు. కళాశాలల్లో రోజువారీ హాజరు, అంతర్గత పరీక్షలు, ప్రమాణాల పెంపు తదితర అంశాలపై చర్చించారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి, మానసిక వికాసానికి కృషి చేయాలని అన్నారు. డీఐఈఓ పర్యటనలో కార్యాలయ సిబ్బంది శేఖర్, కొలంబో తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏఐటియుసి వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

**చెన్నారావుపేట, నవంబర్ 4, ప్రభాతవార్త** హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వ్యవసాయ గ్రేన్ మార్కెట్ హమాలీ సంఘం అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ అన్నారు. మంగళవారం ఏఐటి యుసి 106సం.ల వ్యవస్థాపక దినోత్సవ వేడుకల కార్యక్రమంలో వారు మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31 రోజున బొంబాయి నగరంలో ఏఐటియూసి లాలాలజపతిరాయ్ ఆధ్వర్యంలో స్థాపించారన్నారు. ఏఐటియుసి దేశంలో మొట్టమొదటి సంఘము ఏఐటియుసి ఎర్ర జెండా కార్మికులకు అండగా ఉంటుందన్నారు. పీడిత, తాడిత ప్రజల పక్షాన అండగా ఉండి అలుపెరుగని పోరాటాలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో అరిగెల రాజు, జిల్లా కార్యదర్శి అక్కపెల్లి రమేష్, కుమారస్వామి, సిహెచ్.పాణి, ఏ.వీరస్వామి, రఘు, మల్లయ్య, రమేష్, సదయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రక్షణ పై అవగాహన కార్యక్రమం

ప్రభాతవార్త ఏటూర్ నాగారం నవంబర్ 4 :



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరు నాగారంలో మహిళ రక్షణ కార్యక్రమాలపై (ఇవిటిజింగ్, అత్యాచారాలు, సైబర్ క్రైమ్, యాంటీ ర్యాగింగ్)విద్యార్థులకు అవగాహన కార్యక్రమంను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ బి. రేణుక మాట్లాడుతూ మహిళలు వివిధ సమస్యల పట్ల అప్రమత్తతతో ఉండాలని, అలాగే సైబర్ సమస్యల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని విద్యార్థులకు సూచించారు .అనంతరం షీ టీం ఏటూరు నాగారం సబ్ డివిజన్ ఇంచార్జ్ సమూలాల్ మాట్లాడుతూ విద్యార్థులకు ఇవ్టీజింగ్ సంబంధించి వివిధ విషయాల పై అవగాహన కల్పించారు. అనంతరం షీ టీం స్పెషల్ వింగ్ రిసోర్స్ పర్సన్స్ మిరాజ్ మరియు స్వాతి గారు మాట్లాడుతూ మహిళలకు పి సేఫ్ ఆప్ గురించి మరియు వారికి ఏమైనా సమస్యలు ఎదురైతే 1930, 181,100 వంటి టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్లు చేసి రక్షణ పొందవచ్చని విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు వెంకటయ్య, జ్యోతి, ఫాతిమా తదితరులు మరియు విద్యార్థులు పాల్గొన్నా.రు

# అమ్మకు అక్షర మాల శిక్షణా కార్యక్రమం.

మంగపేట నవంబర్4, ప్రభాతవార్త.



అమ్మకు అక్షరమాల ఉల్లాస్ టీచింగ్ లెర్నింగ్ షెడ్యూల్ అమ్మకు అక్షరమాల ఓరియంటేషన్ శిక్షణ న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం ఉల్లాస్ లో భాగంగా మంగపేట మండల కేంద్రంలో గల రైతు వేదిక నందు ఎంఈఓ అధ్యక్షతన అమ్మకి అక్షరమాల ఒకరోజు కార్యక్రమం లో భాగంగా మంగళ వారం ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉల్లాస్, టాస్ జిల్లా సమన్వయకర్త పీర్ల కృష్ణ బాబు మాట్లాడుతూ అమ్మకు అక్షరమాలనే కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అనివార్య కారణాలవల్ల చదువుకు దూరమైనటువంటి పెద్ద వారిని మహిళలను మరల చదువైపు ప్రోత్సహించడం అని దీని ద్వారా వయోజనులకు వృద్ధులోకి తీయగలడం జరుగుతుందని తెలియజేశారు ఎంఈఓ మేనక మాట్లాడుతూ అతివల్లో అక్షర జ్యోతులు వెలిగించాలని ప్రభుత్వం సంకల్పించింది నిరీక్ష రాసేత నిర్మూలన అర్ధాంతరంగా చదువు మానేసిన వారికి విద్యనందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్యచరణ చేశాయని తెలియజేశారు అదేవిధంగా ఏపీఎం మాట్లాడుతూ మంగపేట మండలంలో సంపూర్ణ అక్షరాస్యత ఆశయంగా ప్రత్యేక కార్యచరణతో మండల నిరీక్ష రాశులు గుర్తింపును చేపట్టారు ఈ ప్రక్రియను మండల విద్యాశాఖ తో పాటు గ్రామీణ అభివృద్ధి శాఖలకు సహకారంతో ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ పొడెం మేనక ఏపీఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఏటూర్‌నాగారం వార్త

## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలు ప్రారంభం

ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్సై చల్ల రాజు



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా ముందుండాలని వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు అన్నారు మంగళవారం పాలంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభించారు ముఖ్యఅతిథిగా ఎస్సై రాజు పాల్గొని మాట్లాడారు. క్రీడలు శారీరిక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని పేర్కొన్నారు. క్రీడా స్ఫూర్తి ద్వారా క్రమశిక్షణ ఐకమత్యంతో పాటు మంచి ప్రవర్తన ఏర్పడుతుందని తెలిపారు విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తాము ఎంచుకున్న క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, గ్రామాలకు, మంచి పేరు తేవాలని ఎస్సై విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గ్రామ యువకులు పాల్గొన్నారు

## వరి రకం పై విత్తన క్షేత్ర దినోత్సవం

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :



డబ్ల్యూ జి ఎల్ 962 వరి రకం పై క్షేత్ర దినోత్సవం ఏర్పాటు చేశామని ములుగు జిల్లా వ్యవసాయ నోడల్ అధికారి వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ బొంత విద్యాధర్ తెలిపారు. మంగళవారం పాలంపేట, లక్ష్మీదేవి పేట గ్రామాలలో క్షేత్ర దినోత్సవం ఏర్పాటు చేసి రైతులకు తగు సూచనలు చేశారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి రెవిన్యూ గ్రామంలో ముగ్గురు రైతులకు పరిశోధన కేంద్రంలో అభివృద్ధి చేసిన వరి విత్తనాలు క్యూ ఎస్ వి విత్తనాలను అందించడం జరుగుతుందని అన్నారు సరఫరా చేసిన వరి విత్తనాలను బహిరంగ మార్కెట్లో అమ్ముకోకుండా అదే గ్రామంలో రైతులకు విత్తనంగా వాడుకోవడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శైలజ, క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులు, సునీల్, దయానా, రైతులు మొగిలి, సత్యం, సారంగం, బిక్షపతి, ఓదెలు, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు

# హలో మాల చలో ఢిల్లీ పనికల శ్రీనివాస్

**నవంబర్ 4, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :** హనుమకొండ లో హలో మాల చలో ఢిల్లీ అంటూ హనుమకొండ పశ్చిమ నియోజకవర్గం ఇన్చార్జ్ పనికిల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం జాతీయ మాల మహా నాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నవంబర్ 25, 26, 2025 న జరిగే రాజ్యాంగ హక్కుల రక్షణకై హనుమకొండ ప్రెస్ క్లబ్ లో కరపత్ర ఆవిష్కరణ హనుమకొండ పశ్చిమ కానిస్టెన్సీ ఇంచార్జ్ పనికల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈనెల నవంబర్ 25, 26 తేదీల్లో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద రాజ్యాంగ హక్కుల రక్షణ సాధన సభ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ ప్రెస్ మీట్ కార్య క్రమంలో ముఖ్య అతిథులుగా హనుమకొండ కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ వెన్న రాజు, హనుమకొండ ప్రధాన కార్యదర్శి పడగల నరసయ్య, ఉపాధ్య క్షులు శ్రీ మల్లం రాజ్ కుమార్, వరంగల్ జిల్లా అధ్యక్షులు బొల్లం రామ్ కుమార్, ప్రధాన కార్యదర్శి గొర్రె రమేష్, యువజన అధ్యక్షులు జరిగే అనిల్, వరంగల్ యోజన భాగం అధ్యక్షులు పురిసిల్ల ఉదయ్, ఐలోని మండల అధ్యక్షులు అంకుష్ రవికుమార్,, జిల్లా నాయకులు సంపతి,, రఘు, నమల, అనిత మహిళ నాయకురాలు, శ్రవణ్. నరేష్, కుమార్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ రిజర్వేషన్ 15 శాతం నుంచి 20 శాతం పెంచాలని జాతీయ మాల మహానాడు హనుమకొండ జిల్లా పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి మల్లికార్జున శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ప్రధానంగా ఈ క్రింది డిమాండ్లపై చలో ఢిల్లీ కార్యక్రమాన్ని పెట్టామని తెలియజేశారు. 1) పార్లమెంటుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలి. 2) కౌన్సిల్ పై డాక్టర్ అంబేద్కర్ గారి చాయ చిత్ర పటం ముద్రించాలి. 3) మాలలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. 4) ఎస్సీ వర్గీకరణ జీవో నెంబర్ 99 రాజ్యాంగ వ్యతిరేకంగా ఉన్న దాన్ని పునః పరిశీలించాలి. 5) ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ ను అమలు చేయాలి. 6) ఎస్సి రిజిస్ట్రేషన్ ను 15 శాతం నుండి 20 శాతం పెంచాలి అని జాతీయ మాల మహానాడు డిమాండ్ చేస్తుంది అని అన్నారు.



## పి,డి,యస్ రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయండి.

*నవంబర్ 4, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*




10,11,12 తేదీల్లో జరిగే శిదీలీగే రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయాలని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో మహాసభ లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శిదీలీగే రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు, ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే మాట్లాడుతూ చారిత్రాత్మక పోరాట వారసత్వం ఉన్న శిదీలీగే రాష్ట్ర మహాసభలు ఉద్యమాల కేంద్రం వరంగల్ జిల్లాలో నిర్వహించడం అభినందనీయమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల విద్య పేదలకు మరింత దూరం అవుతుందన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడిచినా నేటికీ విద్యా వైద్యం ఉపాధి అవకాశాలు పేద బడుగు బలహీన వర్గాలకు అందకుండా ప్రభుత్వాలు తమ విధానాలను రూపొందించుకుంటున్నాయన్నారు. పాలకులు కార్పొరేట్, పెట్టుబడేదారులకు ఊడిగం చేసేందుకే ప్రభుత్వాలను నడుపుతున్నాయన్నారు.. జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర ప్రసాద్ శ్రీపాద శ్రీహరి రంగవల్లి కోలాశంకర్ చేరాలు లాంటి ఎందరో విద్యార్థి అమరవీరుల త్యాగంతో పురుడోసుకున్న పిడిఎస్యు సంస్థ విద్యార్థుల ఉద్యమాన్నీ తీవ్రతరం చేయాలని ఆకాంక్షి ంచారు. మహాసభల ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి మైసా శ్రీనివాస్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. కనీసం పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ కూడా విద్యార్థులకు ఇవ్వకుండా మొండిగా వ్యవహరిస్తుందన్నారు. దీంతో విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. పాలకులు మారిన వారి విధానాలు మారకపోవడం వల్ల విద్యారంగ సమస్యలు పరిష్కారం కావడంలేదని అన్నారు. విద్యార్థులు సమస్యల పరిష్కారం కోసం సమరశీల ఐక్య ఉద్యమాలు చేయాలన్నారు. డిసెంబర్ 10,11 ,12 తేదీల్లో వరంగల్ లో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమం లో పిడిఎస్యు జాతీయ నాయకులు పి. మహేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బోనగిరి మధు, డాక్టర్ రాజేష్, పి డి ఎస్ యు వరంగల్ జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్, ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్, పి డి ఎస్ యు రాజేందర్, బాలరాజు, బండి కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.




## వైష్ణవ, శైవ ఆలయాల్లో కార్తీక దీపారాధనోత్సవాలు

కనువిందు చేయనున్న జ్వాలా తోరణాలు

*(పరకాల ప్రభాత వార్త)పరకాల*

డివిజన్ వ్యాప్తంగా బుధవారం కార్తీక పౌర్ణమి వేడుకలను జరుపుకునేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. కార్తీక పౌర్ణమి రోజు దీపం వెలిగిస్తే తెలిసి తెలియక చేసిన పాపాలు హరించిపోతాయని ప్రతీతి. ఇందుకోసం పత్తి (దూది)తో వత్తులను సిద్ధం చేసుకొని మహిళలు ప్రమిదలలో ఆవు నెయ్యి కానీ నూనె కాని వేసి ఆలయాల్లో దీపాలను వెలిగిస్తారు. మరికొందరు ఉసిరికాయల మీద దీపాలను వెలిగిస్తారు. కార్తీక పౌర్ణమి రోజురాత్రి పలు నివాసాల నోములు, వ్రతాల ను నిర్వహించనున్నారు. స్థానిక భవాని కుంకుమేశ్వర స్వామి దేవాలయం, శివాలయం భక్తాంజనేయ స్వామిఆలయం, దక్షి ణముఖ ఆంజనేయస్వామి ఆలయంలో కార్తీక మాస పూజలతో పాటు దీపారాధన ఉత్స వాలు కొనసాగుతుండగా ఆలయ నిర్వాహకులు సామూహిక సత్యనారాయణ వ్రతాలు చేసేందుకు ఏర్పాట్లు చేపట్టారు. కుంకుమేశ్వస్వామి ఆలయంలో ఏటా జ్వాలాతోరణం చేపడుతుంటారు.

## నవంబర్ 23న మోషన్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్

.ప్రతిభ కనబర్చిన 10 మంది విద్యార్థులకు ఉచిత విద్య.

*ప్రభాతవార్త సుబేదారి :*




సోమవారం రోజు హన్మకొండ నయీమ్ నగర్ మోషన్ ఐఐటీ, నీట్ జూనియర్ కాలేజీలో ఈ నేల 23న జరిగే మోషన్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్ పోస్టర్ ను కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వేణు గోపాల్ గౌడ్ మాట్లాడుతూ ఐఐటి, నీట్ కోచింగ్ కు దేశంలోనే అగ్రగామి విద్య సంస్థ అయిన రాజస్థాన్ కోటా మోషన్ ఐఐటీ, నీట్ కాలేజీ ఈ నేల 23న దేశవ్యాప్తంగా మోషన్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్ నిర్వహించడం జరుగుతుందని, ఈ టాలెంట్ టెస్ట్ ఈ సంవత్సరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు అందరూ అర్హులని అన్నారు. దేశవ్యాప్తంగా మోషన్ టాలెంట్ సెర్చ్ టెస్ట్ వ్రాసే విద్యార్థులలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన 500 మంది విద్యార్థులకు ఉచిత విద్య, రూ. 2.50 కోట్ల ప్రైజ్ మనీ ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే మోషన్ ఐఐటీ, నీట్ వరంగల్ సెంటర్ నుండి కూడా మోషన్ టాలెంట్ టెస్ట్ లో మొదటి 10 ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు మొదటి ర్యాంక్ విద్యార్థికి ల్యాబ్ టాప్ రెండవ ర్యాంక్ సాధియించిన విద్యార్థి కి టాబ్ ఇవ్వనున్నట్లు తెలియజేశారు. కావున ఈ మంచి అవకాశాన్ని ఈ సంవత్స రము 10వ తరగతి చదువుతున్న స్టేట్, సిబిఎస్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో మోషన్ కాలేజీ బ్రాంచ్ హెడ్ ముత్యాల సురేష్, ఏజీఎం శనిగరపు సుమన్, ఏవో తాళ్లపెల్లి రమేష్, పాక నాగరాజు, రచ్చ కుమార్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు సురేందర్, తాళ్లపెల్లి వెంకట్, రావుల రవీందర్, ఒంటెరు మనోహర్, బోడ సంతోష్, జి. అనిల్, రంజిత్, కాలేజీ సిబ్బంది లక్ష్మణ్, మోనిక, ఉమ తదితరులు పాల్గొన్నారు

## వర్షాల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సీఐ క్రాంతికుమార్

*పరకాల నవంబర్ 4 (ప్రభాత వార్త)*




విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉండడం పట్ల పరకాల ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రయాణ సమయంలో జాగ్రత్త వహించాలని పరకాల సిఐ క్రాంతికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వాహనదారులు, రైతులు, ప్రయాణికులు నిరక్ష ్యంగా వ్యవహరి ంచరాదని అన్నారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, ముట్టుకోకుండా, అలాగే చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో చిన్నపిల్లలు, వృద్ధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రయాణ సమయంలో రోడ్లు, వంతెనలు తెగిపోయిన రాకపోకలకు ఆటంకాలు ఎదురైతే పోలీస్ అధికారులకు తెలపాలని కోరారు. చెరువులు, వాగులు, కుంటలు, నీటితో నిండి ఉప్పొంగి ప్రమాద స్థాయిలో ప్రవహించినప్పుడు వాటిని దాటే సాహసం చేయరాదన్నారు. పాత పాడుబడ్డ ఇళ్లలో నివసించరాదని, బావుల వద్ద జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో ప్రజలు 100 కాల్ చేస్తే ప్రత్యేక సేవలు అందించేందుకు పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉంటారని తెలిపారు.

## పంటల నష్టం వివరాలను నమోదు చేసి దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలి

.. హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

*ధర్మసాగర్ నవంబర్ 4 ప్రభాతవార్త*



):భారీ వర్షాలతో దెబ్బతిన్న వరి పత్తి మొక్కజొన్న ఇతర పంటలకు పరిహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించే వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు త్వరగా నమోదు చేసి నివేదికను అందజేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం దేవునూరు ముప్పారం గ్రామాలలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలు రోడ్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పంచాయతీరాజ్ శాఖ అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. ధర్మసాగర్ దేవునూరు ప్రధాన రహదారితో పాటు అంతర్గత రోడ్లు వంతెన వరి పంటలు దెబ్బతినగా కలెక్టర్ నడుచుకుంటూ వెళ్లి అధికారులు స్థానికులతో కలిసి పరిశీలించారు. రిజర్వాయర్ కు ఎంత ఇన్ ఫ్లో వస్తుందని రిజర్వాయర్ కెపాసిటీ అవుట్ ఫ్లో గురించి నీటిపారుదల శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గత నెల 29వ తేదీన రిజర్వాయర్ లో ఉన్న నీటి సామర్థం ఇతర వివరాలను కలెక్టర్ కు అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈఈ ఆత్మారామ్ డిఈ శ్రీనివాసరావు ఇరిగేషన్ ఈఈ మంగిలాల్ ధర్మసాగర్ తహసీల్దార్ సదానందం ఎంపీడీవో అనిల్ కుమార్ ఏవో రాజేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలపై ఏడిఏకు వినతి పత్రం

*పరకాల నవంబర్ 4 (ప్రభాత వార్త)*

జిల్లాలో రైతులు నకిలీ విత్తనాలకు బలికాకుండా జాగ్రత్తగా ఉండాలని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు పిలుపునిచ్చారు. ఈ మేరకు పరకాల వ్యవసాయ అభివృద్ధి అధికారి (ఏడీఏ) కార్యాలయంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల కొన్ని పేరు లేని కంపెనీలకు చెందిన దళారీలు గ్రామాలకు చేరుకుని అధిక దిగుబడులు వస్తాయని చెబుతూ రైతులను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీలకు ప్రభుత్వ అనుమతి, రిజిస్ట్రేషన్ లేకుండానే రైతులకు విత్తనాలు విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఇలాంటి విత్తనాలు వాడితే రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలు చవిచూడవలసి వస్తుందన్నారు. రైతులు ప్రభుత్వ గుర్తింపు ఉన్న కంపెనీల విత్తనాలు మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. అవసరమైతే ముందస్తు ఒప్పందాల ద్వారా పంట సాగు చేయాలని కిషన్ రావు సూచించారు. తుఫాను కారణంగా ఇప్పటికే పంటలు నష్టపోయిన రైతులు మళ్లీ మొక్కజొన్న పంట సాగు చేసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో, నకిలీ విత్తనాలు అందితే పరిస్థితి మరింత దయనీయమవుతుందని ఆయన హెచ్చరించారు. జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రతి మండలంలో అవగాహన సదస్సులు నిర్వహించి రైతులకు పూర్తి సమాచారం అందించాలని సమితి అధికారులు ఏడీఏను కోరారు. ఇక ఈ కార్యక్రమంలో నాగూర్ల రాజీవ్, మోడే మోహన్ రావు, బాసిడి బాపూరావు, జుంక జువ్వ రవి ,రైతు రక్షణ సమితి సంఘం రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు


*హసన్ పర్తి, నవంబర్ 4, ప్రభాత వార్త*

.హసన్ పర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుక లు ఘనంగా మంగళవారం నిర్వహించుకున్నారు కళాశాల ప్రిన్సిపల్ సునీత దేవి ఆధ్వర్యంలో నిర్వహించుకున్న ఈ వేడుకల్లో డి ఐ ఈ ఓ ఇంచార్జ్, ఆర్జెడి మల్టీ జోన్ గోపాల్, కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ చకిలం. రాజేశ్వర్ రావు జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కళాశాల భోదన, భోదనేతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ,ముఖ్య అతిధులు మాట్లాడుతూ రాబోయే వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకొని మంచి మార్కులు సాధించుటకు గాను సలహాలు, సూచనలు అందించారు. విద్యార్థుల్లో ప్రతిభకు కొదవలేదని, ప్రిన్సిపల్ ,అధ్యాపక బృందం ప్రోత్సాహంతో అందరూ రాణించాలని మంచి ర్యాంకులు సాధించి రాష్ట్రంలో మరో మారు స్టేట్ ర్యాంకు సాధించాలని, హసన్ పర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలను తలమాణికంగా చేయాలని చెప్పడం జరిగింది. అనంతరం విద్యార్థిని, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఉర్రూతలూగించాయి.

## ఎల్లాపూర్ పాఠశాలలో పుస్తకాల పంపిణీ

*హసన్ పర్తి, నవంబర్ 4, ప్రభాతవార్త*

.:గ్రేటర్ వరంగల్ మున్సి పల్ కార్పొరేషన్ 65 డివిజన్ ఎల్లాపూర్ గ్రామం ఓపెన్ టెన్త్, ఇంటర్ తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ అక్రిడిటెడ్ ఇనిస్టూట్ కో ఆర్డినేటర్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల ఎల్లాపూర్ ప్రధానోపాధ్యులు పుల్ల. సంపత్ ఆధ్వర్యంలో నమో దైన 30మంది ఓపెన్ టెన్త్ , ఇంటర్ 20252026 సంవత్స రం పరీక్షలు వ్రాయబోవు అభ్యర్థులకు మంగళవారం సంపత్ ఆదేశాల మేరకు ఇన్చార్జి హెచ్ మ్ సాల్మన్ రెడ్డి ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ చేపట్టారు. . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులు బాగా చదివి ఉత్తీర్ణులు కావాలనిఆకాక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెచ్ మ్ సాల్మన్ రెడ్డి, అసిస్టెంట్ కో ఆర్డినేటర్ పి. శ్రీనివాస్, ఉపాధ్యాయులు జివి ప్రసాద్, ముంతాజు అలి, రజితా దేవి, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.



# బీసీలకు 42శాతం రిజర్వేషన్ల తక్షణమే కల్పించాలి

## బిసిల రిజర్వేషన్ల సాధన సమితి ఆధ్వర్యంలో కలెక్టర్లకు వినతిపత్రం

వరంగల్ సిటీ నవంబర్ 4 ప్రభాతవార్త



బీసీలకు 42శాతం రిజర్వేషన్ల సాధన సమితి సభ్యులు జస్టిస్ ఈశ్వరయ్య గౌడ్, డాక్టర్ విశారదన్ మహరాజ్ రిటైర్డ్ ఐఎఎస్ టి చిరంజీవులు, బాల్రాజ్ గౌడ్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్లకు విజ్ఞాపన పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బిసి ఎస్సీ ఎస్టీ జాక్ ఇంటలేక్చువల్ ఫోరం బిసి జాక్ సభ్యులు మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ బిల్లుని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రాజకీయ పార్టీలు వారి ఎంపీలతో పార్లమెంటులో బిల్లును పెట్టే విధంగా పోరాటం చేయాలని డిమాండ్ చేశారు. ఈ బిల్లును 9 వ షెడ్యూల్ లో చేర్చి చట్టబద్ధత కల్పించాలని కోరారు. అన్ని పార్టీల ఎమ్మెల్యేలు ఎంపీలు వివిధ కార్పొరేషన్ చైర్మన్లు ఒకే తాటిపైకి వచ్చి బీసీల భవిష్యత్తు తరాల పిల్లల విద్య ఉద్యోగంలో అవకాశం కల్పించేలా కృషి చేయాలన్నారు. స్థానిక సంస్థలలో కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీతో బీసీల ఓట్లతో గెలిచి ప్రస్తుతం బీసీలను మోసం చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షం మీటింగ్ పెట్టి అందరిని ఢిల్లీకి తీసుకువెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని అన్నారు. 42!! బీసీ రిజర్వేషన్ చట్టం చేసి తొమ్మిదో షెడ్యూల్లో చేర్పించి బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్, బిసి జాక్ కన్వీనర్ తిరునహరి శేషు, బిసి ఇంటలెక్చువల్ ఫోరం ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ కే.వీరస్వామి, రిటైర్డ్ ప్రొఫెసర్ సారంగపాణి, భారత సమాఖ్య మహిళా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీమతి సదా లక్ష్మీ ౖ, ఇంటలేక్చువల్ ఫోరం దేవిక తెలంగాణ రాష్ట్ర మేదరి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గైనీ రవీందర్, బిసి ఎస్సీ ఎస్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ మేకల సుమన్, కోఆర్డినేటర్ పొదిల సాయిబాబా, రిటైర్డ్ ప్రిన్సిపాల్ బుర్ర దామోదర్ గౌడ్, బిసి ఎస్సీ ఎస్టీ జాక్ ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు, ధర్మసాగర్ కోల రమేష్ గూగులోత్ రాజన్న నాయక్, ఏసబోయిన శ్రీనివాస్ సిపిఐ నాయకులు, ఇంటలెక్చువల్ ఫోరం నాయకులు కళ్యాణ్, జాక్ సభ్యులు నాగరాజు బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ నాయకులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## పోతన నగర్, భద్రకాళి చెరువు కట్టను పరిశీలించిన మేయర్

వరంగల్ సిటీ నవంబర్ 4 ప్రభాతవార్త



గత కొన్నిరోజులుగా కురిసిన వర్షాలతో దెబ్బతిన్న పోతన నగర్, భద్రకాళి చెరువు కట్టను నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి నగర కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. వరద ప్రభావిత ఈ సందర్భంగా బాధితులను పరామర్శించి, స్థానికంగా ఉన్న నాలా స్థితిగతులు భద్రకాళి చెరువు కట్ట పరిస్థితిని పరిశీలించారు. గతంలో చెరువు కట్ట తెగిన దృష్ట్యా, అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ శాఖ బల్దియా అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ లోతట్టు ప్రాంతాల బాధితులతో భరోసా కల్పిస్తూ వరద రాకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో 11వ డివిజన్ పోతన నగర్ ప్రాంతంలో నాలా భౌతిక స్థితిగతులను పరిశీలించి, వరద నీరు నిలువ ఉండకుండా ఎప్పటికపుడు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి ౖ సురేందర్ సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఈఈ రవికుమార్ సానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కెవికె లో ఉచిత చేప పిల్లల పంపిణీ

## ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్ బిందు మాధవి

వరంగల్ సిటి నవంబర్4 ప్రభాతవార్త



పి. వి.నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో గల కృషి విజ్ఞాన కేంద్రం మామునూర్ లో భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి ఆర్థిక సహకారంతో షెడ్యూల్ కులాల,షెడ్యూల్ తెగలకు చెందిన మత్స్య రైతులకు ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా మత్స్య రైతులను ఉద్దేశించి కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్ బిందు మాధవి మాట్లాడుతూ చేపల పెంపకం అనునది వ్యవసాయం రంగంతో పాటు వేగంగా అభివృద్ధి చెందుతుందని,రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా మంచినీటి ఆధారిత చేపల పెంపకం కు అత్యంత ఆదరణ ఉంటుందని తెలిపారు.చేపల పెంపకం పెంచే క్రమంలో సమస్యలైన మేత,నీటి, ఆహార యాజమాన్య పద్ధతిలో ఎటువంటి సమస్యలు ఉన్న కృషి విజ్ఞాన కేంద్రాన్ని సంప్రదించి సమస్యలు నివృత్తి చేసుకోవాల్సిందిగా రైతులకు వివరించారు.డాక్టర్.జి. గణేష్, మత్స్య శాస్త్రవేత్త చేప పిల్లలను చెరువులో ఏ విధంగా విడుదల చేసి,ఎలాంటి జాగ్రత్తలను తీసుకోవాలి అనే విషయాలను రైతులకు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్లు.జి.గణేష్,ఎ. రాజు,జె.సాయి కిరణ్ రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్న ప్రభుత్వం

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 4 ప్రభాతవార్త :

పెండింగ్‌లో ఉన్న 8300 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి అన్నారు. మంగళవారం కేయూ క్యాంపస్‌లోని విఆర్ఎస్ హాస్టల్ ముందు స్కాలర్స్ నేతలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న ఫీజుబకాయిలను ఇప్పటివరకు విడుదల చేయకుండా మాటలతో పబ్బం గడుపుతుందని, ఫీజులు విడుదల కాకపోవడంతో ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని,గతంలో ప్రైవేటు యజమాన్యాలు ఫీజుల విడుదల చేయాలని ఆందోళన చేసిన నేపథ్యంలో రెండు విడతలుగా 1200కోట్ల రూపాయలు విడుదల చేస్తామని చెప్పిన ప్రభుత్వం, విడుదల చేయకుండా మాట మార్చిందని విమర్శించారు. గతంలో ఇచ్చిన హామీని నెరవేర్చలేకుండా ప్రభుత్వం దాటవేసిందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వానికి విద్యార్థుల సంక్షేమ పట్ల చిత్తశుద్ధి లేదని, అందుకనే ఫీజు విడుదలలో జాప్యం చేస్తుందని అన్నారు, ఫీజులు విడుదల చేయాలని కోరితే విజిలెన్స్ దాడులకు ఆదేశాలు ఇవ్వడం సిగ్గుమాలిన దుశ్చర్య అన్నారు. ఫీజులు విడుదల చేయమంటే కక్ష సాధింపు చర్యలు పాల్పడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. పెండింగ్‌లో ఉన్న రియంబర్స్మెంట్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కయూ స్కాలర్స్‌నేతలు తిరుపతి, ప్రసాద్, సుమన్, సూర్య కిరణ్ పాల్గొన్నారు.

# నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు

## కజాంపురం దామోదర్ ( మోటివేషనల్ స్పీకర్, సైకాలజిస్ట్).

గీసుకొండ నవంబర్ 4 ప్రభాతవార్త.



ఈరోజు "సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హనుమకొండ " వారి ఆధ్వర్యంలో ఖిగీసుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలఖి లో ఏర్పాటుచేసిన ఖిసామాజిక, సంస్కార, విద్యా వికాసప్రేరణఖి కార్యక్రమములో " కజాంపురం దామోదర్" ముఖ్య వక్కగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు." విద్యార్థుల యొక్క అభివృద్ధిని ఆటంకపరిచే తప్పుడు అలవాట్లను మానేయండి." విద్యార్థులు చెడు అలవాట్లను మానేస్తేనే వారు ఏర్పరచుకున్న "లక్ష్యాన్ని " సాధించగలుగుతారు అని సామాజిక సంస్కార విద్యా వికాస ప్రేరణ కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థుల దైనందిన కార్యక్రమాల్లో అభివృద్ధికి ఉపయోగపడే మంచి అలవాట్లను పెంచుకోవాలని, తమను తాము తెలుసుకోవడం, చక్కటి కమ్యూనికేషన్, సృజనాత్మక ఆలోచనలు, వైయుక్తిక సంబంధాలు, సహానుభూతి మొదలైన జీవన నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. కౌమార దశలో తమ శక్తి యుక్తులను సరైన మార్గానికి మళ్ళించి గమ్యం చేరే మార్గాన్ని సుగమము చేసుకోవాలని అన్నారు. తాత్కాలిక సంతోషాల కోసం తమ ఉజ్వల భవిష్యత్తును నాశనము చేసుకోవద్దని అన్నారు. విద్యార్థి దశ నుండే నీతి,నిజాయితీ, సమయపాలన,కష్టపడే స్వభావమే విద్యార్థులను వ్యక్తిగతంగా,వ్యవస్థా పరంగా అభివృద్ధి చేస్తుందని అన్నారు. " ఈ సామాజిక సంస్కార విద్యా వికాస ప్రేరణ" కార్యక్రమములో ముఖ్య అతిథిగా పాల్గొన్న( రిటైర్డ్ డి.ఎస్.పి ) దామెర నర్సయ్య మాట్లాడుతూ పేదరికం నుంచి, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన పిల్లలంతా ఉన్నతమైన ఆలోచనలు చేస్తూ ఉన్నత స్థితికి చేరుకోవాలని అన్నారు. అప్పుడే గంగాదేవి పల్లె ఏ విధంగా అయితే దేశవ్యాప్తంగా పేరెళ్ళిందో మీరు కూడా అలాగే మీ ప్రాంతానికి పేరు తేగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మరొక వక్త ఖిజీడి కంటి శ్రీనివాసమూర్తి ఖిసరస్వతీ శ్లోకంతో మొదలుపెట్టి తల్లిదండ్రులు, గురువులు, పెద్దలపట్ల పూజ భావం కలిగి ఉండాలని అన్నారు. తొలుత సంస్థ ను పరిచయం చేస్తూఖి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ఖి కార్యదర్శి" తేరాల యుగంధర్" మాట్లాడుతూ ఈ సంస్థ చేపట్టే సామాజిక, సంస్కార అభివృద్ధి కార్యక్రమాలు, విద్యార్థుల యొక్క సంస్కార వికాస అభివృద్ధికి తోడ్పడతాయి అన్నారు. ఈ సంస్థ విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేసే దిశలో విశేష కృషి చేస్తుందని అన్నారు. ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపల్ శోభా దేవి అధ్యక్షత వహించగా, కళాశాల అధ్యాపకులు, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.

# మార్కెట్ అధికారుల నిరక్ష్యం

## నష్టపోతున్న రైతులు

## అకాల వర్షానికి తడిసి ముద్దైన పత్తి బస్తాలు

## చోద్యం చూస్తున్న గ్రేన్ మార్కెట్ అధికారులు

వరంగల్ సిటీ అక్టోబర్ 4 ప్రభాతవార్త



వరంగల్ గ్రేన్ మార్కెట్ అధికారుల ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో పత్తి రైతుల జీవితాలు ఆగం అవుతున్నాయి. గత వారంరోజులుగా కురుస్తున్న వర్షాలతో గ్రేన్ మార్కెట్ విక్రయానికి పత్తి బస్తాలు తెచ్చిన రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారుతోంది. మంగళవారం ఉదయం కురిసిన వర్షానికి మార్కెట్ లో పత్తి బస్తాలు తడిసి ముద్ద అయ్యాయి. నాలుగు రోజుల క్రితమే వాతావరణ శాఖ వరుణుడు మళ్లీ విరజిమ్మనున్నట్లు హెచ్చరించినా, ఏనుమాముల మార్కెట్ యార్డు అధికారులు రైతులకు తాటిపత్రిల్లు సమయానికి ఇవ్వకపోవడంతో పత్తి బస్తాలు వర్షానికి తడిసి పోతున్నాయి. రైతులు తమ పత్తిని మార్కెట్‌కి తెచ్చినా, వర్షం కారణంగా బస్తాలు నీటిలో తడిసి పోవడంతో కష్టాల ఊభిలో కూరుకు పోతున్నారు. మార్కెట్ అధికారులు పరిస్థితిని గమనించి ముందుగానే సరిపడ తాటిపత్రిల్లు ఏర్పాటు చేసి ఉంటే ఈ నష్టం తప్పేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే చర్యలు తీసుకుని తాటిపత్రిల్లు పంపిణీ చేసి రైతులకు చేయూతను అందించాలని కనీస భాద్యతను వహించాలని కోరుతున్నారు.

# పత్తి కొనుగోలుపై జిన్నింగ్ మిల్లుల యాజమాన్యంతో సమీక్ష

**- పత్తి రైతులకు ఇబ్బంది కలగవద్దు**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

పత్తి విక్రయించడానికి వచ్చే రైతులను జీన్నింగ్ మిల్లుల యాజమాన్యం, సీసీఐ అధికారులు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయవద్దని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. పత్తికొనుగోలుపైన వ్యవసాయ మార్కెటింగ్, జిన్నింగ్ మిల్లుల యాజమాన్యంతో కలెక్టరెట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీవర్షాల



నేపథ్యంలో రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, నాణ్యత పేరిట తిరస్కరించకుండా కొనుగోలు చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు కలగకుండా తేమశాతం వంటి కారణాలతో వారిపత్తిని కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురి కాకుండా తగువిధంగా చర్యలు తీసుకోవాలని జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాన్ని, మార్కెటింగ్, వ్యవసాయశాఖ, సిసిఐ అధికారులకు తెలిపారు. వ్యవసాయశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బెన్షలోమ్, డీసీపీ రాజమహేంద్రనాయక్, జిల్లా మార్కెటింగ్ అధికారి నరేంద్ర, జిల్లా వ్యవసాయశాఖ అధికారి అంబికా సోని, జిల్లా ఫైర్ అధికారి, విద్యుత్‌శాఖ అధికారి, సిసిఐ అధికారి, మార్కెట్ కమిటీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



## చీటకోడూరు వంతెన సందర్శించిన డీసీపీ

**జనగామ టౌన్, నవంబరు 4 ప్రభాతవార్త :**



భారీ వర్షాల నేపథ్యంలో జనగామ జిల్లాలోని చీటకోడూరు వంతెన కూలిపోయింది. ఈసందర్భంగా డీసీపీ బి.రాజమహేంద్రనాయక్ సీఐ సత్యనారాయణరెడ్డితో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా అధికారులు జరిగిన నష్టాన్ని అంచనా వేశారు. అదేవిధంగా ప్రజల భద్రత కోసం అవసరమైన తగు జాగ్రత్త చర్యలు తీసుకుంటు రవాణా సదుపాయాలను పునరుద్దరించేందుకు చర్యలు చేపడుతున్నారు.

## ఉపాధ్యాయ వృత్తిలో లభించే సంతృప్తి వెలకట్టలేము

**రఘునాథపల్లి, నవంబరు 4 ప్రభాతవార్త :**

ప్రయోజకుడైన శిష్యుడు తారసపడి నమస్కారం చేసి పలుకరించినపుడు పొందే అనుభూతి అనిర్వచనీయం కనుక ఉపాధ్యాయ వృత్తిలో లభించే సంతృప్తి వెలకట్టలేమని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. 39 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగిన డాక్టర్ పారుపల్లి రవీందర్ మండలంలోని కుర్చపల్లి ప్రభుత్వ పాఠశాల స్కూల్ అసిస్టెంట్‌గా పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి జి.చంద్రబాను అధ్యక్షత వహించగా శ్రీపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రవీందర్ సేవలు చిరస్మరణీయమైనవని, సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు టెట్ సమస్యపై వివరణతో కంగారు పడాల్సిన అవసరంలేదని, దీనికోసం ఉపాధ్యాయ సంఘం కృషి చేస్తుందని, ఎమ్మెల్సీగా శక్తి మేరకు కృషి చేసి టెట్ సమస్యను పరిష్కరిస్తానని ఉపాధ్యాయలకు హామీ ఇచ్చారు. ప్రొఫెసర్ బట్టు రమేష్ మాట్లాడుతూ సమాజం మార్పుకోసం పనిచేసేది ఉపాధ్యాయులేనని అన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి రఘునందన్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ తోటకూర రమేష్, ఏఎంసీ చైర్మన్ కొండం స్వరూప, రవికుమార్, ఉపాధ్యాయ సిబ్బంది సతీష్ కుమార్, దూడయ్య, కళింగం, రఫియా బేగం, నీరజ, సుదర్శన్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## తుఫాన్‌వల్ల నష్టపోయిన రైతుకు నష్టపరిహారం ఇవ్వాలి

**నర్మెట, నవంబరు 4 ప్రభాతవార్త :**



నర్మెట మండలకేంద్రం తహసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ మొయిసిన్ ముస్తాబకు అందించారు. అనంతరం పండుగ రాజారాం అధ్యక్షతన సమావేశానికి బొట్ల శేఖర్ హాజరై మాట్లాడుతూ మొందా తుఫాన్ వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఆరునెలల నుండి శ్రమించి పంట చేతికి వచ్చే సమయానికి తుఫాన్ రావడంతో 24 గంటలపాటు కురిసిన వర్షానికి నర్మెట మండల కేంద్రంలో ఉన్న అన్ని గ్రామాలలో రైతులు తీవ్రంగా నష్టపోయారు. అధికారులు వెంటనే స్పందించి గ్రామాలకు వెళ్లి అన్ని పంటలను సందర్శించి నష్టపోయిన ప్రతీఎకరానికి 50వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా నాయకులు ప్రజ్ఞాపూర్‌నర్సింలు, మండల కమిటీ సభ్యులు బండి నాగరాజు, ప్రజ్ఞాపురం సిద్దులు, దొండకాయల పర్వతాలు, నరేష్, కొమురయ్య, ప్రజ్ఞాపురం మల్లేష్, రమేష్, రైతులు పాల్గొన్నారు.

## శ్రీబుగులు వేంకటేశ్వరస్వామికి అష్టదళ పాదపద్మారాధన పూజ

**చిల్పూర్, నవంబరు 4 ప్రభాతవార్త :**




చిల్పూర్ మండలకేంద్రంలో ఉన్న అత్యంత ప్రసిద్ధి గాంచిన శ్రీ బుగులు వెంకటేశ్వరాస్వామి దేవస్థానం ఆలయంలో మంగళవారం పురస్కరించుకొని శ్రీ స్వామివారికి అష్టదళ పాద పద్మారాధన పూజను బంగారు పద్మాలతో అర్చకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పూజా కార్యక్రమం ఆలయ కార్యనిర్వహణాధికారి బి.లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించగా, దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు-కిరణ్మయి దంపతులు ప్రత్యేకపూజలు చేశారు. అలాగే వివిధ గ్రామాలనుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించినారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ కె.మోహన్, ధర్మకర్తల మండలి సభ్యులు అర్చకులు బి.రవీందర్ శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నాగిరెడ్డిపల్లి పంచాయతీ కార్యదర్శిపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**బచ్చన్నపేట, నవంబరు 4 ప్రభాతవార్త :**

నాగిరెడ్డిపల్లి పంచాయతీ కార్యదర్శిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామస్థుడు మునిగడప విజేందర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. బచ్చన్నపేట మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామకార్యదర్శి, గ్రామ కారోబార్ దౌర్జన్యంగా నా స్వంత ఇంటి వెనుకాల గ్రామ డ్రైనేజీ కాలువ అక్రమంగా తీశారన్నారు. మునిగడవ విజేందర్ తాత వారసత్వ పట్టాభూమి సర్వే నెంబర్ 6లో గత 12సంవత్సరాల క్రితం నేను రేకుల షెడ్డు ఇంటి నిర్మాణం చేసుకున్నట్లు తెలిపారు. దాదాపు 40సంవత్సరాల నుండి భూమిలో ఎలాంటి కాలువలు కానీ డ్రైనేజీ కాలువలు లేవన్నారు. గత సంవత్సరం క్రితం గ్రామ కార్యదర్శి రాధాక్రిష్ణ, గ్రామ కారోబార్ గొల్లపల్లి



బాబు నాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా నా స్వంత భూమి ఇంటి డోర్ వెనుకాల 20ఫీట్ల దూరంలో కాలువ తీయగా కార్యదర్శిని నేను సంప్రదించగా ప్రస్తుతం కాలువ తీశాను, నీవు ఎప్పుడైనా మట్టిపోసి నీ భూమిలో మురికినీరు రాకుండా పూడ్చుకోవచ్చని కారోబార్ గొల్లపల్లి బాబు ముందర చెప్పారన్నారు. నేను గతనెల అక్టోబర్ 17న 5టిప్పర్ల మట్టిపోసి పూడ్చుకున్నానని తెలిపారు. ఐతే నేను గత 10రోజుల క్రితం గ్రామం నుండి నాపని మీద బయటికి వెళ్లగా. తర్వాత ఆఇంటిలో మాతల్లి నివాసం ఉందన్నారు. ఐతే నా భూమిలో నా అనుమతులు లేకుండా కాలువ తీయడమే కాకుండా తనను, తన కుటుంబాన్ని ఇబ్బందులకు గురిచేసిన కార్యదర్శి రాధాక్రిష్ణ, గ్రామ కారోబార్ గొల్లపల్లి బాబు లపై తగు చట్టపరమైన చర్యతీసుకొని తనకు న్యాయం చేయగలరని కలెక్టర్కు ఫిర్యాదు చేశాడన్నారు.

## బారులు తీరిన తెల్లబంగారం వాహనాలు

**చిల్పూర్, నవంబరు 4 ప్రభాతవార్త :**

చిల్పూర్ మండలం రాజవరం శివారులోని సిరి కాటన్ పత్తి మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) పత్తి కొనుగోలు కేంద్రం వద్ద రైతుల రద్దీ పెరిగింది. పత్తి సీజన్ ముమ్మరంగా సాగుతుండడంతో దూర ప్రాంతాల నుంచి రైతులు తమ పత్తిని అమ్ముకునేందుకు వాహనాలతో ఇక్కడికి తరలిస్తున్నారు. ఐతే కేంద్రం వద్ద తూకం వేయించే ప్రక్రియ మందకొడిగా సాగుతుండడంతో మంగళవారం వాహనాలు దారి పొడవునా బారులు తీరాయి. దీంతో రహదారి కిక్కిరిసి పోవడంతో సాధారణ రాకపోకలకు కాస్త ఇబ్బంది తలెత్తుతోంది.



# మహిళలు సాధికారతకు వ్యాపార మార్గాలను ఎంచుకోవాలి

నర్సంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త



ప్రతి మహిళ సాధికారత సాధించాలంటే వ్యాపార మార్గాలను ఎంచుకొని ముందుకు సాగాలని నర్సంపేట చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్టు అధికారి కే మధురిమ, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ అన్నారు. మంగళవారం రోజున ప్రతిభా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ వరంగల్ వారి సహకారంతో నర్సంపేటలో నిరుపేద మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం సంస్థ అధ్యక్షులు గిరిగాని సుదర్శన్ గౌడ్ అధ్యక్షత వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కే మధురిమ మాట్లాడుతూ సమాజంలో ప్రతి మహిళ కుటుంబ అభివృద్ధికి తన పాత్ర పోషిస్తుందని అంతేగాక కాకుండా ఆర్థిక ప్రగతి సాధించడానికి ప్రతి మహిళ కూడా నైపుణ్య శిక్షణలు తీసుకొని, అనంతరం వ్యాపార మార్గాలు ఎంచుకొని ఆర్థిక అభివృద్ధికి దోహదపడాలని తెలిపారు. నైపుణ్య శిక్షణను పొందిన ప్రతి మహిళలకు ప్రభుత్వ పరంగా కూడా అనేక పథకాలు అందుబాటులో ఉన్నాయని వాటిని కూడా సద్వినియోగం చేసుకొని తమ వ్యాపారం మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాజరైన సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ మాట్లాడుతూ నిరుపేద మహిళలకు ,ఆదరణ లేని మహిళలకు ఇటువంటి నైపుణ్య శిక్షణ అందించడం అనేది సంస్థ ప్రాథమిక ఉద్దేశం అని తద్వారా కుటుంబ సమగ్ర అభివృద్ధి కొరకు ఎంతో వీలు అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం నందు ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్లు బత్తుల కరుణా, ఎర్ర శ్రీకాంత్ శ్రీకాంత్, ఫైనాన్స్ మేనేజర్ అజయ్ కుమార్,ప్రతిభ స్వచ్ఛంద సంస్థ వైస్ ప్రెసిడెంట్ తీ.వెంకటేష్, స్వయంకృషి ఎన్జీవో ప్రతినిధి బెజ్జంకి ప్రభాకర్, ట్రైనర్ శ్వేత, అంగన్వాడి టీచర్ గొర్రె రాధ తదితరులతో పాటు సుమారు 30 మంది మహిళలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిడిపిఒ మధురిమ, బాధ్యుల ఆధ్వర్యంలో టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు.

## నర్సంపేట వార్త

## మాజీ ఎంపిటిసికి పరామర్శ

చెన్నారావుపేట, నవంబర్ 4, ప్రభాతవార్త



మండలంలోని లింగాపురం గ్రామంలో మాజీ ఎంపిటిసి పసునూటి రమేష్‌ను బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరామర్శించారు. అతని తల్లి పసునూటి లక్ష్మి ౹ అనారోగ్యంతో మృతి చెందింది విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్నె వెంకన్న గ్రామానికి చేరుకుని మృతదేహంపై పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు చెరుకుపల్లి విజేందర్, నామిండ్ల సురేష్, మాజీ ఎంపీటీసీలు ధరావత్ శ్రీను, పరకాల రాజన్న, మహేందర్, కేశవా రెడ్డి, కుమారస్వామి, మండల నాయకులు సాయిలు, మెరుగు శంకరలింగం, అజ్మీర రాములు, నాయకులు పుట్ట భద్రయ్య,మైదం లక్ష్మణ్ తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

నర్సంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర నాయకురాలు వంగాల రాగసుధా, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళిలు అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ సంపత్ కు ఎంసిపిఐ(యు) పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని, కాలువల్లో పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు తీయకపోవడం మూలంగా వర్షాల వల్ల నీరు పొంగి ఇళ్లలోకి చేరుతుందన్నారు. ప్రధానంగా కార్ల్ మార్క్స్ కాలనీ, జ్యోతిబసునగర్‌లలో డ్రైనేజీ సమస్యతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .వర్షం పడిందంటే వరద నీరు ఇళ్లలోకి చేరుతుందన్నారు .చెత్తాచెదారంతో దుర్వాసన వచ్చి అనేక రకాల వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు .మార్క్స్ కాలనీలో మిషన్ భగీరథ పైప్ లైన్లు వేశారు కానీ కనెక్షన్ ఇవ్వకుండా వదిలేశారన్నారు. కుక్కల కోతుల , బెడదల మూలంగా బయటికి రావాల ంటేనే జంకుతున్నారని తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. పార్టీ మండల కన్వీనర్ జన్ను రమేష్ ,టౌన్ కమిటీ సభ్యులు కల్లెపెల్లి రాకేష్ , విద్యార్థి నాయకుడు అజయ్ తదితరులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి తోటి అధ్యాపకుల ఆర్థిక సహాయం

నర్సంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త



నర్సంపేట మండలం నాగుర్లపల్లి గ్రామానికి చెందిన మచ్చిక సునిల్ కుమార్ గౌడ్ గత నెల 26న గుండెపోటుతో మరణించారు. తను పని చేసిన సిద్దార్థ డిగ్రీ కళాశాలకు చెందిన తోటి అధ్యాపకులు మేరుగు శ్రీధర్ గౌడ్, ఏ ఓ పరమేష్ ఆధ్వర్యంలో 10 వ తరగతి స్నేహితులు కలిసి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం మంగళవారం నాడు అతని కుటుంబ సభ్యులకు అందించారు. తను భౌతికంగా లేకున్నా మేమున్నామని తోటి సహచర బృందం తన దశ ఖర్మ కార్యక్రమం రోజు హాజరై ఆర్థిక భరోసా ఇవ్వడం మంచి పరిణామమని పలువురు చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ జన పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మచ్చిక రాజు గౌడ్,గుంటి అశోక్,ప్రభాకర్ రెడ్డి, కోమాండ్ల రఘు, బండారి శ్రీనివాస్, సహదేవ్, దండెం రవీందర్, రాజు కుమార్,వాళ్ళల రమేష్, అనిల్,మచ్చిక లక్ష్మణ్ గౌడ్, సమ్మయ్య గౌడ్, ఊడ్గుల సాంబయ్య గౌడ్, గంధం చంద్రమోళి గౌడ్, కక్కెర్ల అశోక్ గౌడ్,గాదెగోని లింగయ్య గౌడ్, ఆనంద్ గౌడ్, గందు రమేష్ గౌడ్, సుదీర్ గౌడ్, రవితేజ గౌడ్,సుదర్శన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం పనులు నిరుపేదలకు వరం

దుగ్గొండి, నవంబర్ 4, ప్రభాతవార్త



జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం నిరుపేదలకు వరం లాంటిదని ఏపీవో శ్రీనివాస్ అన్నారు. మండలంలోని రేకంపల్లి గ్రామంలో మంగళవారం ఉపాధిహామి పనులపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాభోయే వేసవి కాలంలో జరిగే ఉపాధిహామి పథకం పనులను ఎంపిక చేసుకోవాలన్నారు. నీటి నిల్వలను పెంచుటకు ఫారం ఫండ్ చిన్ననీటి కుంటల నిర్మాణం చేయుటకు అవకాశం ఉందన్నారు. ఉపాధిహామి పథకంలో భాగంగా పండ్ల తోటల పెంపకం, పశువుల పాక, కోళ్ల ఫారాల నిర్మాణం ఉందన్నారు. రైతులు ఉపాధిహామి పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ సమ్మయ్య, పంచాయతీ కార్యదర్శి అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్ స్వర్ణ, రాణి రైతులు పాల్గొన్నారు.

# మౌలిక సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే చొరవ చూపాలి

నల్లబెల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త



నల్లబెల్లి మండల కేంద్రంలోని మౌలిక సమస్యల పరిష్కారానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వెంటనే పర్యటించి పరిష్కరించాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యదర్శి చింతకింది కుమారస్వామి కోరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని మంగళవారం గ్రామపంచాయతీ ఆవరణలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల క్రాంతి కుమార్, బిసి సంఘాల మండల నాయకుల ఆధ్వర్యంలో. జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కుమార స్వామి మాట్లాడుతూ నల్లబెల్లి మండల కేంద్రంలోని ప్రధాన రహదారి తో పాటు మండల కేంద్రంలోని అంతర్గత రహదారులకు ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో ఎక్కడికక్కడ మురికి నీరు తిస్తావేసి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని ఆయన గుర్తు చేశారు. మండల కేంద్రంలోని అంతర్గత రహదారులు నడవడానికి సైతం ఇబ్బందికరంగా మారి వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న రోజులు అన్నీ ఇన్ని కాదన్నారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారిలో మధ్యలో ఉన్నటువంటి డివైడర్లలో సంబంధిత శాఖ నాటిన మొక్కలు సంరక్షణ లేక ఎండిపోవడమే కాకుండా గ్రీనరీ స్థానంలో గడ్డి పిచ్చి మొక్కలతో నిండిపోయింది అన్నారు. మండల కేంద్రానికి అనునిత్యం వ్యాపార వాణిజ్య అవసరాల తో పాటు ప్రభుత్వ కార్యాలయాల అవసరం కోసం వచ్చే మండలంలోని అన్ని గ్రామాల ప్రజలతోపాటు ఇతర మండలాల ప్రజల లతో నిత్యం రద్దీగా ఉండే మౌలిక సౌకర్యాలు లేకపోవడం శోచనీయమన్నారు. మండల కేంద్రంలోని ప్రతి సోమవారం జరిగే వారాంతపు సంతకు వచ్చే మండలంలోని 29 గ్రామాల ఉప గ్రామాల ప్రజలు ఇతర మండలాలకు చెందిన గ్రామాల ప్రజలు మండల కేంద్రంలోని వసతులు సరిగా లేక రోడ్లపైనే సంత నిర్వహించడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన వాపోయారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తక్షణమే నల్లబెల్లి మండల కేంద్రంలోని పర్యటించి మౌలిక సమస్యల పరిష్కారం వైపు అడుగులు వేసి ప్రధాన రహదారి గుండా సెంట్రల్ లైటింగ్ తో పాటు డ్రైనేజీ వ్యవస్థను పటిష్టంగా ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు తయారుచేసి అనతి కాలములోనే నల్లబెల్లి మండల కేంద్రాన్ని ఆదర్శ మండల కేంద్రంగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బీసీ సంఘాల నాయకులు మామిండ్ల ఐలయ్య, ఎండి నన్నేసాహెబ్ కోల.లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు వినతిని అందించిన కళాశాల యాజమాన్యాలు

నర్సంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త



ఫెడరేషన్ అసోసి యేషన్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఇన్‌స్టిట్యూట్ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నత విద్యా సంస్థలు బందులో కళాశాల యాజమాన్యం పాల్గొని అంబేద్కర్‌కు వినతిపత్రం అందించారు. అసెంబ్లీ సాక్షి గా గత సమావేశాలలో బకాయిలు 12 విడతలుగా ఇస్తానని ప్రకటించి నేటికీ 8నెలలు గడిచిన. ఆచరణలో విఫలం కావడం వలనే మరొక మారు బంద్‌లో పాల్గొన వలసి వస్తుందన్నారు. అందుకే అసెంబ్లీనీ అవమాన పరిచారని అంబేద్కర్‌కి యజమాని వినతి పత్రం సమర్పించారు. ఈ క్రమంలో సిద్ధార్థ కళాశాల చైర్మన్ గోగుల ప్రభాకర్ రెడ్డి, ఆచార్య కళాశాల నుండి జీజుల సాగర్, బాలాజీ బోనగని రవీందర్, మాతృశ్రీ కళాశాల యాజమాన్యం తిరుపతి, యాకూబ్ పాల్గొన్నారు.

# కోతులను అరికట్టడంలో మున్సిపల్ అధికారులు విఫలం

**80లక్షలతో నిర్మించిన అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ నిరుపయోగ**

**సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముట్టడి, ఉద్రిక్తం**

**సిపిఐ నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు**




భూపాలపల్లి, నవంబర్ 04, ప్రభాతవార్త

భూపాలపల్లి మున్సిపల్ పరిధి లోని 30 వార్డులలో కోతులను కుక్కలను అరికట్టడంలో అధికారులకు విఫలం చెందారని సిపిఐ జిల్లా నాయకులు సోతుకు ప్రవీణ్ కుమార్, గురీజపెల్లి సుధాకర్ రెడ్డి, కోరిమి సుగుణ లు అన్నారు. కోతుల, కుక్కల బెడదను నివారించాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో కోతులు, కుక్కల సమస్య విపరీతంగా ఉందని వాటిని నివారించడంలో అధికారుల వైఫల్యం ఉందన్నారు. పట్టణ కేంద్రంలో 30 వార్డులలో కోతులు చాలా మంది మహిళలను,పిల్లలను తీవ్రంగా ఎన్నోసార్లు గాయపర్చడం జరిగిందన్నారు. ఈ విషయంపై అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. పట్టణం లోని హనుమాన్ నగర్ లో 80లక్షల రూపాయలతో అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను ప్రభుత్వం నుండి ఏర్పాటు చేయడం జరిగిందని, రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు వాటి నివారణకు ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ నిర్వహించకపోవడం వల్ల కోతులు,కుక్కల సమస్య తీవ్రంగా ఉందని అన్నారు. కోతులు కుక్కల పట్టడానికి ప్రభుత్వం నిధులు విడుదల చేస్తున్నప్పటికీ అధికారులు నిధులను దుర్వినియోగం చేస్తూన్నారని వారు ఆరోపించారు. అధికారులు ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని అన్నారు. సింగరేణి యాజమాన్యం కలిసి కోతుల పట్టే బోన్ లను తీసుకొచ్చి నాలుగు నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు వాటిని వాడకపోవడం చాలా సిగ్గుచేటని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు వెంటనే కోతుల కుక్కల బెడదను అరికట్టకపోతే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. అనంతరం కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడం కోసమే అధికారులు నిరాకరించటంతో మున్సిపల్ కార్యాలయంలో అధికారులు ఎవరూ లేకపోవడంతో సిపిఐ నాయకులు ఆఫీస్ గేట్ ను నెట్టుకొని లోపటికి పోయే ప్రయత్నం చేయగా పోలీసులు నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు నూకల చంద్రమోళి,మాతంగి రామ్ చందర్,పల్లె కృష్ణ,నేరెళ్ల జోసెఫ్,వేముల శ్రీకాంత్,గోలి లావణ్య, సదానందం,గణగల జోగేష్ ,లోకిని రమేష్ ,గంప రాజు,పెదమాముల్ సంధ్య శ్రీలత స్వప్న సుభద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# టీజేఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా పొక్కురి శ్రీనాథ్ నియామకం

భూపాలపల్లి, నవంబర్ 04, ప్రభాతవార్త



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు భూపాలపల్లి మునిసిపాలిటీ పరిధిలోని బెడ్డలపల్లికి చెందిన పోక్కురి శ్రీనాథ్ నీ టీజేఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు రాము యాదవ్ , తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్ రెడ్డి తెలిపారు. గత కొన్ని సంవ్సరాల నుండి సంస్థ బలోపేతం కోసం కృషి చేస్తూ , విద్యార్థులను, యువకులను సంస్థ లో భాగస్వా ములను చేస్తున్నందుకు గాను ఈ అవకాశం ఇవ్వడం జరిగిందని తెలిపారు.

# సింగరేణి విడుదల చేసిన సర్క్యులర్ ను విరమించుకోవాలి

భూపాలపల్లి, నవంబర్ 04, ప్రభాతవార్త

సింగరేణి యాజమాన్యం విడుదల చేసిన మస్టర్ల సర్క్యులర్ ను తక్షణమే విరమించుకోవాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు బడితల సమ్మయ్య, కేంద్ర కమిటీ జాయింట్ సెక్రెటరీ డిమాండ్ చేశారు. సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులు నెలకు 20 కన్నా లోబడి మాస్టర్లు చేస్తే కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయడం సరికాదన్నారు. యాజమాన్యం విడుదల చేసిన సర్క్యులర్ ను తక్షణమే ఉపసంహరించుకోకుంటే ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు.

# కేటీకే 5 ఇంక్లైన్ గనిలో మ్యాన్ రైడింగ్ పొడిగించాలి

భూపాలపల్లి, నవంబర్ 04, ప్రభాతవార్త

వివిధ గనులపై పెండింగ్ లో ఉన్న కార్మిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కేటీకే ఫైవ్ ఇంక్లైన్లో మ్యాన్ రైడింగ్ ను పొడిగించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్ కోరారు. కెటికె5 ఇంక్లైన్ గని మేనేజర్ ను ఏఐటీయూసీ బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి గనిలో కార్మికుల సమస్యలను మేనేజర్ కు వివరించారు. ఈ సందర్భంగా రామచందర్ మాట్లాడుతూ.. ముఖ్యంగా వన్ స్నీ మ్యాన్ రైడింగ్ పొడగింపు కార్యక్రమాలను వెంటనే ప్రారంభించాలని ఈసందర్భంగా గుర్తు చేశారు. అలాగే ఎస్ ఎస్ 2 డిస్టిక్ నందు వెంటిలేషన్ మెరుగుపరచాలని అన్నారు. రెస్ట్ షెల్టర్ శుభ్రం చేయించాలని మేనేజర్ ను కోరారు. మైనింగ్ స్టాఫ్ గదులలో వైట్ వాషింగ్ చేయించి సరిపడు కుర్చీలు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీలు సుధాకర్ రెడ్డి, ఆసిఫ్ పాషా, పిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# మాగంటి సునీత గెలుపు కొరకు రమణన్న ప్రచారం

భూపాలపల్లి, నవంబర్ 04, ప్రభాతవార్త



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత కారు గుర్తు పై అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరుతూ యూసుఫ్ గూడ డివిజన్లో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి నేడు ఇంటింటి ప్రచారం చేస్తే ప్రజలు మాకు ఘనంగా స్వాగతిస్తున్నారు. ముఖ్యమంత్రి మాట చెప్పితే ప్రజలు మాకు మంచి జరుగుతుంది అని నమ్మేవారు. కానీ నేటి ముఖ్యమంత్రి దేవుళ్ళ మీద ఒట్లు వేసి దేవుళ్ళనే మోసం చేసిండు మనం ఎంత అంటూ తిట్ల దండకం వల్లిస్తున్నారు. పోటీ చేయడానికి అభ్యర్థి దొరక్క మజ్లిస్ పార్టీ నుండి పార్టీలోకి తీసుకుని నేర చరిత్ర కలిగిన వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చింది. ఒక్క వర్గం ఓట్ల కోసం ఒక్క చెల్లని వ్యక్తి గతంలో పోటీ చేసిన వ్యక్తికి ప్రజలు తిరస్కరించిన వ్యక్తికి మంత్రి పదవి ఇచ్చి మేము గెలుస్తున్నాం అని చెప్పుకోవడం సిగ్గుచేటు అని అన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్ వ్యాన్ పై కేసు నమోదు

భూపాలపల్లి, నవంబర్ 04, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ వ్యాన్ పై జిల్లా రవాణా శాఖ అధికారులు మంగళవారం కేసు నమోదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న స్కూలు వ్యాన్ ను మంగళవారం అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్కూల్ వ్యాన్లో 33 మంది పిల్లలకు మాత్రమే పర్మిట్ ఉండగా 44 మంది విద్యార్థులు ప్రయాణిస్తున్నట్లు గుర్తించగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు స్కూల్ వ్యాన్ లో ఫైర్ సేఫ్టీ ఫస్ట్ ఎయిడ్ కిట్లను పరిశీలించారు. జిల్లా కేంద్రంలో ఇప్పటివరకు నాలుగు కేసులు బుక్ చేశామని, అందులో అధికలోడుతో వెళ్తున్న వాహనాలను టాక్స్ కట్టని వాహనాలకు జరిమానా విధించినట్లు తెలిపారు.

# కార్మికులు నెలకూ 20 మస్టర్ల తక్కువ చేస్తే కౌన్సిలింగ్ విధానం సరికాదు

భూపాలపల్లి, నవంబర్ 04, ప్రభాతవార్త

కార్మికులు నెలకు 20 మాస్టర్ల కన్నా తక్కువ చేస్తే కౌన్సిలింగ్ చేయాలని యాజమాన్యం నిర్ణయించడం సరికాదని ఐఎన్టియుసి కేంద్ర కమిటీ కార్యదర్శి పసునూటి రాజేందర్ అన్నారు. సింగరేణి యాజమాన్యం ఇటీవల ప్రవేశపెట్టిన కార్మిక వ్యతిరేక ఖినెలకూ 20 మస్టర్లుఖి నిబంధనపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. భూపాలపల్లిలోని ఐ ఎన్ టి యు సి బ్రాంచి కార్యాలయంలో కేంద్ర కమిటీ నాయకులతో కలిసి నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికుల పక్షాన యాజమాన్యం అనుసరిస్తున్న మొండి వైఖరిపై ఆయన నిప్పులు చెరిగారు. ఒక వైపు మెడికల్ బోర్డు పెట్టేక 7 నెలలు కావస్తున్నా కార్మికులల్లో ఆందోళన చెందుతుంటే మూలిగే నక్క మీద తాటి కాయ పడ్డట్లు కార్మికులపై అదనపు భారం మోపి వారి జీవితాలను అగమ్యగోచరంగా మార్చే ఖినెలకూ 20 మస్టర్ల కంటే తక్కువ ఉన్నకార్మికులకు కౌన్సిలింగ్ పేరిట వేధింపులకు గురిచేసే ఉత్తర్వులను యాజమాన్యం తక్షణమే, బేషరతుగా వెనక్కి తీసుకోవాలని రాజేందర్ డిమాండ్ చేశారు. ఈ ఏకపక్ష నిర్ణయం వేలాది మంది కార్మికుల మనోభావాలను, వారి కుటుంబాల భవిష్యత్తును దెబ్బతీస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. యాజమాన్యం కార్మిక చట్టాలను, మానవత్వాన్ని విస్మరించి నిర్ణయాలు తీసుకుంటోందని విమర్శించారు. ఈ దుర్మార్గపు విధానం అమలు కావడానికి, కార్మికులకు అన్యాయం జరగడానికి గుర్తింపు సంఘం నాయకుల నిరక్ష ్యం, వైఫల్యమే ప్రధాన కారణం అని పసునూటి రాజేందర్ ఆరోపించారు. కార్మికుల హక్కులను కాపాడటంలో వారు పూర్తిగా విఫలమయ్యారని ఎత్తి చూపారు. యాజమాన్యం కేవలం లాభాపేక్ష కాకుండా, కార్మికుల సంక్షేమం, ఆరోగ్య పరిరక్షణ, ఉద్యోగ భద్రత, సురక్షి తమైన పని ప్రదేశాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని మాత్రమే నిర్ణయాలు తీసుకోవాలని ఆయన హితవు పలికారు. ఒకవేళ యాజమాన్యం ఈ ఉత్తర్వులను వెంటనే రద్దు చేయకపోతే, ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా దశల వారీగా, ఉధృతమైన ఉద్యమాలను, సమ్మెలను చేపట్టడానికి వెనుకాడబోమని ఆయన స్పష్టంగా హెచ్చరించారు. ఈ ముఖ్యమైన సమావేశంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బెటెల్లి మధుకర్ రెడ్డి, డిప్యూటీ జనరల్ సెక్రటరీ వేణుగోపాల్ యాదవ్, సెంట్రల్ సెక్రటరీలు సదయ్య, నరెడ్ల సంపత్, రాజేష్ ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌ఫామ్ సాగుతో అధిక లాభాలు

మహబూబాబాద్, నవంబర్4, ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యవసాయ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన రైతునేస్తం కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొనగా మహబూబాబాద్ రైతువేధిక నుండి రైతు రూపిరెడ్డి గోపాల్‌రెడ్డి ఆయిల్ ఫామ్ సాగులో తన విజయగాధను మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ తన ఆరు ఏకరాల వ్యవసాయ విస్తీర్ణంలో 2021లో ఆయిల్‌ఫామ్ తోట నాటగా 2024 నుండి ఇప్పటి వరకు 73టన్నుల ఆయిల్‌ఫామ్ గెలల దిగుబడి ద్వారా 13లక్షలకు ఎపైగా ఆదాయం పొందినట్లు తెలిపారు. మొదటి మూడు సంవత్సరాలు అంతరపంటగా



పెసర, మినుము, కూరగాయల సాగు చేశానని తెలిపారు. జిల్లా ఉద్యాన పట్టుపరిశ్రమ అధికారి మరియన్న మాట్లాడుతూ జిల్లాలో రైతులు పంటమార్పిడి చేసి ఆయిల్‌ఫామ్, ఉద్యానపంటలు, మల్బారి, సాగు చేస్తూ ఏకరానికి లక్ష ఆదాయం పొందాలని ప్రత్యమ్నాయ పంటలు, మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగుచేయాలన్నారు. ఈ రైతునేస్తం కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల, ఏడిఏ శ్రీనివాసరావు, ఏవో తిరుపతిరెడ్డి, ఉద్యాన అధికారులు శాంతిప్రియదర్శిని, మానస, ఏఈవోలు నాగరాజు, రమేష్, కిశోర్, శ్రీకాంత్, కరుణాకర్, నర్మద, రైతులు రాజయ్య, జనార్ధన్‌రెడ్డి, వీరారెడ్డి, వీర్య, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## నేడు కొందికొండ జాతర

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లాలోని కందికొండ గ్రామ శివారులోని కందగిరి పర్వత శిఖరంపై ఇలవేల్పుగా విరాజిల్లుతున్న లక్ష్మీనర్సింహస్వామి జాతర నేడు జరుగనుంది. ఈ జాతర కథ ప్రకారం కపిలవాయి మహాముని తపస్సు ఫలితంగా కందగిరి కొండపై స్వామివారు వెలిశారని భక్తుల ప్రగాఢ నమ్మకం. ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని స్వామివారి కళ్యాణ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. భక్తులు కొరిన కోర్కెలు తీర్చే స్వామివారి జాతరకు అధికారులు, పోలీసులు ఏర్పాట్లు పూర్తిచేశారు. పౌర్ణమి సందర్భంగా స్వామివారి కళ్యాణం నిర్వహించి ఆలయ శిఖరంపై అఖండ దీపాన్ని వెలిగిస్తారు. గుట్టపైకి ఎక్కేందుకు రెండు మార్గాలున్నాయి. గుట్టపై ఉన్న కోనేటిలో భక్తులు స్నానాలు ఆచరిస్తారు. ఇక్కడ స్నానాలు ఆచరిస్తే చర్య వ్యాదులు దూరం అవుతాయని భక్తుల నమ్మకం. చిన్నాపెద్ద తేడా లేకుండా ఉత్సాహంగా కొండపైకి కాలినడకన వెళ్తుంటారు. జాతర సమయంలో భక్తులు తమ ఇళ్ల ముందు దీపాలను వెలిగిస్తారు. ఈ జాతరకు రాష్ట్ర నలుమూలాల నుండి వేలాది మంది భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొనున్నారు.

## 11వ వార్డులో పర్యటించిన మున్సిపల్ కమిషనర్

మహబూబాబాద్ టౌన్, నవంబర్4, ప్రబాతవార్త:

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని 11వ వార్డు భవానినగర్ తండాలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీలో పలు సమస్యలు ఉన్నాయని, గత 40ఏళ్లుగా భవానినగర్ తండాకు చెందిన స్మశానవాటిక చుట్టూ కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు చెత్తవేస్తూ స్థలాన్ని కబ్జా చేయాలని చూస్తున్నారని స్మశానవాటిక చుట్టూ ఫెన్సింగ్ తిప్పాలని కోరారు. నిరుపయోగంగా ఉన్న బోరింగ్‌ను వెంటనే పునరుద్దరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోడ రవినాయక్, భూక్య లక్ష్మి, సక్రు, దాసు, రమణ, స్వామి, లాలు, నగేష్, క్రాంతి, శ్రీను, రవి, మంగిలాల్, సంతోష్, నాగ, లాలు తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయ పార్టీలు బూత్‌లెవల్ ఏజెంట్లను నియమించుకోవాలి

మహబూబాబాద్ టౌన్, నవంబర్4, ప్రభాతవార్త:



రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అన్ని రాజకీయ పార్టీలు బూత్‌లెవల్ ఏజెంట్లను నియమించుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్ తో కలసి కలెక్టర్ మాట్లాడుతూ డోర్నకల్ పరిధిలో 267, మహబూబాబాద్ పరిధిలో 288 పోలింగ్ కేంద్రాల్లో కేంద్రానికి ఇద్దరి చొప్పున అన్ని పార్టీలు నియమించుకోవాలన్నారు. తమ ప్రతిపాదిత ఏజెంట్ల వివరాలు ఇవ్వాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సురేష్‌నాయుడు, బిజెపి శ్యాంసుందర్, బిఆర్ఎస్ మార్నేని కిరణ్, టిడిపి రామారావు, సిపిఐ అజయ్‌సారథి, సిపిఎం రాజమౌళి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం

బయ్యారం, నవంబర్4, ప్రభాతవార్త:




సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం మండలంలోని గురిమెళ్ల గ్రామంలో బట్టు అంజన్న, సైదులన్న స్మారక స్థూపంపై పార్టీ గ్రామ కార్యదర్శి తొలెం నర్సన్న జెండా ఆవిష్కరించారు. వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.కె మధార్ పాల్గొని మాట్లాడుతూ భారత విప్లవోద్యమ చరిత్రలో అనేకమంది కమ్యూనిస్టు విప్లవకారులు విప్లవోద్యమ నిర్మాణం కోసం, ప్రజల కోసం తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారన్నారు. పదిలక్షల ఏకరాలకు పైగా పొడు భూములను ప్రజలకు సాదించిపెట్టిన చరిత్ర కమ్యూనిస్టు విప్లవకారులకు ఉందన్నారు. అమరవీరులను స్మరించుకుంటూ ప్రతిఘటన ఉద్యమాలను నిర్మించినప్పుడే వారికి నిజమైన నివాళులు అర్పించినవారం అవుతామన్నారు. గ్రామగ్రామాన అమరవీరుల సంస్మరణ సభలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ, ప్రజా సంఘాల నాయకులు కార్తిక్, నవీన్, సమ్మయ్య, వీరన్న, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు భవాని సమేత రామలింగేశ్వరస్వామి కళ్యాణం

గార్ల, నవంబర్4, ప్రభాతవార్త:

శివాలయంలో అరుదుగా ఉండే బ్రహ్మసూత్రం గల శివలింగం ఉన్న గార్ల మండలకేంద్రంలోని శివాలయంలో నేడు భవాని సమేత రామలింగేశ్వరసామి కళ్యాణం భక్తులకు కనువిందుగా అంగరంగ వైభవంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లతో పాటు స్వామివారిని కళ్యాణానికి ముస్తాబు చేసినట్లు వంశపారం పర్య ఆలయ అర్చకులు నంగునూరి ప్రవీణ్‌కుమార్‌శర్మ తెలిపారు. కార్తీకమాస ఉత్సవాలను పురస్కరించుకొని వేకువజామునుండే నిత్యం స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుంది. దీపావళి పర్వదినం మరుసటి రోజు నుండి శివునికి అతి ప్రీతిపాత్రమైన కార్తీకమాసం ప్రారంభం కావడం ఆనవాయితి. ఈ మాసంలో ఉదయం వేళలో బ్రహ్మసూత్రం శివలింగంపై సూర్యభగవానుని కిరణాలు పడడం గొప్ప విశేషంగా చెప్పుకొవచ్చు. నేటి తెల్లవారుజామునుండే 4గంటల నుండి



స్వామివారికి అభిషేకాలు నిర్వహిస్తారు. రామలింగేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. 7న అమ్మవారికి గాజుల అలంకరణ, 8న శనిదోష పరిహార్ధం స్వామివారికి నువ్వుల నూనెతో అభిషేకం నిర్వహిస్తారు. 10న స్వామివారికి ఏకాదశి పూర్వక మహాన్యాస రుద్రాభిషేకం, సాయంత్రం నక్షత్ర హారతి ఇవ్వబడును. 11న సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకం, 12న కాలబైరవ స్వామివారికి అభిషేకం, 14న గ్రహదోష పరిహారార్ధం స్వామివారికి పంచదారతో అఘోర పాశుపత కార్యక్రమం, 15న 108బిందెలతో ఏకాదశ పూర్వక రుద్రాభిషేకం, 17న ఉదయం రుద్రాభిషేకం, సాయంత్రం కార్తీక దీపోత్సవం, 19న స్వామివారికి అన్న అభిషేకం, మహిళా భక్తులచే వడిబియ్యం కార్యక్రమం నిర్వహించడంతో కార్తీకమాస ఉత్సవాలు ఘనంగా ముగుస్తాయి. ప్రతి సోమవారాల్లో స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించడును. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని అర్చకులు కోరారు.



## దాతల సహకారంతో విద్యార్థులకు టై, బెల్టుల పంపిణి

గార్ల, నవంబర్4, ప్రభాతవార్త:

విదార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అదిరోహించాలని టై, బెల్టుల దాత మాచర్ల కళ్యాణి అన్నారు. మంగళవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన 120మంది విద్యార్థులకు ఇల్లందుకు చెందిన ఎన్ఆర్ఐ రెబ్బా శ్రీనివాస్ సహకారంతో ఉపాధ్యాయులతో కలసి పదివేల విలువైన టై, బెల్టులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, గ్రామపెద్దలు అప్పయ్య, ఉపాద్యాయులు సుందర్‌కుమార్, వెంకటేశ్వరరావు, మంజుల, సురేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నర్సింహస్వామి, అబ్దుల్ ఖాదిర్, మంగయ్య, రజని, లావణ్య, అశ్విని, బాలయ్య తదితరులు ఉన్నారు.



# యువత శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి

తొర్రూరు నవంబర్ 04 ప్రభాతవార్త

యువత శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సుకట్ల అనిల్ కుమార్ తెలిపారు. తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని చెర్లపాలెం గ్రామంలో ఏడు రోజుల ప్రత్యేక శిబిరం ప్రారంభమైంది. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రారంభ సమావేశం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి. రాములు అధ్యక్షతన నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ వాల్యా నాయక్, సుజాత లతో కలిసి జిల్లా ఎన్ఎస్ఎస్ కన్వీనర్ మర్సుకట్ల అనిల్ కుమార్ మాట్లాడారు. యువత శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని, నేటి యువతే దేశ




భవిష్యత్తు అన్నారు. శాస్త్రీయ ఆలోచనతో ముందుకు సాగితేనే దేశ సమగ్రాభివృద్ధి సాధ్యమని తెలిపారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు పరిశోధనాత్మక దృష్టిని పెంపొందించుకోవాలని కోరారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల ద్వారా నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. విద్యతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొనాలని కోరారు. ప్రిన్సిపాల్ బి. రాములు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలతోనే పరిపూర్ణ పౌరులుగా మారతారని తెలిపారు. యువత సమాజానికి మార్గదర్శకులు కావాలని, శాస్త్రీయ దృక్పథం ఉన్నప్పుడే వారు సమాజంలో సానుకూల మార్పులు తీసుకురాగలరని తెలిపారు. ప్రతి ఎన్ఎస్ఎస్ వలంటీర్ ఒక మార్పుకు దారి చూపే దీపం కావాలని అన్నారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సామాజిక చైతన్యం, శాస్త్రీయ దృక్పథం అలవడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ జి. మోహన్ రెడ్డి, పాఠశాల హెచ్ఎం జి. తనూజ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మంజుల, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శాంతి కుమార్, ఉపాధ్యాయులు యాకూబ్ అలీ పాల్గొన్నారు.




## శాశ్వత ఏఈఓను నియమించాలి

నెల్లికుదురు, నవంబర్ 4, ప్రభాతవార్త



నెల్లికుదురు మండలం లోని నైనాల క్లస్టర్ కు శాశ్వత ఏఈఓను నియమించాలని నైనాల మాజీ రైతు బందుసమితి అధ్యక్షులు యాసం రమేష్. కోరుతూ జిల్లా వ్యవసాయ అధికారికి వినతి పత్రాన్ని జిల్లా కార్యాలయంలో ఏడిఏ మురళికి వినతి పత్రం అందచేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నైనాల క్లస్టర్ కు ఏఈఓ లేకపోవడం వలన క్లస్టర్ పరిధిలోని రైతులు ఇంతవరకు పంటల నమోదు చేసుకోక పోవడం వలన పండించిన పంటలు అమ్ముకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడ్తున్నారన్నారు. ఇటీవల మొంతా తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాలకు పంట నష్ట పోయిన రైతుల సర్వే రేపటితో ముగుస్తున్నందున ఇప్పటివరకు క్లస్టర్ పరిధిలో సర్వే ఏ అధికారి కూడా సర్వే మొదలు పెట్టనందున పంట నష్ట పోయిన రైతులకు పరిహారం వచ్చే పరిస్థితి లేదన్నారు. వెంటనే శాశ్వత పద్దతిలో ఏఈఓను నియమించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నైనాల మాజీ ఓీఓీద చైర్మన్ ఆవుల సాయిమల్లు పాల్గొన్నారు

## రవాణా సౌకర్యాలను త్వరగా పునరుద్ధరించాలి

**-ఎమ్మెల్యే ఆర్ ప్రకాష్‌రెడ్డి**

సంగెం, నవంబర్ 4, ప్రభాతవార్త



రవాణా సౌకర్యాలను త్వరితగతిన పునరుద్ధరించాలని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇటీవల కురిసిన మొంథా తుఫాను వల్ల ఉమ్మడి వరంగల్ జిల్లాను అతలా కుతలం చేసిన నేపథ్యంలో వ్యవసాయ పంటలు నేలమట్టం అవడం, వరద ఉధృతితో రోడ్లు తెగిపోవడంతో ఆయా గ్రామాల రవాణా సౌకర్యాలకు ఆటంకాలు ఏర్పాడ్డాయి. ఇందులో భాగంగా సంగెం మండల పరిధిలోని బిక్కోజినాయక్‌తండా గ్రామంలో దెబ్బతిన్న రోడ్లను మంగళవారం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఐటిడిఏ సంబంధిత అధికారులతో కలిసి పర్యవేక్షణ చేసి ఆయన రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్ల మరమ్మత్తు పనులపై అధికారులతో కులంకుషంగా చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో తుఫాను తాకిడితో దెబ్బతిన్న పెద్ద రోడ్లు కాని లింకు రోడ్లు కాని పాడైపోయిన రోడ్లన్ని మరమ్మత్తులు చేపట్టడానికి అధికారులతో ప్రణాళికను సిద్ధం చేయించి త్వరిత గతిన ప్రజలకు యదావిధిగా రవాణా సౌకర్యాలు కల్పిస్తామని ఆయన హామి ఇచ్చారు. ఇంతటి భీభత్సం గల తుఫానును ఎప్పుడు చూడలేదని వరంగల్ నగరాన్ని అతలాకుతలం చేసిందని ఆయన ఆవేదన చెందుతూ అందులో రైతాంగంపై బాగా దెబ్బతీసిందని నోటిలోకి వచ్చిన మెతుకులను మింగకుండా చేసి కన్నీటినే మిగిల్చిందని ఆయన తమ ఆవేదనను వ్యక్తం చేశారు. రైతులు ఎలాంటి ఆందోళనలు చెందవద్దని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగెం మండల తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపిడివో రవీందర్, సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి, పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జనగాం రమేష్, సంగెం మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కందకట్ల నరహరి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అడ్వకేట్ శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు నర్సింహానాయక్, అచ్చ నాగరాజు, మండల నాయకులు కాగితాల జగన్నాథచారి, నల్లతీగల రవి, కిషోర్‌యాదవ్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులుగా బూస అశోక్

నర్సంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖానాపురం మండల అధ్యక్షులుగా బూస అశోక్‌యాదవ్‌ని నియమిస్తూ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సొల్తి సారయ్యగౌడ్, జిల్లా వర్కింగ్ అధ్యక్షులు నీలారపు నరేందర్‌యాదవ్, పట్టణ అధ్యక్షులు గండు రవి నియామక పత్రం అందించారు. గతంలో బూస అశోక్ వివిధ సామాజిక, రాజకీయ రంగాలలో వివిధ ఉద్యమాలలో మెరుగైన సేవలు చేసిన అనుభవం ఉన్నందున ఏకగ్రీవంగా నియమించారు. ఈ నియామకానికి సహకరించిన జిల్లా ప్రధాన కార్యదర్శి సొల్తి రవి, నర్సంపేట డివిజన్ కార్యదర్శి సాంబరాతి మల్లేషం తదితరులు పాల్గొన్నారు.

## పెన్సిల్ మొనపై కార్తీకదీపం

నర్సంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త



నర్సంపేటకు చెందిన జాతీయ అవార్డు గ్రహీత మైక్రోఆర్టిస్ట్ శ్రీరామోజు జయకుమార్ ఆరనీకు మా ఈ దీపం కార్తీకదీపం అంటూ కార్తీకపౌర్ణమిని పురస్కరించుకుని పెన్సిల్ (లెడ్) మొనను దీపపు ప్రమిదలా చెక్కి అందులో నూనెతో కూడిన వత్తిని వేసి వెలిగించాడు. ఈ సందర్భంగా జయకుమార్ మాట్లాడుతూ చీకట్లను చీల్చుకుంటూ అందరి జీవితాల్లో వెలుగును నింపేదే కార్తీకదీపం అని పవిత్రమైన ఈ కార్తీక మాసంలో గుళ్ళు గోపురాలు సందర్శించే సమయంలో భక్తులు ఎలాంటి దుర్ఘటనలు జరుగకుండా సంయమనం పాటిస్తూ తమభక్తిని చాటుకోవాలని భక్తులకు జయకుమార్ విజ్ఞప్తి చేశారు. అలాగే భక్తుల ఆయుష్షు ఆరిపోకుండా చూడాలని ఆ భగవంతుని వేడుకున్నట్లు జయకుమార్ తెలిపారు.

## నేషనల్ సైన్స్ కాన్ఫరెన్స్ కు ఇద్దరు ఉపాధ్యాయుల ఎంపిక

మహాదేవపూర్, నవంబర్ 4, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని బాలుర, బాలికల పాఠశాలలో సైన్స్ విద్యను బోధిస్తున్న బి.ప్రభాకర్ రెడ్డి, మడక మధు చతిస్ ఘడ్ లోని రాయపూర్ లో నేటి నుండి 8 వరకు జరగనున్న నేషనల్ సైన్స్ ఉపాధ్యాయుల కాన్ఫరెన్స్ కు మహాదేవపూర్ మండలం నుండి ఇద్దరు ఎంపికైనట్లు ప్రకటనలో తెలిపారు. తెలంగాణ నుండి ఎంపికైన ముగ్గురు ఉపాధ్యాయులలో ఇద్దరు మహాదేవపూర్ మండలానికి చెందిన వారే కావడంతో మండల ప్రజలు, తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జూబ్లీహిల్స్ విజయం కోసం కొమ్మూరి బలగం ప్రచారం

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయానికి మద్దతుగా మంగళవారం జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర యువజన నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి షేక్‌పేట్ ప్రాంతంలో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి అభ్యర్థి నవీన్ యాదవ్ ఇంటింటికి తిరుగుతూ ప్రజలను కలుసుకొని మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం – ప్రజా పాలన – మన కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందన్నారు. అన్ని వర్గాల ప్రజలసంక్షేమం కోసం ఎన్నోపథకాలను అమలు చేస్తూ రాష్ట్ర రూపురేఖలను మార్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది. జనగామ జిల్లా మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, చేర్యాల మార్కెట్ ఉపాధ్యక్షులు జీవన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజు గౌడ్, మంజె మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు గంగాం నర్సారెడ్డి, మండల అధ్యక్షులు నర్సిరెడ్డి, బుచ్చిరెడ్డి, లక్ష్మీనారాయణ, సాయిలు, కొమ్మురవి, మ్యక మల్లేశం, శ్రీనివాస్, శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, హరిబాబు గౌడ్, మెరుగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నూతన ప్రజాస్వామ్యా లక్ష్యమే మాస్ లైన్ మార్గం

చెన్నారావుపేట, నవంబర్ 4, ప్రభాతవార్త



ప్రజా సమస్యల పరిష్కారమే మార్గంగా ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తూ నూతన ప్రజాస్వామ్య విప్లవాన్ని తీసుకురావడమే సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్(ప్రజాపంథా) పనిచేస్తుందని నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు అన్నారు. మంగళవారం అమరవీరుల సంస్మరణ సభలలో భాగంగా మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. భారత విప్లవోద్యమంలో అసువులు బాసిన అనేకమంది అమరులను పేరుపేరునా నవంబర్ 1 నుండి 9 వరకు గ్రామ గ్రామాన అమరులను స్మరించుకుంటూ సంస్మరణ సభలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆదేవిధంగా పాలకవర్గాల దోపిడీ లేని పీడనలేని నూతన ప్రజాస్వామ్యాన్ని నిర్మించుకున్నప్పుడే అమరులకు నిజమైనా నివాళులు అర్పించడం జరుగుతుందని పిలుపునిచ్చారు. కొమురయ్య లెక్కలపల్లి ఐలయ్య, స్వరూప, బాబు, రాజు, గోపి తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన శిశువులకు ముర్రిపాలు తాగించాలి

దుగ్గొండి, నవంబర్ 4, ప్రభాతవార్త

పుట్టిన శిశువులకు ముర్రిపాలు తాగించాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏఎన్ఎం ఆశా కార్యకర్తలకు ఎన్‌సీడీ, అసంక్రమిక వ్యాదులపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముర్రిపాలు పసిపాపకు తాగిస్తే ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. ఈ వర్షాకాలంలో జ్వరాలు రాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆశా కార్యకర్తలు ప్రతి ఇంటికి జ్వరం సర్వే చేయాలన్నారు. గ్రామాల్లో బీపీ, షుగర్, క్యాన్సర్ వ్యాదులపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయ్యేలా చేయాలన్నారు. పాత్రలపై మూతలు ఉంచుకోవాలన్నారు. కల్తీ ఆహార పదార్థాలు తినవద్దన్నారు. కాచ్చి వడపోసిన నీరు త్రాగాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.రాకేష్, పృథ్వీరాజ్, సిహెచ్‌వో సలోమి, హెచ్ఈవో సాంబయ్య, సూపర్‌వైజర్ సంధ్యారాణి, స్టాఫ్ నర్సు సబిత, జ్యోతి, ఎల్టీ స్వప్న, ఏఎన్ఎంలు కత్తి సరస్వతి, కోమల, బుజ్జమ్మ, విజయలక్ష్మి, సునిత, రజిత, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ

... కేసముద్రం నవంబర్ 4 (ప్రభాతవార్త



.....జనవిజ్ఞాన వేదిక కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబురాలు2025 లో భాగంగా టాలెంట్ టెస్ట్ యొక్క పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని మంగళవారం మంగళవారం జెడ్. పి. హెచ్. ఎస్ కల్వల లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షులు, చిర్రా యాకాంతం గౌడ్ , ప్రధాన కార్యదర్శి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ హాజరై పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం బండారు నరేందర్ మాట్లాడుతూ, విద్యార్థుల లో సైన్స్ పట్ల అవగాహన,శాస్త్రీయ దృక్పథం పెంపొందించటానికి చెకుముకి టాలెంట్ టెస్ట్ ను ప్రతీ సంవత్సరము జన విజ్ఞాన వేదిక నిర్వహిస్తూ ఉంటుంది.దీనిలో సైన్స్,మ్యాథ్స్ ,సంబంధిత సబ్జెక్టు ప్రశ్నలు వుంటాయి.8,9,10వ తరగతి వారికి పాఠశాల స్థాయిలో పరీక్ష వుంటుంది.దానిలో భాగంగానే నవంబర్ 7న పాఠశాల స్థాయిలో నిర్వహించే చెకుముకి టాలెంట్ టెస్ట్ ను విజయవంతంగా నిర్వహించాలని అన్నారు.దీనికి ప్రభుత్వ,ప్రయివేటు పాఠశాల ల యాజమాన్యాలు సహకరించాలని అన్నారు.అధ్యక్షులు చిర్రా యా కాంతం గౌడ్ విద్యార్థుల లో శాస్త్రీయవైఖరులను పెంపొందించడానికి, సమాజంలో మూఢనమ్మకాలు ప్రాలద్రోలడానికి జన విజ్ఞాన వేదిక చాలా కార్యక్రమాలు నిర్వహిస్తోందని అన్నారు. ఈ నెల 7వ తేదీన పాఠశాల స్థాయిలో నిర్వహించే చెకుముకి టాలెంట్ టెస్ట్ కు విద్యార్థులను సిద్ధం చేయాలని సబ్జెక్టు సంబంధిత ఉపాధ్యాయులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెకుముకి టెస్ట్ జిల్లా కన్వీనర్ సురేష్,మండల గౌరవ అధ్యక్షులు గనె యాదగిరి, ఉపాధ్యక్షులు చందర్ , మండలశాఖ కోశాధికారి మోహనకృష్ణ ,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరారెడ్డి,ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సదానందం ,రాజేంద్రాచారీ ,రాములు, నాగేందర్,అలీ , జె. వి. వి. సమతా కన్వీనర్ గనె పావన, పార్వతి, రాధ మేడం తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## ఎంపీడీఓ ను సన్మానించిన మాజీ ఎంపిపి



గంగారం నవంబర్ 4,(ప్రభాత వార్త

గంగారం మండలం నూతన ఎంపీడీఓగా బాధ్యత స్వీకరించిన డి, వైష్ణవి ని మంగళవారం మాజీ ఎంపీపీ,సువర్ణపాక సరోజన జగ్గారావు ఎంపిడిఒ ను మర్యాదపూర్వకంగా కలిసి సాలువతో,సన్మానించి,పులబొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మద్దెల సాంబయ్య,కార్యదర్శి పునెం శ్రవణ్ పాల్గొన్నారు

## చెకుముకి సైన్స్ సంబరాలు

కొత్తగూడ నవంబర్ 04 (ప్రభాత వార్త :

మండల కేంద్రంలోని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ లో జన విజ్ఞాన వేదిక వారి చెకుముకి సైన్స్ సంబరాలు 2025 పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జె వి వి కొత్తగూడ మండలశాఖ అధ్యక్షులు డాక్టర్ పులుసం సాంబయ్య మాట్లాడుతు ప్రతి విద్యా సంవత్సరం జనవిజ్ఞాన వేదిక వారు చెకుముకి సైన్స్ సంబరాల పేరిట 8వ, 9వ, 10 వ తరగతుల విద్యార్థిని విద్యార్థులకు చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టు నిర్వహించడం జరుగుతుందన్నారు. తద్వారా విద్యార్థులలో ఉన్న అపోహలు, మూఢ చారాలు రూపు మాపబడి, వారిలో శాస్త్రీయ వైఖరి అభివృద్ధి జరిగి, సృజనాత్మక శక్తులు వెలుపలకి తీయబడుతాయి అందుకే ప్రతి విద్యార్థి ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈటెస్టులు పాఠశాల స్థాయి



నవంబర్ 7 న, మండల స్థాయి నవంబర్ 21 న, జిల్లా స్థాయి నవంబర్ 28 న, రాష్ట్ర స్థాయి డిసెంబర్ 12,14 న నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ చెకుముకి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మండల విద్యాశాఖధికారి గుమ్మడి లక్ష్మీ నారాయణ ఏ సి యం ఓ రాములు, స్పోర్ట్స్ స్కూల్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు దారవత్ సారయ్య, ఆశ్రమ హై స్కూల్ గర్ల్స్ ప్రధానోపాధ్యాయురాలు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలు వృధా కానివ్వం

కొత్తగూడ నవంబర్ 4 (ప్రభాతవార్త :

భారత విప్లవద్యమంలో తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించిన విప్లవ వీరులను స్మరించుకుంటూ సభలు జరపాలని సిపిఐ(ఎంఎల్ )మాస్ లైన్ కొత్తగూడ గంగారం సంయుక్త మండలాల కమిటీ సభ్యులు కంగాల పాపయ్య చిత్తారి పాపయ్యలు పిలుపునిచ్చారు. పార్టీ రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాన్ని మంగళవారం మండల కేంద్రంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశంలో పేదరికం, నిరుద్యోగం, ఆకలి చావులు, వలసలను నిర్వహించడానికి నూతన ప్రజాస్వామ్య విప్లవ లక్ష్యంగా సాగిన పోరాటాలలో అమూల్యమైన ప్రాణత్యాగాలు చేసిన వీరులను స్మరించాలని పిలుపునిచ్చారు.. అట్టడుగు వర్గాలైన దళితులు ఆదివాసీలు గిరిజనులు బడుగు బలహీన వర్గాల ప్రజలపై సాగుతున్న పీడన దోపిడీ అణిచివేతల వ్యతిరేకంగా నేలకొరిగారని అన్నారు. వారి లక్ష్యమైన నూతన ప్రజాస్వామిక విప్లవం ఈ దేశంలో విజయవంతమైన అప్పు వారి లక్ష్యమైన నూతన ప్రజాస్వామిక విప్లవం ఈ దేశంలో విజయవంతమైనప్పుడే వారికి నిజమైన నిజమైన నివాళి అని అన్నారు. కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరసీల పోరాటాలను తీవ్రతరం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిన్న చంద్రన్న, ఐత శ్రీరాములు, వెంకన్న, సారయ్య, మల్లయ్య, సారయ్య, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పిడుగు పడి వ్యక్తి, ఎద్దు మృతి



పరకాల నవంబర్ 4 (ప్రభాత వార్త

)పిడుగు పడి ఓ వ్యక్తితో పాటు ఓ ఎద్దు మృతి చెందిన సంఘటన పరకాల మండలం పోచారం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పోచారం గ్రామానికి చెందిన కూన మైపాల్ వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం వర్షం కురుస్తున్న క్రమంలో ఆయన పొలం వద్ద నుండి ఇంటికి వెళ్లే క్రమంలో సాయంత్రం పెద్ద శబ్దంతో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంలో పిడుగు పడింది. దీంతో మైపాల్ తో పాటు పక్కన ఉన్న ఎద్దు అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. విషయం తెలిసిన కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని బోరున విలపించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## నవీన్ యాదవ్ గెలుపు కోసం ఇంటింటికి ప్రచారం చేస్తున్న కార్పొరేటర్స్

నవంబర్ 4 కాజీపేట మండల్(ప్రభాతవార్త)



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు, నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు రైమత్ నగర్, బోరబండ బంజారా నగర్ ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ఇంటింటికి ప్రచారం చేస్తున్న కాజీపేట కాంగ్రెస్ సీనియర్ నాయకులు తో పాటు 63వ డివిజన్ కార్పొరేటర్,విజయ శ్రీ సయ్యద్ రజాలి,62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ ఐదో డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమాన్ 47 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ అజ్గర్ హుస్సేన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ స్టేట్ కన్వీనర్ ఆరూరి సాంబయ్య మైనార్టీ సెల్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ బిలాల్ సయ్యద్ ఆసిఫ్ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ శ్వేతా గోవిందా వరంగల్ జిల్లా ఫిషరీస్ చైర్మన్ ప్రణయ్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు

## సామర్థ్యాలను మెరుగు పర్చండి

కొత్తగూడ నవంబర్ 04 (ప్రభాత వార్త



: ఉపాధ్యాయులు విద్యార్థుల సామర్థ్యాలను మెరుగు పరిచేందుకు కృషి చేయాలని ఎం ఈ వో గుమ్మడి లక్ష్మీ నారాయణ అన్నారు. మండలంలోని కొర్రతండా ప్రాథమిక పాఠశాలను మంగళవారం మధ్యాహ్న సమయంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పాఠశాలలో పలు రికార్డులు, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. బోధన సమయంలో ఉపాధ్యాయులు మొబైల్ వాడకాన్ని తగ్గించుకోవాలన్నారు.విద్యార్థుల బోధన పట్ల నిరక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలకు బాధ్యులవుతారన్నారు. మండలంలోని అన్ని పాఠశాలలు ఎఫ్ఏ 1, ఎఫ్ఏ 2, ఎస్ఏ1మార్కులను సకాలంలో ఆన్లైన్ చేయాలన్నారు.

## జాతీయ స్థాయి కరాటే లో విజేతలుగా నిలిచిన మేధా కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు

నవంబర్ 4 కాజీపేట మండల్(ప్రభాతవార్త)

కాజీపేట,భట్టుపల్లి లోని ఏ.జి.ఆర్ గార్డెన్స్ లో జాతీయ స్థాయి కరాటే పోటీలు,నర్మదా షోటోకాన్ స్పోర్ట్స్ కరాటే డు సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఇండియా, మాస్టర్స్,విజయ్ కుమార్,నర్మద విజయ్ వారు నిర్వహించారు.ఈ పోటీలలో కియో జపాన్ షోటోఖాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా సంస్థ, కాజీపేట్ రహమత్ నగర్ కు మేధా కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు, కటాస్,కుమితే విభాగంలో బంగారు పతకాలు సాధించారు.ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ డైరెక్టర్స్ వి.మధుకర్ రెడ్డి, వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కరాటే మాస్టర్,ఐ.రామ్మోహన్ రెడ్డి,తల్లిదండ్రులు విద్యార్థులను పాల్గొన్నారు



## బిజెపి పార్టీ గెలుపు కొరకు పాదయాత్ర చేస్తూ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న అరూరి



నవంబర్ 4 కాజీపేట మండల్(ప్రభాతవార్త)జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికల్లో భాగంగా డివిజన్ పరిధిలోని మోతీ నగర్, శాస్త్రి నగర్, ఎర్రగడ్డ బస్తీలలో నిర్వహించిన ఇంటింటికి బొట్టు కార్యక్రమంలో పాల్గొని బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలిపే లక్ష్యంగా ప్రతి ఓటర్ కి, భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ భారతీయ జనతా పార్టీ గెలుపు కొరకు పాదయాత్ర చేస్తూ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్

# శాఖల వారిగా సమగ్ర నివేదికలు తయారు చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలు, పరిపాలనా విధానాలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, ప్రజా సంక్షేమ పథకాల అమలు పరిశీలనకు ట్రైనీ ఐఎఎస్ అధికారుల బృందం జిల్లా పర్యటనకు వస్తున్నందున శాఖల వారిగా సమగ్ర నివేదికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ట్రైని అధికారుల పర్యటన సందర్భంగా మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, వైద్య, విద్య, మిషన్ భగీరథ, సంక్షేమ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ..ట్రైనీ అధికారులు విద్యా, వైద్య, అంగన్ వాడి కేంద్రాలు, స్వయం సహాయక సంఘాలు నిర్వహణ, నర్సరీలు, డంపింగ్ యార్డులు, మిషన్ భగీరథ వంటి పథకాల అమలుపై వివరాలు అందించాలని ఆదేశించారు. పలిమెల మండలం లెంకలగడ్డ, మహాముత్తారం మండలం ములుగుపెల్లి పంచాయతీలలో పర్యటన ఉంటుందని తెలిపారు. గ్రామ, మండల, జిల్లా స్థాయి ప్రణాళికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. అదే గ్రామాలలో బస చేయాల్సి ఉంటుందని, ప్రాథమిక పాఠశాలలో బస, భోజన ఏర్పాట్లు చేయాలని సూచించారు. అధికారులు ముందస్తుగా మండలంలో పర్యటించి ఏర్పాట్లు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అధికారుల పర్యటనకు సంబంధించి ప్లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేయాలని సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ బందోబస్తు చేయాలని తెలిపారు. రవాణా పర్యవేక్షణకు లైజనింగ్ అధికారులను నియమించాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, కాటారం డిఎస్పి సూర్యనారాయణ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, డిఈఓ రాజేందర్, సంక్షేమ అధికారిణీ మల్లేశ్వరి, మిషన్ భగీరథ ఈఈ శ్వేత, ఆయా మండలాల తహసీల్దార్‌లు, ఎంపీడీవోలు, సీడీపీఓ తదితరులు పాల్గొన్నారు.

# యువజనోత్సవాలను యువత వినియోగించుకోవాలి

**- కళానైపుణ్యాల ప్రదర్శనకు చక్కటి వేదిక**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**



జనగామ టౌన్, నవంబరు 4 ప్రభాతవార్త : యువత సాంస్కృతిక కళారంగాలలోని అవకాశాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా కోరారు. మంగళవారం జిల్లా యువజన ఉత్సవాలను పట్టణంలోని స్థానిక జూబ్లీ ఫంక్షన్‌హాల్‌లో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత సాంస్కృతిక కళా రంగాలలోని అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు. దీనివలన భవిష్యత్తులో ప్రతీచోట ఉద్యోగ అవకాశాలలోనూ సాఫ్ట్వేర్ రంగంలోనూ వీరికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలోను ప్రత్యేక అంశంగా వీటిని తీసుకుంటారని, విద్యార్థులు, యువత గమనించాలని కోరారు. ప్రతీఅంశంలోనూ పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలన్నారు. కళలను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను అభినందించారు. యువత అధిక సంఖ్యలో పాల్గొని మన జిల్లా తరపున రాష్ట్రస్థాయి లోనూ జాతీయస్థాయిలోనూ ప్రతిభ కనబరచాలన్నారు. ఇటువంటి పోటీలను యువత ఉపయోగించుకొని జిల్లా స్థాయిలోనూ, రాష్ట్రస్థాయిలోనూ మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలన్నారు. ఈ యువజన ఉత్సవాలలో ప్రతిభా నైపుణ్యం కనబరిచి ఉత్సాహంగా పాల్గొనాలన్నారు. ఈ పోటీలలో జానపద గేయాలు, జానపద నృత్యాలు , కథారచన ఉపన్యాసం, కవిత్వం, సైన్స్ మేళ నిర్వహించారు. జిల్లా యువజన క్రీడల అధికారి కోదండరాములు, జిల్లా సైన్స్ అధికారి సిహెచ్. ఉపేందర్, యువత పాల్గొన్నారు.

# ప్రత్యేక లోక్ అదాలత్ ను సద్వినియోగ పరుచుకోండి

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి,**

**న్యాయసేవాధికార సంస్థ**

**చైర్‌పర్సన్ రమేష్ బాబు**

ప్రభాతవార్త – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 15వ తేదీన శనివారం ప్రత్యేక లోక్ అదాలత్‌ను నిర్వహించతలపెట్టామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ సిహెచ్. రమేష్ బాబు తెలిపారు. మంగళవారం పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ..నవంబర్, 15, 2025 శనివారం రోజున నిర్వహించే ప్రత్యేక లోక్ అదాలత్ లో రాజీ పడదగు క్రిమినల్, సివిల్, వివాహ/కుటుంబ తగాదా కేసులు, మోటార్ వెహికల్ యాక్ట్, బ్యాంకు, చిట్ ఫండ్, ఎక్సైజ్ కేసులు, ఎలక్ట్రిసిటీ సంబంధ కేసులను, రాజీ పడదగు ఇతర కేసులు పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కనుక ఇన్సూరెన్స్, బ్యాంకు మరియు చిట్ ఫండ్ అధికారులు కోర్టులలో పెండింగ్‌లలో ఉన్న తమ తమ కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించుకొని లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని కోరారు. కోర్టులలో లేని కేసులను ప్రీ లిటిగేషన్ ద్వారా న్యాయసేవాధికార సంస్థ లో పరిష్కరించుకోవాలని తెలిపారు. ప్రిలిటిగేషన్ కేసుల విషయాలలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శిని సంప్రదించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకుని, ఎక్కువ కేసులు పరిష్కరించబడుటకు పోలీసు ఉన్నతాధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు, న్యాయవాదులు, చిట్ ఫండ్, బ్యాంకు ఇన్సూరెన్స్ అధికారులు సహకరించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. కావున కక్షి దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ.నాగరాజ్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, ఏఎస్పి నరేష్ కుమార్, భూపాలపల్లి, కాటారం డిఎస్‌పిలు సంపత్ రావు, సూర్యనారాయణ, సిఐలు పెద్దన కుమార్, నరేష్ కుమార్, మల్లేష్ యాదవ్, నాగార్జునరావు, ఎస్సైలు పాల్గొన్నారు.

# కోటగుళ్ల దీపోత్సవానికి అంకురార్పణ

**-ఆలయంలో ప్రత్యేక పూజలు..పంచ జ్యోతి ప్రజ్వలన**

**-కార్తీక దీపోత్సవానికి కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు**

ప్రభాతవార్త – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలకేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో బుధవారం నిర్వహించే దీపోత్సవ కార్యక్రమానికి మంగళవారం అంకురార్పణ జరిగింది. కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పంచజ్యోతి ప్రజ్వలన కార్యక్రమం ప్రారంభించారు. బుధవారం 21 వేల మట్టి ప్రమిదలతో నిర్వహించే దీపోత్సవం సందర్భంగా శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నిర్వహించారు. దీపోత్సవ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోటగుళ్ల పరిరక్షణ కమిటీ విజ్ఞప్తి చేసింది.

# కోటగుళ్ళ లో ఫ్రాన్స్ దేశస్థుల సందడి

**స్వామివారికి ప్రత్యేక పూజలు**

భూపాలపల్లి, నవంబర్ 04, ప్రభాతవార్త



కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో మంగళవారం ఫ్రాన్స్ దేశస్థులు సందడి చేశారు. ఫ్రాన్స్ దేశానికి చెందిన ఎరిఫ్, ఎలిక్ లు ఆలయాన్ని సందర్శించారు. మొదట స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ పరిసరాలను ఫోటోలు వీడియోలు చిత్రీకరించుకున్నారు కోటగుళ్ళ చరిత్రను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ను అడిగి తెలుసుకున్నారు. ఆలయ నిర్మాణం అద్భుతమని కొనియాడారు.

# కార్తీకం జన సందోహం

**-కాలసర్ప, అభిషేక పూజలు నిర్వహించిన భక్తులు..**

**-ఆలయ ప్రాంగణంలో దీపాలంకరణలో పాల్గొన్న మహిళలు**

**-మహిళా భక్తులకు అమ్మవారి గాజులు, పసుపు కుంకుమ వాయినాలు వితరణ..**

మహాదేవపూర్, నవంబర్ 4, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర–ముక్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని భక్తులు స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ శుభానంద దేవి పార్వతి అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన చేశారు. ఆలయ ప్రాంగణంలో మహిళ భక్తులు దీపారాధనలో పాల్గొని దీపాలు వెలిగించారు. మహిళా భక్తులకు దేవస్థానం ఈఓ ఎస్.మహేష్ అమ్మవారి గాజులు, పసుపు కుంకుమ వాయినాలు వితరణ చేశారు. వైకుంఠ చతుర్దశిని పురస్కరించుకొని సాయంత్రం 6గంటలకు అర్చకులు గోదావరి నది హారతి నిర్వహించారు. రాత్రి 8గంటల నుండి 11 గంటల వరకు ఆలయంలో ప్రత్యేక భజన కార్యక్రమం చేశారు. స్వామివారికి అభిషేకం, లింగోద్భవ పూజ కార్యక్రమాన్ని అర్చకులు నిర్వహించారు.



అభిషేకం, లడ్డు ప్రసాదంపై ఆలయానికి రూ.3.44000/- ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## పేద ప్రజలకు అండగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

**-మంత్రి శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబీకులు**

మల్హార్‌రావు, నవంబర్ 4, ప్రభాతవార్త



మల్హార్ రావు మండలకేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన తిప్పినవేన పద్మ అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సహాయం కోసం రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబుకు తెలుపగా వెంటనే స్పందించిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.2లక్షల 50వేల ఎల్‌ఓసిని మంజూరు చేయించారు. కాగా మంగళవారం మంత్రి శ్రీధర్ బాబు ఆసుపత్రి సహాయకులు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబానికి అందజేశారు. రెండున్నర లక్షల ఎల్‌ఓసి మంజూరు చేయించి అండగా నిలిచిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబుకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## గోదాము వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలి..

**-పర్యవేక్షణ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి..**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-వివి ప్యాట్, ఈవీఎం గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం జిల్లా కేంద్రంలోని వివి ప్యాట్, ఈవీఎం గోదామును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాముకు వేసిన తాళం సీల్‌ను పరిశీలించారు. అనంతరం బందోబస్తు, తనిఖీ రిజిష్టర్‌లలో సంతకాలు చేశారు. గోదాము వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, పర్యవేక్షణ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్, సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మానేరు పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

**-మల్హార్‌రావు తహసీల్దార్ రవి కుమార్**

మల్హార్‌రావు, నవంబర్ 4, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్‌రావు మండలంలోని మానేరు పరివాహక ప్రాంతాలైన తాడిచర్ల, మల్లారం, కొయ్యూరు, వల్లెం కుంట గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల తహసీల్దార్ కె.రవి కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. లోయర్ మానేరు డ్యామ్ ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న వర్షాలు, మిడ్ మానేర్ రిజర్వాయర్ నుండి వస్తున్న వరద డ్యామ్‌లోకి వచ్చి చేరడంతో, ప్రాజెక్టు నీటి మట్టం క్రమంగా పెరుగుతు గరిష్ట స్థాయికి చేరడంతో మంగళవారం స్పిల్వే వరద గేట్లు ఎత్తి 4000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేసినట్లు తెలిపారు. ప్రాజెక్టు దిగువన నది పరిసర ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాగే పశువుల కాపర్లు, గొర్ల కాపరులు, మత్స్యకారులు, రైతులు మానేరు నదిని దాటే ప్రయత్నాలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ హెచ్చరికలు మానేరు నదికి వరదలు ఉన్నన్ని రోజులు వరకు వర్తిస్తాయని పేర్కొన్నారు.



## కాళేశ్వరం అభివృద్ధి పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

**-నాణ్యత పర్యవేక్షణలో ఎక్కడా రాజీ పడరాదు..**

**-పెండింగ్ పనులను సమయానికి పూర్తి చేసి నివేదికలు సమర్పించాలి..**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-కలెక్టర్ కార్యాలయంలో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్**

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



కాళేశ్వరం అభివృద్ధి పనులలో పురోగతి, నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ, పంచాయతీరాజ్, కాటారం సబ్ కలెక్టర్, విద్యుత్, ఈఓ కాళేశ్వరం, డీపీఓ, సీపీఓ, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్-1, దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..కాళేశ్వరం అభివృద్ధి పనులలో అమలు వేగాన్ని పెంచాలని, నాణ్యత పర్యవేక్షణలో ఎక్కడా రాజీ పడరాదని ఆదేశించారు. పెండింగ్ పనులను సమయానికి పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు తాజా అప్‌డేట్లతో, ప్రగతి నివేదికలు, అవసరాలు, పెండింగ్ సమస్యలు, అలాగే ఫీల్డ్ పనులకు సంబంధించిన ఫోటో డాక్యుమెంటేషన్ అందించేయాలి కలెక్టర్ స్పష్టం చేశారు. అధికారులతో సమన్వయంతో పనులను క్రమం తప్పకుండా పరిశీలించి, నాణ్యతగా అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్‌లు పడాల అశోక్ కుమార్, ఎల్.విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, దేవాదాయ, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బి ఇరిగేషన్, ప్రణాళిక తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆర్థిక అభివృద్ధి ద్వారా మహిళ సాధికారిత సాధ్యం..

**-సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి నాగరాజ్**

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో




ఆర్థిక అభివృద్ధి ద్వారా మహిళ సాధికారిత సాధ్యం అని సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ.నాగరాజ్ అన్నారు. మహిళలు చట్టాలను ఉపయోగించుకొని ఎదగాలని, రక్షణ పొందాలని సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ.నాగరాజ్ అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ, ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాల, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం మహిళా సాధికారత అనే అంశంపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్జి మాట్లాడుతూ..రక్షణ కోసం ఏర్పాటు చేయబడిన చట్టాలను దుర్వినియాగం చేయాలనీ చూస్తే పర్యావసానాలు ఎదుర్కోవాల్సి వస్తుందని, కోర్టులు, పోలీస్ స్టేషన్‌ల చుట్టూ తిరగవలసి వస్తుందని తెలిపారు. జీవులన్నింటిలోకెల్లా మనుషులే తెలివైనవారని, అయినప్పటికీ క్షణికావేశాలతో జీవితాలను ముగిస్తున్నారని అన్నారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించి తమ తమ కుటుంబాలను చక్కగా తీర్చి దిద్దుకోవాలని సూచించారు. స్త్రీ తనకు తనే బలం అని మనో ధైర్యంతో ముందుకు సాగాలని సూచించారు. సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 9 రోజుల శిక్షణ కార్యక్రమం పూర్తిచేసిన పదిహేను మంది మహిళలకు ఉచిత కుట్టు మిషన్, శిక్షణ సర్టిఫికెట్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్.దిలీప్ కుమార్ నాయక్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి.అఖిల, కళాశాల ప్రిన్సిపాల్ రమణారావు, సర్వోదయ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ కవి రాజ్, సమన్వయ కర్త రాజకుమార్, గీతాంజలి, ట్రైనర్ శ్రీలత, 15 గ్రామాల నుంచి మహిళలు పాల్గొన్నారు.

## న్యాయవాదిని బెదిరించిన ఒకరిపై కేసు నమోదు

భూపాలపల్లి, నవంబర్ 04, ప్రభాతవార్త

న్యాయవాది మీర్జా ఇజాజ్ అలీబేగ్ ను బెదిరించిన సంఘటనలో ఒకరిపై కేసు నమోదు చేసినట్లు భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్ తెలిపారు. అక్టోబర్ 28న భూపాలపల్లి జిల్లా కోర్టు పరిసరాల్లో కాటారంకు చెందిన చల్లా నారాయణరెడ్డి అనే వ్యక్తి న్యాయవాది మీర్జా ఇజాజ్ అలీబేగ్ బూతులు తిట్టి చంపుతానని బెదిరించినట్లు ఫిర్యాదు రావడంతో అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేష్ కుమార్ తెలిపారు.

## కొండపైకి వెంకన్న..

**ప్రత్యేక రతంలో గుట్ట పైకి ఘనంగా స్వామివారి కల్యాణం**

**ప్రారంభమైన బుగులోని జాతర**

**ప్రకృతి రమణీయతకు కార్తీక కాంతులు**

రేగొండ నవంబర్ 4 ప్రభాతవార్త :

జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని తిరుమలగిరి శివారులో ఏటా కార్తిక పౌర్ణమి పురస్కరించుకొని భుగులోని వెంకటేశ్వర స్వామి జాతర అంగరంగ వైభవంగా జరుగుతుంది. భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లుతున్న బుగులోని వెంకటేశ్వర స్వామి మంగళవారం ప్రత్యేక పల్లకి సేవలో గుట్ట పైకి చేరారు గుట్ట కింద ఉన్న ఇప్ప చెట్టు చుట్టూ తిరిగి గుట్టకు చేయడంతో జాతర ప్రారంభమైంది. వంశీయ అర్చకులు కురుమచలం వెంకటేశ్వర్లు ఇంట్లో కొలువైన స్వామివారి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుమలగిరి గ్రామస్తులు ప్రత్యేక పల్లకి సేవపై స్వామివారిని డప్పు చప్పులతో, మేళ తాళాలతో ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపుగా వెళుతున్న స్వామివారికి గ్రామస్తులు, భక్తులు అడుగడుగున బ్రహ్మరథం పట్టారు. భక్తులు అడుగడుగునా మంగళ హారతులు పట్టి కొబ్బరికాయలు కొట్టి నీరాజనాలు పలికారు. సాయంత్రం గుట్ట కింద ఉన్న శివాలయం ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన కళ్యాణ మండపంలో అలివేలుమంగ పద్మావతులతో స్వామివారి వివాహ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి మండలంలోని నలుమూలల నుండి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. స్వామి వారి రాకతో గుట్ట పైన ఉన్న గండ దీపాన్ని వెలిగించారు. దీంతో ప్రకృతి రమణీయతను ఉట్టిపడేలా గుట్టలకు కార్తీక కాంతుల వెలుగులు విరజిమ్మాయి. విద్యుత్ కాంతుల వెలుగుల్లో బుగులోని జాతర భక్తులను ఆకర్షించనున్నాయి. జాతరలో పెద్ద ఎత్తున దుకాణ సముదాయాలు వెలిశాయి. భక్తులకు జాతర చైర్మన్ గంగుల రమణారెడ్డి, కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాట్లను పూర్తి చేశారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*




గంభీరావుపేట మండలం లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారము పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. 197475 నందు 10వ తరగతి చదువుకొని 50 వసంతాలు పూర్తి చేసుకొని స్వర్ణోత్సవ సమ్మేళనాన్ని నిర్వహించారు. చాలా సంవత్సరాల అనంతరం ప్రస్తుతం స్థిరపడ్డ అప్పటి విద్యార్థులంతా పాఠశాలలో చదువుకున్న జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. చదివిన పాఠశాల విద్యార్థులకు ఈ సందర్భంగా క్రీడా దుస్తులను అందజేశారు. విద్యార్థులు రాసిన పద్యాలు, కవితల పుస్తక ముద్రణకు ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాఠశాలలోని బాలకవులను సన్మానించారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించి కన్న తల్లి దండ్రులకు, విద్యా బుద్దులు నేర్పుతున్న గురువులకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా డిప్యూటీ డి ఈ వో లక్ష్మీ ృరాజం సూచించారు. మండల కేంద్రముతో పాటు అనంతారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సైకిళ్ల పంపిణి కార్యక్రమంలో మంగళవారం ఆయన అతిథిగా పాల్గొన్నారు. చదువే అన్నిటికి ప్రధాన మూలాధారం అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని సూచించారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి హాజరై మాట్లాడుతూ కేంద్ర సాయ మంత్రి బండి సంజయ్ జన్మదినం పురస్కరించుకొని ప్రధాని మోడీ కానుకగా విద్యార్థులకు సైకిళ్ళు అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థులకు సైకిళ్లను అందించారు. ఈ కార్యక్రమంలో విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్, సిడిపివో ఉమారాణి, ఎస్ ఐ అశోక్, బిజెపి మండల అధ్యక్షుడు అనిల్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలో తమ సత్తాను చాటాలి

విద్యార్థులు సెల్ ఫోన్ లకు దూరంగా ఉండి క్రీడలకు దగ్గరగా ఉండాలిఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

*చౌటుప్పల్, నవంబర్ 4 ప్రభాతవార్త*

చదువుతోపాటు అన్ని రంగాలలో తమ సత్తాను చాటాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోతెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ, 69వ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ట్రినిటి విద్యాసంస్థల సౌజన్యంతో రెండు రోజులపాటు నిర్వహించే మల్లఖంబ్ రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్ క్రీడలను ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి, జాతీయ జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తు విద్యార్థులదే, వారికి ఎంత చేసినా తక్కువేనన్నారు. చదువులోనే కాదు క్రీడల్లో రాణించినప్పుడే మానసికంగా శారీరకంగా దృఢంగా ఉంటారు, విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండి క్రీడలకు దగ్గరగా ఉండాలన్నారు. క్రీడల్లో పాల్గొనే టట్లుగా తల్లిదండ్రులు కూడా విద్య, వైద్యం బాగున్నపుడే పేదలకు న్యాయం జరుగ ుతుందన్నారు. మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. సమాజసేవలో ఉన్న గొప్ప వ్యక్తులు ప్రభుత్వ బడుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ముందుకు రావాలని రాజగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. మల్లఖంబ్ క్రీడను ప్రోత్సహిస్తున్న ట్రినిటీ విద్యాసంస్థల యాజమాన్యాన్ని ఎమ్మెల్యే అభినందించారు.

## సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరు

జిల్లా ఎస్పీమహేష్ బి.గితే

**71 కేసుల్లో 82 మందికి జైలు శిక్షలు, జరిమానాలు**

*సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :*

సమాజంలో నేరం చేసిన వారు శిక్ష నుండి తప్పించుకోలేరని జిల్లా ఎస్పీ మహేష్ బిగితే అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ నేరనియంత్రణ, న్యాయస్థానాలలో న్యాయ నిరూపణలో జిల్లా పోలీసులు విశేష ఫలితాలను సాధిస్తున్నారని తెలిపారు. ఈ సంవత్సరం (జనవరి నుండి అక్టోబర్) కాలంలో జిల్లా పోలీసు శాఖ సమగ్రంగా వ్యవహరించి న్యాయస్థానాల్లో 71 కేసుల్లో తీర్పులు వెలువడగా వాటిలో 82 మంది నేరస్తులకు జైలు శిక్షలు, జరిమానాలు విధించబడ్డాయని ఎస్పీ వివరించారు. న్యాయస్థానాల ద్వారా విధించబడిన జైలు శిక్షల వివరాలు హత్య సంబంధించి 03 కేసులో 05మంది న్నిదితులకు జీవిత జీవిత ఖైదు విధించబడిందన్నారు .పోలీసులు , ప్రాసిక్యూషన్ విభాగం సమన్వయంతో వ్యూహాత్మకంగా విచారణ జరిపి న్యాయ నిరూపణతో శిక్షలు పడేలా చేయడం జరుగుతుందన్నారు . క్షణికావేశంలో చేసిన నేరాలకైనా న్యాయశిక్ష పడుతుందన్నారు. అందరూ చట్టానికి లోబడేలా ప్రవర్తించాలని అన్నారు. జిల్లాలో మహిళలపై నేరాలు, మద్యం, గంజా యి ,దొంగతనాలు, మో సపూరిత ఆర్థిక నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి ,కేసులు త్వరితగతిన దర్యాప్తు చేసి, కోర్టులో పటిష్టమైన సాక్ష్యాలతో ప్రాసిక్యూషన్ విజయవంతం అయ్యేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లా ప్రాసిక్యూషన్ అధికారులు, సీఐలు, ఎస్ఐలు, ఇన్వెస్టిగేటింగ్ ఆఫీసర్లు క్రమం తప్పకుండా కేసుల పురోగతిని సమీక్షి స్తూ, తీర్పులు శిక్షల రూపంలో రావడమే లక్ష ్యంగా కృషి చేస్తున్నారని తెలిపారు.



## రోడ్డుపై చినుకు పడితే చిత్తడే

*ఇల్లంతకుంట, ప్రభాతవార్త*

మండల కేంద్రానికి కూత వేటు దూరములో ఉన్న చిన్న పల్లె నారెడ్డిపల్లె. ప్రస్తుతం వంతడుపుల గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న పల్లె టూరు. ఆ పల్లెలో నివసించే కుటుంబాలు అన్ని వ్యవసాయ ఆధారిత కుటుంబాలే. తెల్ల వార్లు లేచినప్పటి నుండి సాయంత్రం వరకు పొలం పనుల్లో బిజీగా వారు అవసరాల నిమిత్తం దగ్గరలో ఉన్న ఇల్లంతకుంట మండల కేంద్రానికి వచ్చి పని పూర్తి చేసుకొని వెళ్తుంటారు. మండల కేంద్రానికి దాదాపు 3కిలో మీటర్ల దూరము, అదే గ్రామ పంచాయతికి వెళ్లాలన్న దాదాపు 2కిలో మీటర్ల దూరం ప్రయాణం చేయాల్సిందే. పల్లె వాసులు ప్రయాణం చేయాలంటే మట్టి రోడ్డే వారికి దిక్కు. రాత్రిళ్ళు వెళ్లాలంటే వారికి నరకమే. గుంతలమయంతో కూడుకున్న రోడ్డుపై ప్రయాణం చేయడం, రోజు ఇబ్బంది తప్పడం లేదు. ఇక వర్షాకాలం వచ్చిందంటే చాలు పల్లె వాసుల భాధలు వర్ణనాతీతం. ఏ చిన్న వాహనములో ప్రయాణించిన గమ్యానికి చేరుకోవడం అగ్ని పరీక్షే. ప్రభుత్వాలు మారిన పల్లె వాసుల బతుకులు మారడం లేదు. రోడ్డు దుస్థితి గూర్చి అధికారులకు విన్నవించుకున్న అరణ్య రోదనే. రోడ్డు బాగు చేయాలనీ గత కొద్ది రోజుల క్రితం పల్లె వాసులు ధర్నా



చేపట్టడముతో సమాచారం తెలుసుకున్న అధికారులు వెళ్లి రోడ్డు బాగు చేయిస్తామని హామీ కూడా ఇచ్చారని పల్లె ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయినా ఇప్పటి వరకు తట్టెడు మట్టి కూడా పోయలేదని ప్రజలు వాపోతున్నారు. గత వారం రోజుల క్రితం వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా లోడు చేసిన లారీ రోడ్డు బాగా లేకపోవడముతో రెండు రోజులు కేంద్రం వద్దే నిలిచి పోయిందని రైతులు తెలిపారు. ఇప్పటికైనా మట్టి రోడ్డును తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని పల్లె ప్రజలు కోరుతున్నారు.

# వామ్మో ఇవి రహదారులేనా

*గుండాల ,నవంబరు 5 ప్రభాతవార్త*



:గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల పరిస్థితి దయనీయంగా మారిపోయింది. మ గుండాల మండలంలోని వివిధ రోడ్లన్నీ కంకర తేలి మోకాళ్ళ లోతు గుంతలు ఏర్పడి అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఈ రోడ్ల మీది నుంచి నిత్యం బాధ్యత గల ప్రజా ప్రతినిధులు ,మండల స్థాయి అధికారులు తిరుగుతున్న వాస్తవ నివేదికలను జిల్లా ఉన్నతాధికారులకు పంపించలేకపోతున్న తీరు పట్ల మండల ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు . గుండాల వయా తుర్కలశాపురం మీదుగా వస్తా కొండూరు నుంచి దేవరుప్పుల వెళ్లే క్రాస్ రోడ్డు వరకు ,గుండాల మండల కేంద్రం నుంచి వయా గంగాపురం మీదిగా సూర్యాపేట జనగామ క్రాస్ రోడ్డు వరకు, గుండాల మండల కేంద్రం నుంచి వయా నూనెగూడెం మీదుగా సూర్యాపేట జనగామ క్రాస్ రోడ్ వరకు, సీతారాంపురం క్రాస్ రోడ్ నుంచి వయా వెల్మజాల మీదుగా కొమ్మాయిపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు, సీతారాంపురం క్రాస్ రోడ్ నుంచి వయా మరిపడిగ మీదుగా జనగామ క్రాస్ రోడ్ వరకు, రామ్నార గ్రామం నుంచి వయా జామ చెట్ల బావి క్రాస్ రోడ్ నుంచి మోత్కూర్ వెళ్లే రోడ్డు వరకు, జామ చెట్ల బావి క్రాస్ రోడ్ నుంచి అంబాల వెళ్లే రోడ్డు, జామ చెట్ల బావి క్రాస్ రోడ్ నుంచి వయా తుర్కలశాపురం మీదిగా పెద్ద పడిశాల వెళ్లే రోడ్డు ,అనంతారం నుంచి వయా వెల్మజాల మీదుగా సీతారాంపురం వచ్చే రోడ్డు అడుగు తీసి అడుగులు వేయలేని దుస్థితికి నెలకొనడంతో ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లకుగురవుతున్నారు . మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో రోడ్లు బురద పొలాన్ని తలపిస్తున్నాయి. ఈ రోడ్లపై ప్రయాణం చేయాలంటే బిక్కుబిక్కుమంటూ సాహసం చేయాల్సిందే . వాహనాలు నడపడం కష్టమైతే వదిలి నడవాలన్నా కాలు జారిపడుతోంది. స్కూల్ పిల్లలు ప్రతీ రోజు ఈ గుంతల మధ్య నడవాల్సి వస్తోంది. ఏ రోజు ఎవరు పడిపోతారో భయం వేస్తోందని స్థానిక ప్రజానికం ఆవేదన వ్యక్తం చేసింది. సీతారాంపురం క్రాస్ రోడ్ నుంచి వయా మరిపడగ మీదుగా సూర్యాపేట జనగామ క్రాస్ రోడ్ వరకు వెళ్లే రోడ్డు మధ్యలో ఉన్నా లో లెవెల్ కాజ్ వే ఎప్పుడు కూలి ఏ ఉపద్రవం ముంచుకొస్తుం దోనని సమీప గ్రామీణ ప్రజలు తీవ్ర భయాందోళనల నడుమ కొట్టుమిట్టాడుతున్నారు .ఏ కొద్దిపాటి వరద నీరు వచ్చినా కాజ్ వేకు సమీపంలో గల రోడ్డు గండ్లు పడి రవాణా సౌకర్యాలు పూర్తిగా నిలిచిపోతున్నాడంతో ఇరుగ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోతున్నాయి.

